

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 18+32 పేజీల ఆదివారం అనుబంధం
వెల: ₹ 7.00
సంపుటి: 16
సంచిక: 287


'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'



లగ్రాంజ్ పాయింట్‌లోకి ఆదిత్య ఎల్1

భూమి నుంచి సూర్యుడి వైపుగా 15 లక్షల కి.మీ. దూరంలోని కక్ష్యలోకి వ్యోమనౌక ప్రవేశం

- ఇకపై ఎలాంటి అడ్డంకుల్లేకుండా నిరంతరం సూర్యుడిని అధ్యయనం చేసేందుకు వీలు
- శాస్త్రవేత్తలకు రాష్ట్రపతి, ప్రధాని ప్రశంసలు

6లో

నాడు


చంద్రబాబు హయాంలో 2018 జూన్‌లో అనంతపురం జిల్లాలోని ఓ సొసైటీ వద్ద వేరుశనగ విత్తనాల కోసం పడిగాపులు పడుతున్న రైతులు

నేడు


సీఎం వైఎస్ జగన్ పాలనలో సీజన్ ప్రారంభానికి ముందే ఆర్బీకే ద్వారా వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

పల్లె సీమలు కళకళ

ఆర్బీకే వ్యవస్థతో మారిపోయిన వ్యవసాయం రూపురేఖలు

- గతంలో విత్తనాలు, ఎరువుల కోసం పడిగాపులు.. నేడు సీజన్‌కు ముందుగానే నాణ్యమైన ఉత్పాదకాలు
- రవాణా, లోడింగ్ చార్జీలు ఆదా.. గ్రామాల్లోనే పంట కొనుగోలు
- సాగు మెళకువలపై శిక్షణతో పెరిగిన నాణ్యత, దిగుబడులు.. ఆర్బీకేల ద్వారా ఆక్వా రైతులు, పశు పోషకులకు సేవలు
- పొరుగు రాష్ట్రాలకే కాదు.. ఇతర దేశాలకు ఆదర్శంగా సేవలు.. అంతర్జాతీయ ప్రశంసలు.. ఏటా అవార్డులు.. రివార్డులు
- మూడున్నరేళ్లలో పండుగగా వ్యవసాయం

వంపాన వరప్రసాదరావు, సాక్షి, అమరావతి

ఇతని పేరు చెరుకూరి సురేష్. గుంటూరు జిల్లా అమరావతి మండలం నరుకుళ్ల పాలెం గ్రామానికి చెందిన ఈయన 20 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నారు. ప్రస్తుతం 70 ఎకరాల్లో పత్తి, మిరప, శనగ, కంది పంటలు సాగు చేస్తున్నారు. 'తాత ముత్తాతల నుంచి వ్యవసాయం చేస్తున్నా.. ఈ ప్రభుత్వం వచ్చేదాకా ఇన్సూ్యరెన్స్ అంటే ఏమిటో తెలియదు. ఈ నాలుగున్నరేళ్లుగా పైసా ఖర్చు లేకుండా పంటల బీమా చేస్తున్నారు. రెండేళ్ల పాటు పత్తి పంట ఎకరాకు రూ.3 వేల


సురేష్

చొప్పున బీమా పరిహారం వచ్చింది. గతంలో ఏది కావాలన్నా 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రమైన అమరావతికి వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం గ్రామంలోని ఆర్బీకేలోనే అన్నీ దొరుకుతున్నాయి. ఆర్బీకే నిజంగా రైతుల పాలిట వరం. పొలిమేర దాటకుండానే అన్నీ దొరుకుతున్నాయి. సబ్సిడీ విత్తనాలే కాదు.. చివరికి పత్తి విత్తనాలు (నాన్‌సబ్సిడీ) కూడా ఆర్బీకేలోనే ఇస్తున్నారు. ప్రతి సీజన్‌లో 100కు పైగా యూరియా, డీఏపీ కట్టలు

మిగతా 16వ పేజీలో ▶

'దేశం'లో ధనస్వామ్యం

పైసలుంటేనే టీడీపీలో సీట్ల కేటాయింపు

- పార్టీ కోసం ఎంతచేసినా పట్టించుకోని చంద్రబాబు
- ఆది నుంచి జెండా మోసిన నేతలకు ఛీత్కారాలు
- ధనబలం ఉంటేనే తనతో మాట్లాడాలని స్పష్టంచేస్తున్న తెలుగుదేశం అధినేత
- ఖర్చు పెట్టలేని వాళ్లు తన వద్దకు రావద్దని చెబుతున్న చంద్రబాబు.. తీవ్ర అవమానాలతో సిట్టింగ్ ఎంపీ కేశినేని నానికి పొగ
- నాని స్థానంలో ఆయన సోదరుడు చిన్నికి అవకాశం
- గుడివాడలో 'రావి'ని పక్కనపెట్టి ఎన్‌ఆర్‌ఐకి ఛాన్స్!
- కాకినాడ ఎంపీ స్థానానికి జ్యోతుల నవీన్ స్థానంలో వ్యాపారవేత్త సానా సతీష్ వైపు మొగ్గు
- ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలకే చంద్రబాబు పెద్దపీట

12లో



టీడీపీని వదిలేస్తున్నా..

ఎంపీ కేశినేని నాని



- దొంగే.. దొంగ.. దొంగ.. అన్నట్లుగా చంద్రబాబు తీరు
- ఆ పార్టీకి ఎంతో సేవ చేశా.. నన్ను పొమ్మంటున్నారు
- ఆ పార్టీలో కొనసాగడంలో అర్థం లేదు.. ఇతర పార్టీల నేతలతో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటే తప్పా?
- ఎంపీ పదవికి, ఆ తరువాత టీడీపీకి రాజీనామా
- కార్యకర్తలతో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ వెల్లడిస్తా.. ఈనాడు కథనాలను తప్పుపట్టిన ఎంపీ నాని

16లో

అత్యవసర సేవలకు ఇబ్బంది రాకూడదనే..

అంగన్‌వాడీల సమ్మెపై ఆరు నెలలు నిషేధం



- బాలింతలు, గర్భిణులు, శిశువులకు అందాల్సిన సేవల్లో అవరోధం లేకుండా చర్యలు
- అంగన్‌వాడీల సమ్మెను తప్పుబడుతున్న ప్రభుత్వ వర్గాలు
- అత్యధిక వేతనాలు చెల్లిస్తున్న రాష్ట్రాల్లో ఏపీది 3వ స్థానం
- ఎన్నికల ముందు అంగన్‌వాడీలను రెచ్చగొడుతున్న చంద్రబాబు
- బాబు ఐదేళ్ల పాలనలో అరకొర వేతనాలు చెల్లించిన వైనం
- అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్
- పెంచిన వేతనాలు నిరాటంకంగా చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఇప్పటికే సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలతో పలుమార్లు చర్చలు
- 11 డిమాండ్లలో 10కి ఆమోదం.. అయినా సమ్మె విరమించకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో ఎస్మా నిర్ణయం

10లో

కాంగ్రెస్‌లో షర్మిల చేరడం వెనుక చంద్రబాబు కుట్ర



- అధికారం ఇక కలే అని గ్రహించిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు
- దింపుడుకళ్లెం ఆశలతో రకరకాల కుట్రలు
- సంక్షేమ పాలన నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం
- కాంగ్రెస్‌కు గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు
- ఉనికిలోలేని కాంగ్రెస్‌లో ఎవరు చేరినా మాకేమీ నష్టం లేదు
- వైఎస్సార్‌సీపీని ఆదిలోనే తుంచేయడానికి కాంగ్రెస్, టీడీపీ కుట్ర.. అప్పుడే ఏం చేయలేని వారు ఇప్పుడేం చేస్తారు
- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

16లో

బంగ్లాదేశ్‌లో నేడు ఎన్నికలు



- బంగ్లాదేశ్‌లోని 300 నియోజకవర్గాల్లో నేడు ఎన్నికలు జరిపేందుకు ఆ దేశ ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. 27 రాజకీయ పార్టీలకు చెందిన 1,500 మంది అభ్యర్థులు బరిలో నిలవగా.. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఎన్‌పీ ఎన్నికలను బహిష్కరించాలంటూ 48 గంటల దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. - వివరాలు 6లో

వివాదాల్లేవు.. ఇబ్బందుల్లేవు

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం పక్కా ప్రణాళిక

- అత్యంత పారదర్శకంగా, వేగంగా ఏపీపీఎస్సీ ద్వారా నియామకాలు
- నాలుగేళ్లల్లో 6,296 పోస్టుల భర్తీ
- గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి వదిలేసిన పోస్టులు కూడా భర్తీ
- తాజాగా గ్రూప్–1, గ్రూప్–2, జేఎల్, డీఎల్‌తో సహా 1,446 పోస్టులకు నోటిఫికేషన్లు
- నిరుద్యోగ యువతకు మేలు చేసేలా ప్రభుత్వం చర్యలు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ ఉద్యోగం సాధించడం ప్రతి ఒక్కరి కల. దీన్ని సాధిస్తే తమ జీవితానికి, భవిష్యత్తుకు ఇక ఢోకా ఉండదనుకుంటారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడానికి అహోరాత్రులు కష్టపడుతుంటారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై దృష్టి సారించింది. ఒకేసారి 1.34 లక్షల సచివాలయాల ఉద్యోగాలను భర్తీ చేసి రికార్డు సృష్టించింది. లంచాలకు, సిఫారసులకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా, వేగంగా నియామకాలు చేసి అభ్యర్థుల ప్రశంసలు అందుకుంది. ఇందులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)కి ప్రశ్నాపత్రం రూపకల్పన బాధ్యతలు అప్పగించింది. ఇక ఏపీపీఎస్సీ ద్వారా నేరుగా వివిధ విభాగాల్లో 6,296 పోస్టులను భర్తీ చేసింది. ఇందుకు మొత్తం 78 నోటిఫికేషన్లను ఇచ్చింది. అంతేకాకుండా ఇటీవల గ్రూప్–1, గ్రూప్–2, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడ్డాయి. వీటి ద్వారా 1,446 పోస్టులను భర్తీ చేయనున్నారు. దీంతో ఉద్యోగార్థులు అందరూ రెట్టించిన ఉత్సాహంతో ప్రభుత్వ కొలువును దక్కించుకోవడానికి ఉద్యుక్తులవుతున్నారు.

నిరుద్యోగుల మేలుకు ఎన్నో చర్యలు..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు మేలు చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ పాలనను నేరుగా ప్రజల ముంగిటకే తీసుకెళ్లి.. వారి సమస్యలను స్థానికంగా అక్కడికక్కడే పరిష్కరించేలా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సచివాలయాల్లో పనిచేయడానికి ఒకేసారి 1.34 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించారు. ఇంత పెద్ద స్థాయిలో ఉద్యోగాల భర్తీ దేశ చరిత్రలో ఎప్పుడూ లేకపోవడం గమనార్హం. అంతేకాకుండా ఒక్క వైద్యశాఖలోనే దాదాపు 55 వేల పోస్టులను భర్తీ చేశారు. ఇందులో వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్లు, వైద్యులు, నర్సింగ్, పారామెడికల్ పోస్టులు ఉన్నాయి. చంద్రబాబు సీఎంగా ఉండగా నోటిఫికేషన్లు ఇవ్వలేదు. ఎన్నికల ముందు ప్రయోజనం పొందాలనే దురుద్దేశంతో 2018 డిసెంబర్‌లో 32 నోటిఫికేషన్లు జారీ చేసి వదిలేశారు. వాటి భర్తీకి పరీక్షలు కూడా నిర్వహించలేదు. ఈ పరీక్షలను కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే నిర్వహించి, పోస్టులను భర్తీ చేసింది.

నాడు అలా.. నేడు ఇలా..

గత టీడీపీ ప్రభుత్వంలో నోటిఫికేషన్లు ఇచ్చినా పరీక్షలు ఎప్పుడు జరిగేది, నియామకాలు ఎప్పుడు పూర్తయ్యేదీ అంతా అగమ్యగోచరంగా ఉండేది. అంతేకాకుండా ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్‌పైనా అనేక వివాదాలు.. కోర్టు కేసులు తలెత్తేవి. ఇలా పలు కారణాలతో నియామక పరీక్షలు నిలిచిపోవడమో లేక రద్దు కావడమో జరిగేది. అలాంటిది గత నాలుగేళ్లల్లో ఏపీపీఎస్సీ 78 నోటిఫికేషన్లు ఇచ్చి 6,296 ఉద్యోగాలను ఎలాంటి వివాదాలు లేకుండా అత్యంత పారదర్శకంగా భర్తీ చేసింది. అంతేకాకుండా గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చి న్యాయ వివాదాల్లో చిక్కుకున్నవాటిని సైతం పరిష్కరించింది. ఆ పోస్టులను భర్తీ చేసి అభ్యర్థులకు న్యాయం చేసింది. ఇలా గ్రూప్–1, గ్రూప్–2 వంటి గెజిటెడ్ పోస్టులతో పాటు వివిధ శాఖల్లో అసిస్టెంట్ ఇంజనీర్లు, అగ్రికల్చరల్ ఆఫీసర్లు, మరెన్నో నాన్ గెజిటెడ్ పోస్టుల నియామకాలు చేపట్టింది.

ఎప్పటి ఖాళీలు అప్పడే భర్తీ..

నిరుద్యోగ యువతకు మేలు చేసేలా ప్రభుత్వం వివిధ శాఖల వారీగా ఉన్న ఖాళీలను ఎప్పటికప్పుడు సేకరిస్తోంది. ఎప్పటి ఖాళీలను అప్పుడే భర్తీ చేయడానికి వీలుగా ఏపీపీఎస్సీతో సమన్వయం చేసుకుంటోంది. నోటిఫికేషన్ ఇచ్చే ముందే ఎలాంటి వివాదాలకు తావులేకుండా కమిషన్ చర్యలు తీసుకుంటోంది. గత నాలుగేళ్లల్లో మొత్తం 78 నోటిఫికేషన్లను ఒక్క కోర్టు వివాదం లేకుండా, ఒక్క నిరుద్యోగికీ అన్యాయం జరగకుండా 6,296 పోస్టులను భర్తీ చేయడం విశేషం. ఇంత పక్కాగా ఉద్యోగాల భర్తీ గత ప్రభుత్వంలో ఎప్పుడూ జరిగింది లేదు.

డీకేటీ పట్టాదారులూ నష్ట పరిహారానికి అర్హులే..

- సీజేఎఫ్ఎస్ కింద భూములు పొందిన వారూ అర్హులే..
- వారికి చెల్లించాల్సింది ఎక్స్‌గ్రేషియా కాదు.. నష్ట పరిహారం
- ప్రైవేటు భూ యజమానులతో సమానంగా వారికీ ఇవ్వాల్సిందే..
- సీజే నేతృత్వంలోని హైకోర్టు ధర్మాసనం కీలక తీర్పు
- తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ అప్పీల్ కొట్టివేత



సాక్షి, అమరావతి: ప్రభుత్వం నుంచి అసైన్‌మెంట్ కింద డీకేటీ పట్టాలు పొంది భూములు సాగు చేసుకుంటున్న రైతులు కేవలం పరిహారానికి(ఎక్స్‌గ్రేషియా) మాత్రమేగాక తప్పనిసరిగా ఇచ్చితీరాల్సిన నష్ట పరిహారానికి (కాంపెన్సేషన్) కూడా అర్హులేనని హైకోర్టు ధర్మాసనం తేల్చి చెప్పింది. ఏదైనా ప్రజా ప్రయోజనం కోసం ప్రభుత్వం ప్రైవేటు భూములను తీసుకున్నప్పుడు ఆ ప్రైవేటు భూముల యజమానులు ఏ విధంగా అయితే నష్ట పరిహారానికి, ఇతర ప్రయోజనాలకు అర్హులో, అసైనీలు కూడా అదే రీతిలో అన్నింటికీ అర్హులని స్పష్టం చేసింది. అంతేగాక కోఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ స్కీం(సీజేఎఫ్ఎస్) కింద ఉమ్మడి వ్యవసాయం నిమిత్తం భూములు పొందిన వారు కూడా డీకేటీ పట్టాదారులతో సమానంగా నష్ట పరిహారానికి అర్హులేనని స్పష్టం చేసింది. అసైన్‌మెంట్ కింద ఇచ్చిన పట్టా తాత్కాలికమైందని, అలాగే ఆ పట్టా మంజూరు పలు షరతులకు లోబడి ఉంటుంది కాబట్టి అసైనీలు కేవలం ఎక్స్‌గ్రేషియాకు మాత్రమే అర్హులన్న ప్రభుత్వ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. అసైనీదారులు తాము పొందిన భూమికి రాజ్యాంగపరమైన హక్కుదారులని, అందువల్ల పట్టా తాత్కాలికం, పట్టా జారీ పలు షరతులకు లోబడి ఉంటుందన్న కారణాలతో అసైనీదారులను వారి హక్కు నుంచి దూరం చేయలేరని తేల్చి చెప్పింది. తెలుగు గంగ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన కండలేరు రిజర్వాయర్ వల్ల భూములు కోల్పోయిన అసైనీలకు ఇతర భూ యజమానులతో సమానంగా నష్ట పరిహారం, తదనుగుణ ప్రయోజనాలన్నింటినీ కల్పించాల్సిందేనని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంలో సింగిల్ జడ్జి తీర్పును ధర్మాసనం సమర్థించింది. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ తెలుగు గంగ ప్రాజెక్టు భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ దాఖలు చేసిన రిట్ అప్పీల్‌ను ధర్మాసనం కొట్టేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి(సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం గురువారం కీలక తీర్పు వెలువరించింది. ధర్మాసనం తరఫున జస్టిస్ రఘునందన్‌రావు ఈ తీర్పును రాశారు.

నష్ట పరిహారం ఇవ్వకపోవడంపై హైకోర్టులో పిటిషన్..

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలం, గుండవోలుకు చెందిన మద్దె రామయ్య మరో ముగ్గురికి తహసీల్దార్ 1978లో వివిధ సర్వే నంబర్లలో వేర్వేరుగా 6.19 ఎకరాల భూమిని అసైన్‌మెంట్ కింద ఇచ్చారు. ఆ డీకేటీ పట్టా భూముల్లో వారు సాగు చేసుకుంటున్నారు. భవిష్యత్తులో ఈ భూములను తీసుకుంటే తాము ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామే తప్ప నష్ట పరిహారం చెల్లించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా కండలేరు రిజర్వాయర్ నిర్మాణానికి ఆ 6.19 ఎకరాల భూమిని అధికారులు సేకరించారు. అసైన్డ్ భూములు కాబట్టి ఆ భూములకు గతంలో చెప్పిన విధంగా ఎక్స్‌గ్రేషియా మాత్రమే చెల్లించారు. మిగిలిన భూములకు ఇచ్చిన విధంగానే తమ భూములకు కూడా నష్ట పరిహారం చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ మద్దె రామయ్య తదితరులు 2009లో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై 2022లో సింగిల్ జడ్జి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ తుది విచారణ జరిపారు. పిటిషనర్లకు నష్ట పరిహారాన్ని, ఇతర ప్రయోజనాలన్నింటినీ చెల్లించాల్సిందేనని అధికారులను ఆదేశించారు. అంతేకాక వడ్డీని పూర్తి మొత్తం చెల్లించే తేదీ వరకు లెక్కించాలన్నారు. గరిష్టంగా 12 వారాల్లో చెల్లింపులు పూర్తి చేయాలని తేల్చి చెప్పారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ తెలుగు గంగ ప్రాజెక్టు భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ 2023లో సీజే ధర్మాసనం ముందు అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్‌పై ఇటీవల సీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కామన్ జాయింట్ ఫార్మింగ్ స్కీం కింద భూములు పొందిన వారు కూడా నష్ట పరిహారానికి అర్హులేనని తేల్చి చెప్పింది. సింగిల్ జడ్జి తీర్పుపై తెలుగు గంగ ప్రాజెక్టు భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టేసింది. ఈ మేరకు గురువారం సీజే ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది.

అమ్మ భాషను అక్కున చేర్చుకోవాలి

- మిజోరాం గవర్నర్ డాక్టర్ హరిబాబు
- రెండో రోజు అంగరంగ వైభవంగా తెలుగు మహాసభలు



రెండో రోజు మహాసభలను ప్రారంభిస్తున్న మిజోరం గవర్నర్ హరిబాబు

సాక్షి, రాజమహేంద్రవరం/రాజానగరం: ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా ప్రసిద్ధి చెందిన తెలుగ భాష దేశంలోని అన్ని భాషలకంటే అతి సుందరమైనదని మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇక్కడి గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో భాగంగా రెండో రోజైన శనివారం రాజరాజ నరేంద్ర వేదికపై నిర్వహించిన కృతజ్ఞతాంజలి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఒక జాతి సాంస్కృతిక గొంతుక భాషేనని, అమ్మ భాష తెలుగు వ్యాప్తికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగు అధికార భాష అంటున్నారని, వాస్తవానికి ఇది మమకార భాష కావాలని శాంతా వసంత ట్రస్ట్ వ్యవస్థాపకుడు కేవి వరప్రసాద రెడ్డి అన్నారు. మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు భాష వ్యాప్తికి మన రచనలను హిందీలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు భాష సజీవంగా ఉంటుందన్నారు. మహాసభలకు సహకరించిన శాంతా వసంత ట్రస్ట్ వ్యవస్థాపకుడు వరప్రసాదరెడ్డి, ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రసాదరావు, జి.హరికృష్ణ రాధికా దంపతులు, నమస్తే తెలంగాణ కేఎల్ రాజమ్ దంపతులు, గుంటుపల్లి అశ్వత్థ రామారావు తదితరులను డాక్టర్ హరిబాబు, కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు), గజల్ శ్రీనివాస్ సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


ప్రముఖులకు పురస్కారాలు ప్రదానం

నారాయణభట్టు వేదికపై పలువురు ప్రముఖులకు విశిష్ట సేవా పురస్కారాలు ప్రదానం చేశారు. గౌతమ్‌రాజు(చలన చిత్రరంగం), వీఎస్ఎస్ కృష్ణకుమార్(పాత్రికేయ రంగం), డాక్టర్ ఎం.రామ్మోహన్(సేవారంగం), డాక్టర్ కేబీ పద్మజ (సాహిత్యం), పి.సాయిబాబా(సంగీతం), డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరి(తెలుగు భాషా సేవ)లకు విశిష్ట సేవా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్, పీఎన్‌టీ జోనల్ మేనేజర్ డీకే శ్రీవాత్సవ్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి ప్రాణాలు నిలిపిన ఆరోగ్యశ్రీ

కాకినాడ రూరల్: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ఓ బాలుడి ప్రాణాలను నిలిపింది. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆ చిన్నారికి రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్స చేయించింది. కాకినాడ రూరల్ తమ్మవరం గ్రామానికి చెందిన ఆలేటి దుర్గ, సత్యనారాయణ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు ఆలేటి సాయి అశోక్(13) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. అతనికి మూడు నెలలుగా కుడి చేతికి భుజం నుంచి మోచేయి వరకు విపరీతమైన వాపు వచ్చి, తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నాడు. సాయి అశోక్‌ను తల్లిదండ్రులు అచ్చంపేట జంక్షన్ వద్ద ఉన్న మెడికవర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అశోక్, అతడి తల్లిదండ్రులతో కలిసి ఆస్పత్రి క్లస్టర్ ఇన్‌చార్జి సిద్ధారెడ్డి మీడియాకు శనివారం తెలిపిన వివరాల మేరకు.. సాయి అశోక్ భుజం ఎముకలో కణితి (ట్యూమర్) ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. బయాప్సీ పరీక్షల అనంతరం ఆ బాలుడు ఆస్టియోసార్కోమా క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. చికిత్సకు రూ.1.50 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. అంతమొత్తం భరించే స్తోమత తమకు లేదని సాయి అశోక్ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేయడంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స ప్రారంభించారు. ఆ బాలుడికి వైద్యులు గత నెలలో శస్త్రచికిత్స చేసి కణితి తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం సాయి అశోక్ మోచేయి కింద అన్ని కదలికలు బాగున్నాయని, వైద్యానికి అయిన ఖర్చును ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వం అందించిందని ఆస్పత్రి వైద్యులు శనివారం వెల్లడించారు. క్యాన్సర్ బారిన పడిన తమ బిడ్డ దక్కడనుకున్నామని, ఆరోగ్యశ్రీ ఆదుకుందని అశోక్ తండ్రి సత్యనారాయణ ఆనందం వ్యక్తంచేశారు.

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 18+32 పేజీల ఆదివారం అనుబంధం
వెల: ₹ 7.00
సంపుటి: 16
సంచిక: 287


'అన్నం పెట్టే రైతన్నను రుణ విముక్తుణ్ని చేయడమే నా ముందున్న లక్ష్యం'



గాల్లో గజగజ

అమెరికాలోని పోర్ట్‌లాండ్ విమానాశ్రయంలో టేకాఫ్ అయిన అలస్కా విమానం 5 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకోగానే.. కిటికీతో పాటు కొంత భాగం ఊడి గాల్లో కలిసిపోయింది. పైలట్ అతి కష్టమ్మీద విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. - వివరాలు 6లో



సిరీస్ విజయమే లక్ష్యంగా...

తొలి టి20లో ఆస్ట్రేలియా మహిళల జట్టుపై ఘన విజయం సాధించిన భారత జట్టు ఇప్పుడు అదే ఊపులో సిరీస్ గెలుపుపై దృష్టి పెట్టింది. నేడు ముంబై వేదికగా రెండో టి20 జరగనుంది. - వివరాలు 14లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

చింతపల్లిలో 8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత



- అల్లూరి సీతా రామరాజు జిల్లాలో చలిగాలులు విజృంభిస్తున్నాయి. చింతపల్లిలో 8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత, అరకులోయలో 8.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. - 16లో

ఐదేళ్ల చిన్నారికి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ




- ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు అరుదైన ఘనత సాధించారు. బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న ఐదేళ్ల బాలికకు మెలుకువ స్థితిలో ఉండగానే.. విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేశారు. - 6లో

కృష్ణా తీరాన.. అభివృద్ధి పతాక

నాలుగేళ్లలోనే రూపు రేఖలు మారిన విజయవాడ

- రికార్డు వేగంతో బెంజిసర్కిల్ జంట ఫ్లై ఓవర్లు పూర్తి..
- కొనసాగుతున్న సర్వీస్ రోడ్డు విస్తరణ పనులు
- శరవేగంగా వెస్ట్ బైపాస్ నిర్మాణ పనులు.. తూర్పు బైపాస్‌కు రోడ్డు ప్రతిపాదనలకు తుది రూపు
- అందంగా ఎయిర్‌పోర్ట్ కారిడార్ రహదారి.. పచ్చదనంతో పరిఢవిల్లుతున్న నగరం
- గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి త్వరితగతిన భూసేకరణ
- ప్రతిష్టాత్మకంగా కృష్ణా నదికి రక్షణ గోడ నిర్మాణం..ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అంబేడ్కర్ స్మృతివనం
- సరికొత్త శోభ సంతరించుకున్న ఇంద్రకీలాద్రి.. పర్యాటకానికి పర్యాయం భవానీ ద్వీపం

11లో



ఓబుల్‌రెడ్డి వెంకట్రామిరెడ్డి, సాక్షి ప్రతినిధి, విజయవాడ

విజయవాడ.. ఇప్పుడు పేరెన్నికగన్న నగరాలకు దీటుగా రూపుదిద్దుకుంటోంది. ఓ వైపు ఫ్లైఓవర్లు.. మరోవైపు బైపాస్ రహదారుల నిర్మాణంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. వాణిజ్యపరంగా పేరెన్నికగన్న ఈ నగరంలో కేవలం నాలుగేళ్లలోనే ఊహించని అభివృద్ధి కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. నిత్యం కృష్ణానది వరదనీటి ప్రవాహం వల్ల ముంపుతో బాధ పడుతున్న నగరవాసులకు రక్షణ గోడతో పూర్తి స్థాయి ఉపశమనం లభించింది. వరద వస్తే చాలు.. తట్టా బుట్టా చేత పట్టుకుని ఎగువ ప్రాంతానికి పరుగులు తీసే దుస్థితి తప్పింది. నగర నడిబొడ్డున ఠీవీగా నిలిచిన అంబేడ్కర్ విగ్రహం.. అభివృద్ధి అంటే ఇదీ.. అన్నట్లు మనందరికీ చూపిస్తోంది. మెట్రోపాలిటన్ నగరాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో రూపు రేఖలు మారిపోయాయి.



విశాఖలో జరిగిన సామాజిక సాధికార సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం

సామాజిక ప్రభంజనం

- నెల్లూరు జిల్లా సర్వేపల్లి, కాకినాడ జిల్లా పెద్దాపురం, విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా సామాజిక సాధికార యాత్రలు
- సీఎం వైఎస్ జగన్ చేసిన అభివృద్ధిని ఎలుగెత్తి చాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు
- వందలాది బైకులు, కార్లతో ర్యాలీలు
- అశేష జనవాహిని మధ్య సామాజిక సాధికార సభలు
- సభ ఆద్యంతం 'జగనే కావాలి.. మళ్లీ జగనే రావాలి' అంటూ ప్రజల నినాదాలు

- వివరాలు 2లో



ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

ధైర్యంగా సాగు చేస్తున్నా

వ్యవసాయమే మా జీవనాధారం. సొంత భూమి లేకున్నా పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం, తూర్పుపాలెం గ్రామంలో వేరే వారి వద్ద నాలుగెకరాలు కౌలుకు తీసుకుని పదేళ్లుగా సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నా. మాలాంటి కౌలు రైతులకు గత ప్రభుత్వం ఎలాంటి సహాయం అందించలేదు. అతివృష్టి, అనావృష్టి వంటివి సంభవించినప్పుడు పంట నష్టపోయినా భూ యజమానికి కౌలు చెల్లించాల్సి వచ్చేది. ఇలా నేను చాలా నష్టపోయాను. దీనివల్ల చాలా అవస్థలు పడేవాడిని. చివరకు వ్యవసాయం చేయాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక మా బాధలు తీరాయి. కౌలు కార్డుతో రైతు భరోసా సాయం అందుకుంటున్నా. వివిధ దశల్లో రూ.50 వేలకు పైగా సహాయం పొందాను. ఏ దిగులూ లేకుండా ధైర్యంగా వ్యవసాయం చేస్తున్నా. రైతు భరోసా కేంద్రం ద్వారా అందించే



సాంకేతిక సహాయం పొందుతూ ఉత్సాహంగా వ్యవసాయం చేస్తున్నా. నా భార్యకు వైఎస్సార్ చేయూత కింద ఏటా రూ.18,750 వస్తోంది. ఈ సొమ్మును కూడా వ్యవసాయ పెట్టుబడికి వినియోగిస్తున్నాం. ఇంత సాయం చేసిన జగనన్నను ఎలా మరచిపోగలం?

– గొట్టుముక్కుల ఏసురత్నం, తూర్పుపాలెం
(బి.చిట్టిబాబు, విలేకరి, పోడూరు)

అప్పుల ఊబి నుంచి బయటపడ్డాం

మా ఆయన వీధుల్లో తిరిగి ఉల్లిపాయలు విక్రయిస్తుంటాడు. మంగళగిరి గండాలయపేట కొండపై గుడిసె వేసుకుని మేము జీవిస్తున్నాం. మా ఆయన అరకొర సంపాదనే మా కుటుంబానికి జీవనాధారం. ఎన్నో కష్టనష్టాలకోర్చి ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేశాం. వారు అత్తారిళ్లల్లో ఉంటున్నారు. ఇప్పుడు మేమిద్దరమే గుడిసెలో ఉంటున్నాం. కొన్నేళ్ల క్రితం నాకు ఆరోగ్యం బాగోలేకపోతే ఆస్పత్రికి వెళ్లాం. వైద్యులు కిడ్నీ సమస్య ఉందని చెప్పడంతో దిగ్భ్రాంతికి గురయ్యాం. కిడ్నీ సమస్య అంటే చికిత్స ఖర్చుతో కూడుకున్నది కావడంతో ఏం చేయాలో పాలుపోక సతమతం అయ్యాం. ఆస్పత్రి ఖర్చులు, కుటుంబం గడిచేందుకు అప్పులు చేయాల్సి వచ్చేది. అంతలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా డయాలసిస్ చేయడంతో పాటు ప్రతి నెలా రూ.10 వేలు పెన్షన్ ఇస్తుండడంతో అప్పులు చేయాల్సిన అవసరం రాలేదు. ఆర్థిక



ఇబ్బందులు లేకుండా జీవిస్తున్నాం. ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ పెన్షన్ కానుక మాలాంటి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి.

– గద్దం లక్ష్మి, గండాలయపేట, మంగళగిరి
(ఐ.వెంకటేశ్వరరెడ్డి, విలేకరి, మంగళగిరి)

వంకరపోయిన వేళ్లకు ఉచితంగా శస్త్రచికిత్స

గతేడాది ఆగస్టులో మా బంధువుతో కలసి మా అబ్బాయి కటారి చరణ్‌కుమార్ విశాఖ జిల్లా భీమిలి నుంచి తగరపువలసకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. కుడి చేయి రోడ్డుకు బలంగా తాకడంతో మూడు వేళ్లు బాగా దెబ్బ తిన్నాయి. స్థానికంగా ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించాను. సరైన వైద్యం అందక వేళ్లు వంకరపోయాయి. తగరపువలస సమీపంలోని చిట్టివలస జెడ్పీ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న బాబు వంగిన చేతి వేళ్లతో ఏమీ రాయలేకపోయేవాడు. వచ్చే ఏడాది పదో తరగతి పరీక్షలు రాయడం ఎలా అని భయపడ్డాం. ప్రైవేటు ఆస్పత్రిలో మెరుగైన చికిత్స చేయిద్దామంటే శస్త్రచికిత్సకు రూ.లక్ష అడిగారు. కార్పెంటర్ పనులు చేసుకునే నాకు ఇది చాలా పెద్ద మొత్తం. ఈ ప్రభుత్వ పుణ్యమా అని సంగివలస ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నవంబర్ 29న ఉచితంగా శస్త్రచికిత్స చేసి వేళ్ల వంకర సరి చేశారు. అవసరమైతే మరో శస్త్ర చికిత్స చేస్తామని వైద్యులు తెలిపారు. కొద్ది రోజుల విరామం తర్వాత మళ్లీ స్కూలుకు వెళ్లగలుగు



తున్నాడు. చక్కగా రాయగలుగుతున్నాడు. నాలుగేళ్ల క్రితం నా భార్య సత్యవతి ఇన్‌ఫెక్షన్ కారణంగా చనిపోయింది. అప్పటి నుంచి నా ఇద్దరు పిల్లలకు నేనే ఆధారం. నా కుమారుడికి నాలుగేళ్లుగా అమ్మ ఒడి డబ్బులు కూడా వస్తున్నాయి. నా కుమార్తె నందిని చిట్టివలస హైస్కూల్‌లో 7వ తరగతి చదువుతోంది. అన్నీ ప్రభుత్వమే ఇస్తున్నందున పిల్లల చదువుకు దిగుల్లేదు.

– కటారి భాస్కరరావు, బంగ్లామెట్ట, తగరపువలస
(గేదెల శ్రీనివాసరెడ్డి, విలేకరి, తగరపువలస)

ఎమ్మెల్సీ పర్వతరెడ్డికి సీఎం జగన్ పరామర్శ

నెల్లూరు (టౌన్): కారు ప్రమాదంలో గాయపడి చెన్నై అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఫోన్‌లో పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. చంద్రశేఖరరెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి యాజమాన్యాన్ని కోరారు.


ఇస్రో శాస్త్రవేత్తలకు సీఎం జగన్ అభినందనలు

సాక్షి, అమరావతి: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ప్రయోగించిన ఆదిత్య ఎల్–1 విజయవంతం కావడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలను సీఎం అభినందించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

చింతపల్లిలో శాశ్వత ఫిషింగ్ జెట్టీ

కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల హామీ

సాక్షి ప్రతినిధి, విజయనగరం/ఎచ్చెర్ల క్యాంపస్: మత్స్యకారుల సంక్షేమం కోసం విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలంలోని చింతపల్లి తీరంలో శాశ్వత ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేస్తామని కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల హామీ ఇచ్చారు. సాగర పరిక్రమ కార్యక్రమంలో భాగంగా శనివారం కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్‌తో కలిసి ఆయన చింతపల్లిలో పర్యటించారు. మత్స్యకారుల జీవన పరిస్థితులను పరిశీలించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్లూ ఎకానమీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీర ప్రాంతాల అభివృద్ధికి చేపట్టిన ఫిషరీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్‌లో అధికంగా ఆంధ్రప్రదేశ్ లబ్ధి పొందిందని కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్ చెప్పారు. చింతపల్లి తీరంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.24 కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తోందని, ప్రస్తుతం టెండర్ దశలో ఉందని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, కేంద్ర మత్స్యశాఖ సంయుక్త కార్యదర్శి నీతూ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో శనివారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ పాల్గొన్నారు.



మత్స్యకారులకు చెక్కును అందిస్తున్న కేంద్ర మంత్రులు పర్షోత్తమ్ రూపాల, మురుగన్

మత్స్యకారుల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం బాగా పనిచేస్తోంది

మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చక్కగా పనిచేస్తోందని కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాల ప్రశంసించారు. సాగర పరిక్రమ యాత్రలో భాగంగా ఆయన శనివారం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బుడగుట్లపాలెం గ్రామంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు పరిశీలించారు. దేశంలో ఏడువేల కిలో మీటర్ల సముద్ర తీర ప్రయాణం చేస్తూ మత్స్యకారుల స్థితిగతులు తెలుసుకుంటున్నామని చెప్పారు. కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్, రాష్ట్ర మత్స్య, పాడిపరిశ్రమ శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీ జీవీఎల్ నరసింహారావు పాల్గొన్నారు.



విశాఖపట్నంలోని కైలాసపురంలో జరిగిన సభకు భారీగా హాజరైన జనసందోహంలో ఓ భాగం



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ. వేదికపై వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు

విశాఖలో బడుగుల విజయవిహారం

- విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా సామాజిక సాధికార యాత్ర
- సీఎం వైఎస్ జగన్ చేసిన అభివృద్ధిని ఎలుగెత్తి చాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు
- వందలాది బైకులు, కార్లతో ర్యాలీ • ఘనస్వాగతం పలికిన స్థానికులు
- కైలాసపురంలో బహిరంగ సభకు భారీగా జనం
- సభ ఆద్యంతం 'జగనే కావాలి.. మళ్లీ జగనే రావాలి' అంటూ నినాదాలు

సాక్షి, విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన చేయూతతో సాధికారత సాధించిన బడుగు, బలహీన వర్గాల ప్రజలు శనివారం విశాఖ తీరంలో విజయ విహారం చేశారు. వేలాదిగా తరలివచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీఎం జగన్ అందించిన పథకాలతో తాము సాధించిన విజయాలను, సామాజిక న్యాయాన్ని వివరిస్తూ ముందుకు సాగారు. నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో మాధవధార నుంచి కైలాసపురంలో ఇనార్బిట్ మాల్ వరకూ వందలాది బైకులు, కార్ల ర్యాలీతో యాత్ర సాగింది. జై జగన్.. జై జై జగన్ అంటూ వారికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. కైలాసపురం వద్ద జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన ప్రజలతో ఆ ప్రాంతం జనసంద్రమే అయింది. సభ ఆద్యంతం 'జగనే కావాలి.. మళ్లీ జగనే రావాలి' అంటూ ప్రజలు నినాదాలతో హోరెత్తించారు.

పేదల అభ్యున్నతి జగన్‌తోనే సాధ్యం: డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

పేద ప్రజల అభ్యున్నతి సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అక్కున చేర్చుకుని, వారిని సాధికారత దిశగా నడిపించిన సీఎం జగన్ ఒక్కరేనని తెలిపారు. ఈ వర్గాలను చంద్రబాబు ఎప్పుడూ ఓటు బ్యాంకుగానే భావించారని, అధికారంలోకి వచ్చాక అవహేళన చేశారని అన్నారు. ఎన్నికలు సమీపించడంతో చంద్రబాబు మరో మారు మాయల పకీరులా మోసం చేయడానికి వస్తున్నాడన్నారు. రుణ మాఫీ పేరుతో రైతులను, మహిళలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. అదే రైతులు, అక్కచెల్లెమ్మలను సీఎం వైఎస్ జగన్ ఆదుకొని, వారి కుటుంబాలను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వృద్ధాప్య పింఛన్లు 3 వేలకు పెంచారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మంది పేదలకు ఉచితంగా ఇళ్ల పట్టాలు ఇచ్చి దేశ చరిత్రలో రికార్డు నెలకొల్పారన్నారు.

అసమానతలు రూపుమాపుతున్న సీఎం జగన్ : మంత్రి మేరుగు

సీఎం వైఎస్ జగన్ సమాజంలో అసమానతలను రూపుమాపుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. అందరూ సమానంగా ఉండాలనేది సీఎం జగన్ ఆలోచనైతే.. దళితులపై దాడులు, బీసీలను తోకలు కత్తిరిస్తానని బెదిరించిన వ్యక్తి చంద్రబాబు అని తెలిపారు. సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో ప్రతి పేదవాడు ఆర్థికంగా బలోపేతమయ్యాడని చెప్పారు. చంద్రబాబు పాలనలో 12 శాతం ఉన్న పేదరికం సీఎం జగన్ పాలనలో 6 శాతానికి తగ్గిందన్నారు.

అంబేడ్కర్ కలలు నిజమవుతున్నాయి: మేయర్ హరి వెంకట కుమారి

పేదలు అభ్యున్నతి చెందాలన్న అంబేడ్కర్, జ్యోతిరావు పూలే వంటి మహానుభావులు కన్న కలలను సీఎం వైఎస్ జగన్ నిజం చేస్తున్నారని గ్రేటర్ విశాఖ మేయర్ హరి వెంకటకుమారి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అభివృద్ధి చెందిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ వర్గాలకు చట్టసభల్లో, నామినేటెడ్ పదవుల్లో రాజకీయంగా సముచిత స్థానం కల్పించారన్నారు.

నియోజకవర్గంలో రూ.3467.76 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి: కె.కె.రాజు

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో రూ.3,467.76 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు తెలిపారు. విశాఖను పారిశ్రామిక, పర్యాటక, విద్యా, వైద్య రంగాల్లో దేశంలోనే అగ్ర నగరాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. 17 ఎకరాల్లో రూ.500 కోట్లతో ఇనార్బిట్‌మాల్, ఐటీ టవర్, మెగా కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ఇది పూర్తయితే 2 వేల మందికి ఉద్యోగావకాశాలు, కంచరపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతంలో ఎఎస్ఎన్ మెఘా మాల్ ద్వారా 1500 మందికి పైగా ఉపాధి పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, కంబాల జోగులు, తిప్పల నాగిరెడ్డి, గొల్ల బాబురావు, పెట్ల ఉమాశంకర గణేష్, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు, కుంభా రవిబాబు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ. రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరులో సామాజిక ప్రభంజనం

- సర్వేపల్లి నియోజకవర్గంలో పండుగలా సామాజిక సాధికార బస్సు యాత్ర
- వేలాదిగా తరలివచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు
- ఘన స్వాగతం పలికిన ప్రజలు
- అశేష జనవాహిని మధ్య సాధికార సభ
- జై జగన్.. జైజై జగన్ అంటూ నినదించిన ప్రజలు



ప్రసంగిస్తున్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి



శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరులో జరిగిన సభకు హాజరైన అశేష జనవాహినిలో ఓ భాగం

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరులో శనివారం సామాజిక సాధికారత నినాదం మార్మోగింది. వైఎస్సార్‌సీపీ నిర్వహించిన సామాజిక సాధికారత బస్సు యాత్రకు అశేష జనవాహిని జేజేలు పలికింది. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ముత్తుకూరులోని పాత వాణి థియేటర్ నుంచి జంక్షన్ వరకు మేళతాళాలు, కేరళ డ్రమ్స్, గిరిజన సంప్రదాయ నృత్యాల నడుమ ఓ పండుగలా ర్యాలీ జరిగింది. దారి పొడవునా బడుగు, బలహీన వర్గాలకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జరిగిన మేలును తలచుకుంటూ జై జగన్.. జైజై జగన్ అనే నినాదాలతో హోరెత్తించారు. అనంతరం జరిగిన సామాజిక సాధికార సభ జనసంద్రాన్ని తలపించింది. కిలోమీటర్ల పొడవున జనం నిల్చుని నేతల ప్రసంగాలు వింటూ జై జగన్ అంటూ నినాదాలు చేశారు.

జగన్‌తోనే సామాజిక విప్లవం: ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

అంబేడ్కర్ కలలు కన్న సామాజిక న్యాయం సీఎం జగన్‌తోనే సాధ్యమైందని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి చెప్పారు. నవరత్నాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు ఓసీలు సైతం లబ్ధి పొందారని తెలిపారు. సీఎం జగన్ కార్యక్రమాలతో ఈ వర్గాలు సామాజిక సాధికారత సాధించి, నేడు తలెత్తుకొని తిరగగలుగుతున్నాయని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌పై దుష్ప్రచారం చేసేందుకు రాక్షస మూకలు మళ్లీ బయల్దేరాయని, వారిని మరోసారి చిత్తుగా ఓడించాలని చెప్పారు. వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్‌ని బతికిస్తే.., చనిపోయిన తర్వాత ఆయన పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్పించింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్ బొమ్మ పెట్టుకొనే అర్హత లేదన్నారు. మరోసారి రాష్ట్రంలో సీఎం జగన్‌కు పట్టం కట్టి, మరింత అభివృద్ధికి బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.

తండ్రిని మించిన తనయుడు జగన్: ఎంపీ బీదా మస్తాన్‌రావు

సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం చేసి, వారిని అభివృద్ధి దిశగా నడిపించారని రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్‌రావు చెప్పారు. రాజ్యసభలో 9 మంది వైఎస్సార్‌సీపీ ఎంపీలు ఉంటే వీరిలో ఐదుగురు బీసీలకు అవకాశం కల్పించిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని చెప్పారు. పేదలకు అత్యంత ఆవశ్యకమైన విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. బడుగు, బలహీన వర్గాలను చంద్రబాబు అవమానాలకు గురిచేస్తే, వైఎస్ జగన్ అన్నిరంగాల్లోనూ పెద్దపీట వేశారని తెలిపారు.

బడుగు వర్గాలకు బంగారు బాట: తిరుపతి ఎంపీ గురుమూర్తి

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు బంగారు బాటలు వేసిన ఘనత సీఎం వైఎస్ జగనకే దక్కుతుందని తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి అన్నారు. గత పాలకులు బడుగు వర్గాలను ఓటు బ్యాంకుగా చేశారని, కానీ, వారి అభ్యున్నతికి కృషి చేసిన సీఎం జగన్ అభినవ అంబేద్కర్ అని కొనియాడారు.

మైనారిటీలకు రూ.26 వేల కోట్లు : రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖాదర్‌బాషా

సీఎం వైఎస్ జగన్ ఈ నాలుగున్నరేళ్లలో మైనారిటీల సంక్షేమానికి రూ.26 వేల కోట్లు ఖర్చు చేశారని, గతంలో ఏ ముఖ్యమంత్రీ ఇంతస్థాయిలో ఖర్చు పెట్టలేదని రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖాదర్‌బాషా అన్నారు. తెలుగు, లెక్కలు రాని లోకేశ్ సీఎం కావాలని తాపత్రయపడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రెండు చోట్ల గ్లాసులు పగలగొట్టుకొన్న పవన్ కళ్యాణ్ సీఎం జగన్‌ని విమర్శించడం సిగ్గుచేటన్నారు.

రూ.979 కోట్ల మేరకు సంక్షేమ ఫలాలు : మంత్రి కాకాణి

సీఎం జగన్ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీలు సంక్షేమ పథకాల ద్వారా రూ.979 కోట్ల మేర లబ్ధి పొందారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. రూ.442 కోట్ల మేరకు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సుమారు 1.10 లక్షల కుటుంబాలు లబ్ధి పొందాయని తెలిపారు.

మేలు జరిగితేనే ఓటు వేయమన్నారు : నెల్లూరు మేయర్ స్రవంతి

మీ కుటుంబంలో మేలు జరిగితేనే ఓటు వేయండంటూ అడిగే ధైర్యం ఈ రాష్ట్రంలో సీఎం జగనన్నకు మాత్రమే ఉందని నెల్లూరు మేయర్ పొట్లూరు స్రవంతి అన్నారు. గిరిజన మహిళనైన తనను మేయర్ సీట్లో కూర్చొబెట్టడమే కాకుండా ఒక ఎస్టీకి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చింది కూడా జగనన్నే అని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను అభివృద్ధి పరుస్తూ సామాజిక న్యాయాన్ని సాధించిన సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పలత పిలుపునిచ్చారు.



ప్రసంగిస్తున్న ఎంపీ నందిగం సురేశ్

పెద్దాపురంలో మార్మోగిన సాధికార నినాదం

- ఉత్సాహంగా వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర
- పెద్ద ఎత్తున తరలి వచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు
- ఉత్సాహంతో ఉరకలెత్తిన యువత.. భారీగా బైక్ ర్యాలీ
- 'జై జగన్' నినాదాలతో హోరెత్తిన పెద్దాపురం



కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగిన సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం

సాక్షి ప్రతినిధి, కాకినాడ: కాకినాడ జిల్లా పెద్దాపురంలో బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీ ప్రజల సాధికార నినాదం మార్మోగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నాలుగున్నరేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చేసిన మేలును ప్రతిబింబిస్తూ శనివారం పెద్దాపురంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర జన ప్రభంజనమే అయ్యింది. పెద్దాపురం నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 'జై జగన్' నినాదాలతో హోరెత్తించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర సెంటర్ వరకూ సాగింది. బస్సు యాత్ర ముందు భారీ బైక్ ర్యాలీలో యువత కేరింతలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు. నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరెత్తిన ప్రతిసారీ కరతాళ ధ్వనులతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం చేసిన సీఎం జగన్: మండలి చైర్మన్ మోషేన్ రాజు

శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం చేసిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. దళితుడినైన తానే జగనన్న ప్రభుత్వంలో రాజకీయ సమానత్వానికి చిహ్నమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో 17 మందిని మంత్రులుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనని అన్నారు. రాజకీయ, సామాజిక, ధన ప్రభావాలు చూడకుండా బడుగులకు పెద్ద పదవులు ఇచ్చిన నేత జగన్ ఒక్కరేనని చెప్పారు.

సీఎం జగన్ పాలనలో అన్నింటా బడుగులకు అగ్రస్థానం: ఎంపీ సురేష్

సీఎం వైఎస్ జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాలకు అన్నింటా అగ్రస్థానం లభిస్తోందని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. సంక్షేమ పథకాల్లో, రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. పేదలు మరింతగా బాగు పడాలంటే జగనే మళ్లీ ముఖ్యమంత్రిగా ఉండాలని, అందు కోసం ఆయనకు అందరూ మద్దతివ్వాలని పిలుపునిచ్చారు.

ప్రేమ, దయ కలిస్తే జగనన్న: జూపూడి

ప్రేమ, దయ కలిస్తే సీఎం వైఎస్ జగనన్న అని, ఆయన సమానత్వం చూపించే వ్యక్తి అని వైఎస్సార్‌సీపీ నేత జూపూడి ప్రభాకర్ అన్నారు. అందుకే నేడు సామాజిక సాధికార యాత్ర చేయగలుగుతున్నామని చెప్పారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండటానికి సీఎం వైఎస్ జగన్ పరిపాలనే కారణమని చెప్పారు. 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజు చెప్పారు. అమ్మ ఒడి, రైతు భరోసా, రుణమాఫీ, పింఛన్లు వంటి కార్యక్రమాలతో సంక్షేమాన్ని ప్రతి గుమ్మం వద్దకు చేర్చారని తెలిపారు. ప్రజలందరూ బాగుండాలనే తపనతో పని చేస్తున్న వ్యక్తి సీఎం జగన్ అని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ ప్రజల ఆరోగ్యం బాగుండాలని, పిల్లలు బాగా చదువుకోవాలని తపిస్తూ విద్య, వైద్య రంగాలను అత్యున్నతంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. పేదవారిని గౌరవించి, పథకాలను వారి ఇంటి వద్దకే పంపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెండెం దొరబాబు, అయ్యారక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, పెద్దాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.


RAMRAJ
COTTON
CULTURE OF INDIA
సంస్కృతి సంప్రదాయాల
వేళ్ళ విరిపుతో
అమూల్యమైన సిరిసంపదలతో
కొత్త ప్రారంభాలకు
నాంది పలుకుతూ
సంక్రాంతి
శుభాకాంక్షలు
SCAN QR CODE
FOR STORE LOCATION
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి
• పంచలు
• షర్ట్లు
• బనియన్లు
VIJAYAWADA : NO.27-16-90A Governorpet, Besant Road. Cell : 9159114147
• Door No. 40-1-151, M.G. Road (Bandar Road), Labbipet. Cell : 7373007147
VIJAYAWADA AIRPORT : 7, Domestic Security Hold Area, NH16, Gannavaram
FOR ENQUIRIES : FRANCHISEE : +91 97511 47147 | DISTRIBUTOR : +91 90477 25147 | CORPORATE ORDERS : +91 95140 68147
Available @ Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in



> అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి : అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను.
>
> – క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు మార్గశిర మాసం, **తిథి:** బ.ఏకాదశి రా.9.24 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** విశాఖ రా.7.26, తదుపరి అనూరాధ, **వర్జ్యం:** రా.11.32 నుండి 1.08 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.12 నుండి 5.00 వరకు, **అమృతఘడియలు:** ఉ.10.09 నుండి 11.47 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం : 5.36
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

భళా... తాటాకు చప్పుళ్ల తాండవం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



‘ఆర్తనాదములు శ్రవణానందకరముగా నున్నవి’ – ఘటోత్కచుని వేషంలో ఎస్వీ రంగారావు చెప్పిన డైలాగ్ ఇది – ఆల్‌టైమ్ గ్రేట్ మూవీ ‘మాయాబజార్’ క్లైమాక్స్ సీన్‌లో! కుట్రలతో, కుయుక్తులతో, కపటంతో, వంచనతో పాండవులను వేధిస్తున్న దుష్టచతుష్టయ కౌరవ ముఠాకు ఘటోత్కచుడు తన ఇంద్రజాలంతో బుద్ధి చెబుతాడు. అతని మాయాజాలంలో చిక్కుకొని గిలగిల కొట్టుకుంటూ పలాయన మంత్రం పఠిస్తున్న ఆ కౌరవ మూకను చూసి పగలబడి నవ్వుతాడు.

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు ఉరఫ్ వెన్నుపోటు బాబు అనే కాలం చెల్లిన నాయకుడు మనుగడ కోసం ప్రదర్శిస్తున్న గారడీ విద్యలు కూడా వినోదం పుట్టిస్తున్నవి. ఏఐ టెక్నాలజీ కాలంలో కూడా కనికట్టు టెక్నిక్‌ల దశను ఈ వృద్ధ నేత దాటలేకపోతున్నారు. ఈ తరహా బేసిక్ మోడల్ నాటు విద్యలనే... బాబు చాణక్యాలు, బాబు ‘చక్ర’ వ్యూహాలుగా యెల్లో మీడియా ప్రచారం చేసిపెట్టింది. ఇప్పుడు కూడా యెల్లో పిల్లి కళ్లు మూసు కొని పాలు తాగే వ్యూహాలను అమలు చేస్తున్నది. తాటాకు చప్పుళ్లను కూడా అణుబాంబు విస్ఫోటాలుగా ప్రచారం చేసే పనిలో యెల్లో మీడియా నిమగ్నమై ఉన్నది.

మార్చి నెలాఖరులోగా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు పూర్తి కావచ్చని వినబడుతున్నది. అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈరోజు వరకు కూడా యాభై శాతానికి పైగా ఓటింగ్ బలం ఉన్నది. ముఖ్యమంత్రి రేటింగ్‌లో చంద్రబాబు అందుకోలేనంత దూరంలో జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారు. ఆయనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నవారు 58 శాతం మంది ఉన్నారు. ఇటువంటి క్షేత్ర వాస్తవికత గురించిన స్పష్టమైన అవగాహన టీడీపీ కూటమికి ఉన్నది. అయిననూ ఎన్నికల్లో గెలిచి తీరవలె! ఎలా?

వీలైనన్ని ఎక్కువ పొత్తులు పెట్టుకొని తమ కూటమి బలాన్ని ఎంతో కొంత పెంచుకోవాలి. ఇదొక్కటే సరిపోదు. వైసీపీ ఓటింగ్ బలంలో కోతపెట్టాలి. ఈ రెండంచెల వ్యూహాన్ని చాలాకాలంగానే టీడీపీ పెద్దలు అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి వ్యూహం లాంటి గొప్ప మాటలు అనవసరం. ఇదో అనైతిక ఎత్తుగడ. దిగజారుడు విధానం. చంద్రబాబు ఆశించే పొత్తులకు సైద్ధాంతిక ప్రాతిపదిక అవసరం లేదు. భావజాల సారూప్యత గురించిన చింతే లేదు.

తనకు ఐడియాలజీలు లేవని ఆయనే ప్రకటించుకున్నారు. కమ్యూనిజం అంతరించిందనీ, టూరిజమే అసలైన ఇజమనీ ఓ దివ్య సందేశాన్ని కూడా ఆయన వెలువరించారు. అయినా సరే, మన ఏపీ కమ్యూనిస్టుల్లో కొందరు ఎర్రజెండాలను చంద్రబాబుకు వింజామరలుగా ఉపయోగించడానికి ఏమాత్రం వెనుకాడరు. ఇదేమి సంబంధమో సామాన్యులకు అర్థం కాదు. అదో దేవ రహస్యం. ‘ఏ బంధమో ఇది ఏ బంధమో, ఏ జన్మబంధాల సుమ గంధమో’ అని నిట్టూర్పులతో పాడుకోవడం తప్ప చేయగలిగిందేమీ లేదు.

కోస్తా జిల్లాల్లో ఒక బలమైన సామాజిక వర్గంగా ఉన్న కాపులు చంద్రబాబుకు సహజ శత్రువులు. ఈ వ్యతిరేక ప్రవాహం తనను రాజకీయంగా ముంచేయకుండా ఉండటానికి పవన్ కల్యాణ్ ద్వారా ఒక డైవర్షన్ స్కీమ్‌ను తయారు చేసుకున్నారు. తన అవసరాన్ని బట్టి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకో, చీలడం కోసమో ఈ డైవర్షన్ స్కీమ్‌ను ఆయన వినియోగిస్తాడు. ఆయన ఏర్పాటు చేసుకున్న పార్టీయే గనుక తెలుగుదేశం పొత్తు కోసం నిలబడే తొలి పార్టీ – జనసేన. అదొక్కటే సరిపోదు. బీజేపీ కూడా తోడు రావాలి.

ఐదేళ్ల కింద ఎన్నికలు ముగిసిన మరుసటిరోజు నుంచే చంద్రబాబు బీజేపీతో సయోధ్య ప్రయత్నాలు మొదలుపెట్టారు. సీఎం రమేశ్, సుజనా చౌదరి, టీజీ వెంకటేశ్ వగైరా పలువురు నాయకులను ఢిల్లీ లాబీయింగ్ కోసం కమలం పార్టీలో ప్రవేశపెట్టారు. పవన్ కల్యాణ్‌తో తాను పెట్టించిన పార్టీని ఎన్‌డీఏలో చేర్పించారు. పూర్వాశ్రమంలో తాను ఎన్డీఏలో ఉన్న కాలం నాటి కొందరు సావాసగాళ్ల తోడ్పాటును కూడా పొందుతున్నారు. బీజేపీ వాళ్లకు కూడా ప్రతి రాష్ట్రంలో ఎన్డీఏకు ఎన్నో కొన్ని సీట్లు రావాలని ఉంటుంది కనుక తమ పొత్తుకు అంగీకరించక తప్పదని తెలుగుదేశం అంచనా.

రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరిని నియమించేలా చంద్రబాబు కూటమి పావులు కదిపింది. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తొలిరోజు నుంచి బాబు అప్పగించిన ‘మిషన్’పైనే ఆమె పనిచేస్తున్నారు. ఈ పండుగలోపునే ‘మిషన్ ఎకాంప్లిష్డ్’ అనే ప్రకటన ఆమె చేసే అవకాశం ఉన్నదని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ కటాక్ష వీక్షణాల కోసం ఇంతగా పరితపిస్తున్న బాబు బృందం మరి ఆరేళ్ల కింద ఎందుకు విడి

ఐదేళ్ల కింద ఎన్నికలు ముగిసిన మరుసటిరోజు నుంచే చంద్రబాబు బీజేపీతో సయోధ్య ప్రయత్నాలు మొదలు పెట్టారు. సీఎం రమేశ్, సుజనా చౌదరి, టీజీ వెంకటేశ్ వగైరా పలువురు నాయకులను ఢిల్లీ లాబీయింగ్ కోసం కమలం పార్టీలో ప్రవేశపెట్టారు. పవన్ కల్యాణ్‌తో తాను పెట్టించిన పార్టీని ఎన్‌డీఏలో చేర్పించారు. పూర్వాశ్రమంలో తాను ఎన్డీఏలో ఉన్న కాలం నాటి కొందరు సావాసగాళ్ల తోడ్పాటును కూడా పొందుతున్నారు. బీజేపీ వాళ్లకు కూడా ప్రతి రాష్ట్రంలో ఎన్డీఏకు ఎన్నో కొన్ని సీట్లు రావాలని ఉంటుంది కనుక తమ పొత్తుకు అంగీకరించక తప్పదని తెలుగుదేశం అంచనా.
రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరిని నియమించేలా చంద్రబాబు కూటమి పావులు కదిపింది. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తొలిరోజు నుంచి బాబు అప్పగించిన ‘మిషన్’పైనే ఆమె పనిచేస్తున్నారు. ఈ పండుగలోపునే ‘మిషన్ ఎకాంప్లిష్డ్’ అనే ప్రకటన ఆమె చేసే అవకాశం ఉన్నదని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ కటాక్ష వీక్షణాల కోసం ఇంతగా పరితపిస్తున్న బాబు బృందం మరి ఆరేళ్ల కింద ఎందుకు విడిపోయినట్టు? మోదీతో సహా బీజేపీ నాయకత్వంపై ఎందుకు తీవ్రమైన విమర్శలు చేసినట్టు? బాబు రాజకీయాల్లో సిద్ధాంతాలే కాదు లాజిక్ కూడా ఉండదు. అవకాశవాదమే ఎజెండా! అధికారమే అంతిమ లక్ష్యం!!

పోయినట్టు? మోదీతో సహా బీజేపీ నాయకత్వంపై ఎందుకు తీవ్రమైన విమర్శలు చేసినట్టు? బాబు రాజకీయాల్లో సిద్ధాంతాలే కాదు లాజిక్ కూడా ఉండదు. అవకాశవాదమే ఎజెండా! అధికారమే అంతిమ లక్ష్యం!!

చంద్రబాబు ఆకాంక్షల మేరకు, పురంధేశ్వరి అభిలషిస్తున్నట్టుగా... బీజేపీతో కూడా పొత్తు కుదిరితే ఇంతటితో ప్రత్యక్ష పొత్తుల వ్యవహారం కొలిక్కి వచ్చినట్టే! ఇక పరోక్ష పొత్తుల కార్యక్రమాన్ని చాలాకాలంగా టీడీపీ నరుక్కొస్తున్నది. బీజేపీ ఉన్న కూటమిలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేరే అవకాశం ఉండదు కనుక వీరిని అధికార పార్టీ ఓట్లు చీల్చేందుకు ఉపయోగించుకోవాలనే చావు తెలివితేటలతో టీడీపీ ప్లాన్ రూపొందించుకున్నది. కాంగ్రెస్ పార్టీకి గత కొంతకాలంగా వ్యూహకర్తగా వ్యవహరిస్తున్న సునీల్ కనుగోలు సహకారాన్ని కూడా చంద్రబాబు తీసుకుంటున్నారట! సునీల్ కూడా చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారే కావడం గమనార్హం.

కాంగ్రెస్ అధిష్ఠానంతో చంద్రబాబు మైత్రీ బంధం ఈనాటిది కాదు. గడిచిన పుష్కరకాలంగా అది బలపడుతూనే వస్తున్నది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తును మొగ్గలోనే తుంచేయడం కోసం కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఉమ్మడి ప్రణాళికతో పనిచేశాయి. ఉమ్మడిగా ఆయనపై కేసులు వేశాయి. ఆయనపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిన న్యాయమూర్తిని పదవీ విరమణ అనంతరం మానవ హక్కుల కమిషన్‌కు చైర్మన్‌గా ప్రతిష్ఠించారు. జాతీయ స్థాయిలో చిక్కి శల్యావశిష్ట స్థితికి చేరిన కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు కల్పించిన వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును ఆయన మరణానంతరం ఎఫ్ఐఆర్‌లో ముద్దాయిగా చేర్చి కాంగ్రెస్ హైకమాండ్ దారుణమైన కృతఘ్నతకూ, నమ్మకద్రోహానికీ పాల్పడింది. చంద్రబాబు సలహా సంప్రదింపులు కూడా ఈ వంచన వెనుక ఉన్నాయి.

విభజిత ఏపీ ముఖ్యమంత్రిగా ఉంటూ కేంద్రంలో ఎన్డీఏతో నాలుగేళ్లు కాపురం చేసిన తర్వాత తన వైఫల్యాలను కేంద్రంపై నెట్టేందుకు చంద్రబాబు ఆ కూటమి నుంచి వైదొలిగారు. ఆ సమయంలో మరోసారి కాంగ్రెస్‌కు చేరువై ఆ పార్టీకి వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఆర్థిక సహకారం అందించినట్టు కూడా వార్తలు వచ్చాయి. తెలంగాణ కాంగ్రెస్‌లోనైతే ఆయన మాటే చెల్లుబాటైంది. ఆయనే ఆర్థిక సహకారం అందించి కలిసి పోటీ చేశారు. తాజా ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి నాయకత్వాన్ని సమకూర్చడమే గాక ఆర్థికంగానూ తోడ్పడ్డారనేది బహిరంగ రహస్యమే. జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ జీవితాన్ని మొగ్గలోనే తుంచడానికి వివేకానందరెడ్డి రూపంలో ఆయన కుటుంబాన్ని చీల్చినట్టే ఇప్పుడు ఆయన సోదరి షర్మిలను తెలంగాణ కార్యక్షేత్రం నుంచి ఏపీలోకి దించాలనే కాంగ్రెస్ ప్రయత్నాల వెనుక వ్యూహం కూడా చంద్రబాబుదే!

తెలంగాణ కాంగ్రెస్‌లో షర్మిలకు భాగస్వామ్యం కల్పించడానికి రేవంత్‌రెడ్డి వ్యతిరేకించడం, ఆమె ఇడుపులపాయ, విజయవాడల పర్యటనలకు సీఎం రమేశ్ ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేయడం, పులివెందులలో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీలో ఉండే బీటెక్ రవి కడప ఎయిర్‌పోర్టులో బ్రదర్ అనిల్‌తో రాజకీయ చర్చలు జరపడం... ఇవన్నీ చంద్రబాబు పాత్రను నిర్ధారిస్తున్నాయి. అడ్రస్ గల్లంతయిన కాంగ్రెస్ పార్టీకి ఆశ్రయం కల్పించడం కోసం చంద్రబాబు ఎందుకు తాపత్రయపడుతున్నట్టు? కాంగ్రెస్ పార్టీ ఎంతో కొంత వైసీపీ ఓట్లను చీల్చకపోతుందా అన్న ఆశ. కుళ్లిపోయి కంపు గొడుతున్న పాతకాలపు రాజకీయ చతురత ఇది.

ఏపీ ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ పార్టీనీ, హామీ మేరకు ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఎగవేసిన బీజేపీనీ కుడిఎడమల నిలబెట్టుకొని అధికార పార్టీపై యుద్ధం చేయాలనుకోవడమే ఒక దిక్కుమాలిన ఆలోచన. మెదడు పూర్తిగా పాడైతే తప్ప ఈ తరహా ఆలోచనలు ఎవరూ చేయలేరు. నెగెటివ్ ఓటును చీల్చాలంటే ఒక అర్థం ఉంటుంది. పాజిటివ్ ఓటును ఎట్లా చీల్చగలుగుతారు? అది ప్రభుత్వం పట్ల అభిమానంతో వేసే ఓటు కదా? మరో పార్టీతో ఎట్లా పంచుకుంటారు?

అది పక్కన పెడితే, జగన్ ప్రభుత్వం ఈ దేశం ముందుకు ఒక కొత్త ఎజెండాను తీసుకొచ్చింది. మెజారిటీ ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలందరూ సాధికారత సంతరించుకోవడమే ఆ ఎజెండా. ఈ సరికొత్త నమూనా ఇప్పుడు ప్రపంచంలోని అభ్యుదయ శక్తుల దృష్టిని ఆకర్షిస్తున్నది. రాష్ట్రంలోని బహుజనులంతా జగన్ పార్టీ గొడుగు కిందకు సమీకృతమవుతున్నారు. పాచిపోయిన వ్యూహాలతో, ఊకదంపుడు హామీలతో వారిని చీల్చడం కలలోని మాట.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి కూడా సంప్రదాయ

తెలంగాణ కాంగ్రెస్‌లో షర్మిలకు భాగస్వామ్యం కల్పించడానికి రేవంత్‌రెడ్డి వ్యతిరేకించడం, ఆమె ఇడుపులపాయ, విజయవాడల పర్యటనలకు సీఎం రమేశ్ ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేయడం, పులివెందులలో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీలో ఉండే బీటెక్ రవి కడప ఎయిర్‌పోర్టులో బ్రదర్ అనిల్‌తో రాజకీయ చర్చలు జరపడం... ఇవన్నీ చంద్రబాబు పాత్రను నిర్ధారిస్తున్నాయి. అడ్రస్ గల్లంతయిన కాంగ్రెస్ పార్టీకి ఆశ్రయం కల్పించడం కోసం చంద్రబాబు ఎందుకు తాపత్రయపడుతున్నట్టు? కాంగ్రెస్ పార్టీ ఎంతో కొంత వైసీపీ ఓట్లను చీల్చకపోతుందా అన్న ఆశ. కుళ్లిపోయి కంపు గొడుతున్న పాతకాలపు రాజకీయ చతురత ఇది.
ఏపీ ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ పార్టీనీ, హామీ మేరకు ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఎగవేసిన బీజేపీని కుడి ఎడమల నిలబెట్టుకొని అధికార పార్టీపై యుద్ధం చేయాలనుకోవడమే ఒక దిక్కుమాలిన ఆలోచన. మెదడు పూర్తిగా పాడైతే తప్ప ఈ తరహా ఆలోచనలు ఎవరూ చేయలేరు. నెగెటివ్ ఓటును చీల్చాలంటే ఒక అర్థం ఉంటుంది. పాజిటివ్ ఓటును ఎట్లా చీల్చగలుగుతారు? అది ప్రభుత్వం పట్ల అభిమానంతో వేసే ఓటు కదా? మరో పార్టీతో ఎట్లా పంచుకుంటారు?

రాజకీయ పార్టీలకు భిన్నమైనది. సామాజిక న్యాయాన్ని మరింత ముందుకు తీసుకొనిపోవడం, స్థానిక ప్రజల ఆకాంక్షలనూ, సామాజిక వర్గాల ఆకాంక్షలనూ గౌరవించడం, ప్రజా ప్రతినిధులను ప్రజలకు జవాబుదారీగా నిలపడం జగన్ మోహన్ రెడ్డి ఎజెండాలో భాగం. టిక్కెట్ల పంపిణీలోనూ ఇది ప్రతిఫలిస్తున్నది. ఈ కొత్త ఒరవడిని ఊహించలేని యెల్లో మీడియా, సాంప్రదాయ రాజకీయ పరిశీలకులు హరాయించుకోలేకపోతున్నారు. ఏదో జరిగిపోతున్నదని తాటాకు చప్పుళ్లతో హడావిడి చేస్తున్నారు. జగన్ మోహన్‌రెడ్డి మాత్రం కూల్‌గా తన పని తాను చేసుకుంటూ వెళుతున్నారు.

యెల్లో మీడియా సంగతి తెలిసిందే. అది చేసే గోబెల్స్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్ తరహా దుష్ప్రచారం సంగతీ తెలిసిందే. చంద్రబాబు పరిపాలనలో అభివృద్ధి అంతరిక్షాన్ని తాకిందనీ, జగన్ మోహన్‌రెడ్డి దాన్ని పాతాళంలోకి తోసేసాడనీ రాయని రోజు లేదు. అమరావతి అనే రాజధాని నగరం అలనాటి విజయనగరంలా వెలిగిపోయిందనీ, ఇప్పుడు మసకబారిందనీ రాస్తున్నారు. ‘కత్తులను ఘంటములు కదనుదొక్కినవిచట... అంగళ్ల రతనాలు అమ్మినారట ఇచట...’ అంటూ గ్రాఫిక్-డిజైన్లను చూపెడుతున్నారు. ఇప్పుడు రాజధాని రాళ్లపాలైందని వాపోతున్నారు. నిజానికి రాష్ట్రంలోని ఏ పట్టణాన్ని తీసుకున్నా చంద్రబాబు ఐదేళ్ల పాలనతో పోలిస్తే ఈ అయిదేళ్లలో జరిగిన అభివృద్ధే ఎక్కువ. మౌలిక వసతుల రంగంలో గడిచిన డెబ్బయ్యేళ్ల అభివృద్ధిని సవాల్ చేసేదిగా ఈ ఐదేళ్ల కాలం నిలబడిపోతుంది.

ఏకకాలంలో నాలుగు ఓడరేవులు శరవేగంగా పూర్తవుతున్నాయి. పది ఫిషింగ్ హార్బర్లు రూపుదిద్దుకుంటున్నాయి. విశాఖ సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం పనులు జరుగుతున్నాయి. 17 మెడికల్ కాలేజీలు నిర్మాణమవుతున్నాయి. 13 కొత్త జిల్లాలు ఏర్పాటయ్యాయి. ప్రతి పల్లె ఒక మినీ రాజధానిగా మారింది. గ్రామ సచివాలయాలు, ఆర్బీకే సెంటర్లు, విలేజ్ క్లినిక్‌లు వగైరా వేలాది కొత్త భవనాలతో గ్రామసీమలు కళకళలాడుతున్నాయి. పేద బిడ్డలకు అధునాతనమైన బడులు అందుబాటులోకి వచ్చాయి. ఇంటి ముందటే ఆధునిక వైద్యం లభిస్తున్నది. ఇటువంటి మార్పులను యెల్లో మీడియా డార్లింగ్ విజనరీ కలలో కూడా ఊహించి ఉండరు. అందుకే కలవరపడుతున్నారు. తాటాకుల చప్పుళ్లు చేస్తున్నారు. ఐదు వేల మంది యువకులకు శిక్షణ ఇచ్చి ఒక మౌత్ పబ్లిసిటీ వింగ్ (మూతి ప్రచారంగాళ్ల)ను ఏర్పాటు చేసి జనంలోకి వదిలారు. రాబిన్ శర్మ టీమ్‌తో పాటు ఒక రిటైర్డ్ డీఐజీ ఈ వింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. నలుగురు కూడిన ప్రతి చోటకు ఈ మూతి ప్రచారంగాళ్లు చేరుకుంటారు. జగన్ ప్రభుత్వానికి వ్యతిరేక గాలి వీస్తున్నదని, అన్నిచోట్లా ఓడిపోతారని చెబుతారు. ఎన్నికలయ్యేంత వరకూ వీరి పని ఇదే! ఈ ప్రచారంతో జనం ప్రభావితం కావాలనే అధమస్థాయి ఎత్తుగడ. వీరి ఆపసోపాలూ, ఆయాస ప్రయాసలూ వినోదభరితంగానే ఉన్నాయి. గెలుపు మీద నమ్మకం లేక గిమ్మిక్కులు ప్రదర్శిస్తుంటే గమ్మత్తుగానే కనిపిస్తున్నది. ఔను! వారి ఆర్తనాదములు శ్రవణానందకరముగా నున్నవి!!

vardhelli1959@gmail.com

అధీర్ రంజన్ (లోక్‌సభ కాంగ్రెస్ లీడర్)
రాయని డైరీ

మాధవ్ శింగరాజు

“ఆవిడ అహంకారం గమనించారా ఖర్గేజీ?! అందుకే ఆవిడకు నేను జన్మదిన శుభాకాంక్షలు చెప్పలేదు...” అన్నాను ఖర్గేజీతో.

ఆ మాటకు ఖర్గేజీ నవ్వారు! “ఆవిడకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పలేదన్న స్పృహ మీలో ఇప్పటికీ ఉందంటే అందరికన్నా ముందు మీరే ఆవిడకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పినట్లు రంజన్‌జీ. ఆవిడ పుట్టిన రోజు వచ్చి పోయి కూడా ఇరవై నాలుగు గంటలు అవడం లేదా...” అన్నారు.

ఆయన వైపు దిగాలుగా చూశాను.

“రంజన్‌జీ... ఆవిడ ఆల్రెడీ ఎలక్షన్ మూడ్‌లోకి వెళ్లిపోయారు కనుక పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అయిన మీరు గానీ, ఆలిండియా కాంగ్రెస్ ప్రెసిడెంట్ అయిన నేను గానీ, పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ఇద్దరంటే ఇద్దరే లోక్‌సభ ఎంపీలలో ఒకరైన మన అబూ హసేమ్ ఖాన్ సాబ్ గానీ ఆవిడకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం, చెప్పకపోవడం అన్నవి ఆవిడ పట్టించుకునేంత ప్రాముఖ్యం ఉన్న విషయాలైతే కావు. మనకే ఆ పట్టింపు..” అన్నారు ఖర్గేజీ... అదే నవ్వుతో!



“ఆవిడ అంటే మమతాజీనే కదా...” అన్నారు ఖాన్ సాబ్.

“ఆ.. ఆవిడే..” అన్నాను.

ఖాన్ సాబ్, నేను, ఖర్గేజీ... ముగ్గురం ఢిల్లీ ఆఫీస్‌లో ఉన్నాం.

వచ్చే ఎన్నికల సీట్ షేరింగ్‌లో మాల్దా సౌత్, బెర్హంపూర్.. ఈ రెండూ కాంగ్రెస్‌కు ఇస్తాం అంటున్నారు మమత! మాల్దాకు ఖాన్ సాబ్, బెర్హంపూర్‌కి నేను సిట్టింగ్ ఎంపీలం.

“మన సీట్లు మనకు ఇవ్వడం సీట్ షేరింగ్ ఎలా అవుతుంది ఖర్గేజీ... అహంకారం అవుతుంది కానీ..” అన్నాను, ఢిల్లీ పార్టీ ఆఫీస్ మెట్లెక్కి పైకి వెళ్లగానే.

వెంటనే ఆయనేమీ మాట్లాడలేదు. “ముందు అలా ప్రశాంతంగా కూర్చోండి రంజన్‌జీ...”అన్నారు!

“అసలు కూటమి నుంచే బయటికి వచ్చేద్దాం ఖర్గేజీ. కాంగ్రెస్‌కి ఏం తక్కువైంది. తృణమూల్‌కి ఏం ఎక్కువైంది?” అన్నాను తీవ్రమైన ఆగ్రహంతో.

ఖర్గేజీ నవ్వుతూ చూశారు.

“ఈ రెండు సీట్ల షేరింగ్ నాకు చికాకు తెప్పిస్తోంది ఖర్గేజీ. పైగా ఆవిడ ఏమంటున్నారో విన్నారు కదా.. బెంగాల్లో బీజేపీ సంగతి తనొక్కరే చూసుకుంటారట. మిగతా స్టేట్‌లన్నిటిలో మనం చూసుకోవాలట! అంటే.. బెంగాల్‌లో మొత్తం 42 సీట్లూ తృణమూల్‌కి వదిలేయమనే కదా! ఎక్కడి నుంచి వస్తుంది అంత అహంకారం ఖర్గేజీ!! మనం తక్కువన్న ఫీలింగా? లేక, తను ఎక్కువన్న ఫీలింగా?!” అన్నాను.

“తను ఎక్కువన్న ఫీలింగే కావచ్చు...” అన్నారు ఖాన్ సాబ్!

“ఎలా చెప్పగలరు?!” అన్నాను.

“అవతలి వాళ్లను తక్కువగా చూడగలిగినప్పుడు మనం ఎక్కువ అనే ఫీలింగ్ కలుగుతుంది. బహుశా మమతాజీ కూడా అలా మనల్ని తక్కువగా చూడగలగడం ద్వారా తను ఎక్కువ అనే భావనను కల్పించుకుంటున్నారేమో...” అన్నారు ఖాన్ సాబ్.

“లోక్‌సభలో 22 సీట్లు మాత్రమే ఉన్న తృణమూల్ పార్టీ, 48 సీట్లున్న కాంగ్రెస్ పార్టీని తక్కువగా చూడగలుగుతోందంటే... కూటమిలో భాగస్వామి కనుక మన 48 సీట్లు కూడా తనవే అని తృణమూల్ అనుకుంటూ ఉండాలి. లేదా, తనసలు కూటమిలోనే లేనని అనుకుంటూ ఉండాలి...” అన్నాను.

ఆ మాటకు పెద్దగా నవ్వారు ఖాన్ సాబ్.

ఖర్గేజీ నవ్వలేదు!

“మనమూ కూటమిలో లేమనే అనుకోవాలి రంజన్‌జీ. ఇప్పుడున్నది కాదు కూటమి. ఎన్నికలు జరిగి, ఫలితాలు వచ్చాక కుదిరేదే అసలైన కూటమి...” అన్నారు!

“మరిప్పుడేం చేద్దాం ఖర్గేజీ?” అన్నాను.

“బిలేటెడ్‌గానైనా ముందు మీరు మమతాజీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పండి రంజన్‌జీ... ఆవిడ పట్టించుకున్నా పట్టించుకోకున్నా... ” అన్నారాయన!!

తాత్త్విక అనువాద మూర్తి

సుసంపన్నమైన, వివిధ పార్శ్వాల తెలుగు సాహిత్యంలో, అనువాద సాహిత్య సృష్టి అరుదనే చెప్పాలి. అలాంటి అరుదైన అనువాద కవిత్వం, సాహితీ రచనలో అందె వేసిన కవి, రచయిత యల్లపు ముకుంద రామారావు. మరొక విశేషం... ఏమిటంటే, ఆయన ప్రవాసాంధ్రుడు. ‘రెండవ ఆంధ్ర’గా ఒకనాడు పిలువబడిన పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌లో పుట్టి పెరిగారు. తాత తండ్రుల మూలాలు నేటి అనకాపల్లి జిల్లా, వెంకుపాలెం గ్రామంలో ఉన్నాయి.

యవ్వన దశలోనే రచనా వ్యాసంగం ప్రారంభమైంది. దానికి ప్రవాసాంధ్ర ప్రముఖ రచయితలు ఘండికోట బ్రహ్మాజీ రావు, ముద్దంశెట్టి హనుమంతరావు, ఎస్.ఆర్.నంది వంటి వారితో సాన్నిహిత్యం ఎంతో తోడ్పడింది. రైల్వే శాఖలో ఇంజనీరుగా, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బిహార్ వంటి చోట్ల వృత్తి జీవితం గడిచింది. ఆ తర్వాత మారిన వృత్తి రీత్యా అమెరికా, స్పెయిన్, ఫ్రాన్స్ వంటి దేశాలలో చాలా కాలం పాటు నివసించారు.

బాల్యం, యవ్వనోత్సాహంలో మామూలు సాదా సీదా కథలు, కథానికలు రాశారు. కౌమార దశలోకి ప్రవేశించిన తర్వాత, ఆయన దృష్టి పూర్తిగా మారిపోయింది. ప్రసిద్ధ విద్యా సాహిత్య వేత్తలు చే.రా., ఆచార్య ఎస్. గోపి, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, వెల్చేరు నారాయణ రావు తదితరుల సాన్నిహిత్యం తన సాహితీ వికాసానికి ఎంతో తోడ్పడిందని వినమ్రతతో చెబుతారు.

మంచి సామాజిక, తాత్త్విక చింతనా కోణంలో ప్రతి అంశాన్నీ పరిశీలించే ముకుంద రామారావు రాశిలోను, వాసిలోను వన్నెలీనిన అపురూపమైన వచన రచనలు చేసి, తెలుగు సాహిత్యాభిమానుల ఆదరాభిమానాలకు పాత్రులయ్యారు. ‘అదే ఆకాశం’, ‘అదే గాలి’, ‘అదే నేల’, ‘అదే కాంతి’, ‘అదే నీరు’ పేరుతో ఆయన చేసిన అపురూప రచనలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయనడం అతిశయోక్తి కాదు. ఈ అయిదు పుస్తకాల రచన కోసం, ఆయన ఒక సాహిత్య పరిశోధక విద్యార్థి స్థాయిలో కృషి చేశారు. భారత దేశంలో ఒక మహా అధ్యాయం బౌద్ధయానం, బౌద్ధమత ప్రచారం కోసం సృష్టించబడిన సాహిత్యం. ‘చర్యా పదాలు’ పుస్తక రచన ఆ భావజాల ఆరాధకుల్నీ, చారిత్రక పరిశోధకుల్నీ అమితంగా ఆకట్టుకున్నది. అలాగే తాను పుట్టి పెరిగిన వంగ భూమి రుణం తీర్చుకోవడానికా అన్నట్లు, ఆయన ఈనాటి వరకు సరైన గుర్తింపునకు నోచుకోని, బెంగాల్ భాషలోని బౌల్ కవిత్వాన్నీ అనువదించారు.



వై. ముకుంద రామారావు

‘తాత్త్విక ధోరణి నన్ను బాగా ప్రభావితం చేస్తుంది. నిరంతరం వలస వేదజ్ఞానం నాలో ఉంటుందని’ చెప్పే ముకుంద రామారావు ప్రతి రచనలోనూ ఆ రెండు ధోరణులు ప్రతిబింబిస్తాయి. వందమంది జాతీయ, అంతర్జాతీయ కవులను, వారి కొన్ని కవితలను ‘విశాలాక్షి’ మాస పత్రికలో పరిచయం చేశారు. గుడిపాటి సంపాదకత్వంలోని ‘పాలపిట్ట’ పత్రికలో 37 మంది నోబెల్ కవులను పరిచయం చేశారు. ‘నవ తెలంగాణ’ పత్రికలో నోబెల్ బహుమతి గ్రహీతలైన రచయిత్రులను పరిచయం చేశారు. అరుదైన సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు అందించిన ముకుంద రామారావుకు అప్పాజోస్యుల–విష్ణుభొట్ల, కందాళం ఫౌండేషన్ వారి ‘ప్రతిభామూర్తి జీవితకాల సాధన పురస్కార’ ప్రదానం సందర్భంగా ఆయనకు అభినందనలు!

– బి.వి. అప్పారావు, సాంస్కృతిక విమర్శకుడు

‘ముకుంద’ కవితా రూపం

తెలుగు వర్తమాన వచన కవులలో నాకు మిక్కిలి ఇష్టమైన ముగ్గురు నలుగురు కవులలో యల్లపు ముకుంద రామారావు ఒకరు. మా గురువర్యులు ఆచార్య పింగళి లక్ష్మీకాంతం సాహిత్య విమర్శ పాఠం చెబుతూ ‘కవిత్వము – వేదాంతము ఒకే కొమ్మకు పూచిన రెండు పువ్వులు’ అన్నారు. ఈ రెండు పువ్వుల సౌరభాలను మేళవించి, సారమతితో మంచి కవిత్వం చెప్పిన వారిలో ముకుంద రామారావు మొట్టమొదటి వారు. వృత్తిరీత్యా కంప్యూటర్ ఇంజనీరు అయిన ముకుంద రామారావు ప్రవృత్తి రీత్యా మూర్తీభవించిన కవి.

రామారావు 1995 నుండి 2017 వరకు 22 ఏళ్ల కాలంలో స్వీయ కవితా సంపుటాలను మాత్రమే ప్రచురించారు. రామారావు ఏ కవిత అయినా సరే సంక్షిప్తంగా, అనుభూతి సాంద్రంగా, ఆత్మీయతానుబంధంతో కూడి ఉంటుంది. ప్రకృతిలోనూ, మానవ జీవితంలోనూ దాగి ఉన్న సృష్టి రహస్యాన్ని వెదుకుతూ ఉంటుంది. తమ పెద్దమ్మాయికి పెండ్లి చేసి అత్తగారింటికి పంపిన తర్వాత ఆమె కోసం బెంగపెట్టుకొని ‘వలసపోయిన మంద హాసం’ అనే మొట్టమొదటి కవిత వ్రాశారు రామా రావు. ఆ కవితకు ఎంతో పేరు వచ్చింది. 1995లో ఇదే శీర్షికతో మొదటి కవితా సంపుటిని వెలువరించారు. అక్కడి నుండి ఆయన కవితా దిగ్విజయ యాత్ర కొనసాగింది.

‘మరో మజిలీకి ముందు’ కవితా సంపుటికి ప్రముఖ కవి ఇస్మాయిల్ ‘కవిత్వ మజిలీ కథలు’ అనే పేరుతో చాలా గొప్ప పీఠిక వ్రాశారు. అందులో ‘ముకుంద రామారావు కవితల్లో సున్నితమైన హృదయం అనుభవ ప్రకంపనలకు స్పందించే తీరు కనిపిస్తుంది. ఇక్కడ మనతో మాట్లాడేది హృదయం, హేతువు కాదు...’ అని రాశారు.

‘ఎవరున్నా లేకున్నా’ కవితా సంపుటికి ప్రముఖ కవి, అనువాదకుడు అయిన దీవి సుబ్బారావు తాను రాసిన పీఠికలో ‘ముకుంద రామారావు గారి వ్యక్తిత్వం నుండి కవిత్వాన్ని విడదీసి చూడలేము... ఇలాంటి కవిత్వాన్ని చెప్పడానికి మనిషి తాత్త్వికుడై ఉండాలి. చుట్టూరా ఉన్న మనుషుల్ని ప్రేమించ గలిగిన వాడై ఉండాలి. ముకుంద రామారావు గారు ఆ కోవకు చెందినవారు’ అని రాశారు. ‘నిశ్శబ్దం నీడల్లో’ కవితా సంపుటిలో శరీరంలోని ప్రాణాన్ని ఒక దీపంతో పోల్చుతూ ‘దేహ దీపం’ అనే ఆ చిన్న కవిత వ్రాశారు–

‘దళసరి చర్మం / ఎముకల గూడు / రహస్య స్థావరంలో / దేహ దీపం! / ఎంతోకొంత వెలిగి / ఆరిపోతుందో / ఎగిరిపోతుందో / ఎవరికెరుక? / ఆపలేక / అందుకోలేక / జీవితాంతం ఆరాటం!!’ స్వీయ అనువాద రచనలు రామారావు సాహిత్య కృషిలో ముఖ్యమైనవి. దీనిలో మొత్తం 14 గ్రంథాలున్నాయి. వీటిలో మొదటి అయిదు పుస్తకాలు ఈ ప్రపంచ సృష్టికి మూలభూతములయిన పంచభూతాల పేర్లతో వెలువడ్డాయి. ‘ఆకాశం – గాలి – నేల – కాంతి – నీరు’ అనే వరుసలో తమ అనువాద గ్రంథాలను వెలువరించారు. ‘అదే నీరు’ పీఠికలో తనలో దాగివున్న పంచభూతాలను తెలియజేస్తూ, ఒక చక్కటి కవిత వ్రాశారు. ‘అవును/సూర్యుడు వస్తుంటాడు పోతుంటాడు –/ఆకాశం అదే!/ అలలు వస్తుంటాయి పోతుంటాయి –/సముద్రం అదే!/సముద్రం నువ్వయితే –/నీటిలో మునిగి ఈదాలనుకునే చేపని నేను!’ అని సాగే ఇంత గొప్ప కవితను ఈ మధ్యకాలంలో నేను చదవలేదు. దీనిని చదివిన నేను ‘ఈ కవితలో కలసిపోతిని, కరిగిపోతిని, కాన రాకే కదిలి పోతిని!’

– ప్రొ॥ తంగిరాల వెంకట సుబ్బారావు, సాహితీవేత్త

(అజో–విభొ కందాళం వారి ప్రతిభామూర్తి జీవితకాల సాధన పురస్కారం నేడు విశాఖలో ముకుంద రామారావు అందుకుంటున్న సందర్భంగా)

చంద్రబాబు సభకు ముందు టీడీపీకి షాక్

వైఎస్సార్‌సీపీలో చేరిన శెట్టిబలిజ యూత్



వల్లూరు శెట్టిబలిజ యువతను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న చెరుకువాడ

పెనుగొండ: పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో ఆదివారం నిర్వహించనున్న టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల శంఖారావం సభకు ముందు ఆ పార్టీకి శెట్టిబలిజ యూత్ షాక్ ఇచ్చింది. టీడీపీలో క్రియాశీలకంగా ఉన్న ఆచంట మండలం వల్లూరు గ్రామానికి చెందిన శెట్టిబలిజ యువకులు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. తూర్పుపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో కుసుమే సత్యనారాయణ ఆధ్వర్యాన వైఎస్సార్‌సీపీలో చేరిన వీరికి మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేసి, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి బాధ్యతలు స్వీకరించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా నిలుస్తున్నాయన్నారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరినవారిలో శెట్టి బలిజ యూత్ నాయకులు గుత్తుల నాగ వెంకటకృష్ణ, జుత్తిగ దుర్గాప్రసాద్, గెద్దాడ మణికంఠ, గెద్దాడ సత్యనారాయణ, జోగి రమేష్, యనమదల దుర్గారావు, గెద్దాడ పద్మారావు, జోగి బాలు, గుబ్బల ప్రసాద్, గెద్దాడ బాల దుర్గారావు, శీలం దుర్గా వెంకట సత్యనారాయణ, డి.దుర్గారావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, సొసైటీ అధ్యక్షుడు నారిన వీరవెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సమ్మె ప్రచారం అవాస్తవం

ఏపీ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్



మాట్లాడుతున్న వైద్యులు శ్యామ్‌సుందర్, దుర్గాప్రసాదరావు

కై కలూరు: ప్రభుత్వ వైద్యులు సమ్మెకు సిద్ధమవుతున్నారన్న కొంతమంది వైద్యుల ప్రకటనలన్నీ అవాస్తవాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (మోడరన్ మెడిసిన్, ఏపీ జీడీఏ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పిడకాల శ్యామ్ సుందర్, జనరల్ సెక్రటరీ డాక్టర్ జి.దుర్గాప్రసాదరావు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా కైకలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో శనివారం శ్యామ్ సుందర్ మాట్లాడుతూ.. గురువారం గుంటూరులో ఏపీ జీడీఏ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసి, ప్రభుత్వ వైద్యులు సమ్మె సైరన్ మోగిస్తున్నట్లు కొంతమంది ప్రకటించారని, అయితే ఆ కమిటీకి గుర్తింపు లేదన్నారు. వాస్తవానికి ఏపీ జీడీఏ రిజిస్ట్రేషన్ నంబర్ 4363/1994 పేరుతో 2022లో ఏర్పడిన కమిటీ పదవీ కాలం ఇంకా ముగియలేదన్నారు. అవాస్తవ ప్రకటనలు నమ్మి ప్రభుత్వ వైద్యులు ఎవరూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రస్తుతం నూతన కార్యవర్గంగా ఏర్పాటయిన కమిటీ ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లును తప్పుదారి పట్టిస్తుందని చెప్పారు. రాష్ట్ర వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వైద్యులంతా అండగా ఉండాలని దుర్గాప్రసాదరావు పిలుపునిచ్చారు.

నూర్‌బాషాలను గుర్తించింది సీఎం జగన్ ప్రభుత్వమే

ఏపీ నూర్‌బాషా కార్పొరేషన్ నూతన చైర్మన్ రసూల్



రసూల్‌ను అభినందిస్తున్న మల్లాది విష్ణు

భవానీపురం(విజయవాడ పశ్చిమ): రాష్ట్రంలోని నూర్‌బాషా/దూదేకులను గుర్తించినది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఒక్కటేనని ఏపీ నూర్‌బాషాల అభివృద్ధి కార్పొరేషన్ నూతన చైర్మన్ ఓతురు రసూల్ చెప్పారు. ఏపీ నూర్‌బాషాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ఓతురు రసూల్ శనివారం విజయవాడ గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో ప్రమాణ స్వీకారంచేశారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ సీఎం జగన్, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు టీడీపీ, జనసేనలకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, బీసీ కార్పొరేషన్‌ల కో-ఆర్డినేటర్ అగ్రహారం ప్రవీణ్, వివిధ జిల్లాల నూర్‌బాషా సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తిగా సీఎం జగన్ పాలన

ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్



సాక్షి, అమరావతి: అందరివాడైన అంబేడ్కర్ స్మృతివనం, 125 అడుగుల విగ్రహ ప్రారంభోత్సవానికి కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా మానవతా వాదులంతా హాజరై విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని ఎస్సీ కమిషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. అంబేడ్కర్ భావజాలం, స్ఫూర్తితో పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో నిర్మించిన స్మృతివనం, విగ్రహం దేశానికే తలమానికంగా నిలుస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం అంబేడ్కర్ స్మృతివనం ఏర్పాటు చేస్తామన్న హామీ ప్రకటనకే పరిమితమైందన్నారు. అంబేడ్కర్ జీవిత విశేషాలను భావితరాలకు అందించేలా చిత్రాలు, పుస్తకాలు సమకూరుస్తూ.. సకల సౌకర్యాలతో ఓపెన్ థియేటర్, మెడిటేషన్ హాలు వంటి ఎన్నో నిర్మాణాలను చేపట్టడం అభినందనీయమని తెలిపారు. స్మృతివనాన్ని, అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఈ నెల 19న ప్రభుత్వం ప్రారంభించనుందని, దీన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు విక్టర్ ప్రసాద్ వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
కలెక్టరు వారి కార్యాలయం, గుంటూరు
ఫారం నెం. VII
(చట్టం నెం.30/2013లోని సెక్షన్ 19(1) మరియు రూలు 25 (1) ప్రకారం)

రూఢీ ప్రకటన

ఆర్.సి.నెం. 4354/2021-G1 — తేది: 23-12-2023

శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు జిల్లావారు గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలము ప్రత్తిపాడు గ్రామము నందు గల ఎ. 67.27 సెంట్లు భూమి ప్రజాహిత కార్యక్రమముల నిమిత్తం అనగా నీటి పారుదల సౌకర్యం పెంపు నిమిత్తం "గుంటూరు చానెల్ పొడిగింపు" (Km 47.00 నుండి Km 76.400 వరకు) చేయు నిమిత్తం అవసరమైనదిగా భావించినందున భూ సేకరణ చట్టం 2013(పారదర్శక, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం 2013) మేరకు ప్రాథమిక ప్రకటన శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారి RC.No:4354/2021- జి1, తేది: 20.12.2023 జారీ చేయబడినది. సదరు ప్రకటన పై ఏ విధమైన వ్రాత పూర్వక ఆక్షేపణలు ప్రాథమిక ప్రకటన జారీ చేసిన 60 దినముల లోపు ఆసక్తి గల వ్యక్తులు నుండి ఎటువంటి ఆక్షేపణలు వచ్చి ఉండలేదు.

రూఢీ ప్రకటన

శ్రీయుత జిల్లా కలెక్టర్ గుంటూరు జిల్లా వారు 2013 లోని 30వ చట్టము (కేంద్ర చట్టము 2013లోని 30) లోని సెక్షన్ 19 (1) ప్రకారముగా ఈ దిగువ షెడ్యూల్ లో పేర్కొనిన య. 67.27 సెంట్ల భూమిని, అంతే మొత్తముగా గాని కొద్దిగా ఎక్కువ లేదా తక్కువగా గాని ప్రజాహిత కార్యక్రమముల నిమిత్తము నీటి పారుదల సౌకర్యం పెంపు నిమిత్తం "గుంటూరు చానల్ పొడిగింపు" (Km 47.00 నుండి Km 76.400 వరకు)చేయు నిమిత్తం భూమి అవసరమైనదని ఇందుమూలముగా ప్రకటన జారిచేయడమైనది.

షెడ్యూల్

ప్రాజెక్ట్ పేరు : "గుంటూరు ఛానల్ పొడిగింపు" (Km 47.00 నుండి Km 76.400 వరకు) పథకము

జిల్లా : గుంటూరు — మండలము : ప్రత్తిపాడు — గ్రామము : ప్రత్తిపాడు

క్రమ సంఖ్య	సర్వే నెం	భూమి వివరణ	మొత్తం విస్తీర్ణం యం.సెం	భూసేకరణ చేయువిస్తీర్ణం యం.సెం	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా	సరి హద్దులు N.	S.	E.	W.	[illegible]
1	286-A2B	సర్కారు పుంజ	0.8800	0.8800	కుందూరి దుర్గా ప్రసాద్‌రెడ్డి S/o సాంబిరెడ్డి	287-D-2B	331, 302	286-B1	286-A2A	
2	286-B1	సర్కారు పుంజ	0.5500	0.5500	కుందూరి దుర్గాప్రసాద్‌రెడ్డి S/o సాంబిరెడ్డి	287 287-E	302	286-B2 286-C2	286-A2B	
3	286-C1	సర్కారు పుంజ	0.0100	0.0100	కుందూరి దుర్గాప్రసాద్‌రెడ్డి S/o సాంబిరెడ్డి	287-F1A 287-F1B	302	286-C2	286-B1	
4	287-A1A	సర్కారు పుంజ	0.2200	0.2200	మేకా శివారెడ్డి S/o సుబ్బారెడ్డి	288-C1C	287-E, 287-F1A	287-A1B	287-B2	
5	287-A1B	సర్కారు పుంజ	0.1000	0.1000	బాణాల నాగిరెడ్డి S/o రామిరెడ్డి	288-C1D	287-F1B	287-A2	287-A1A	
6	287-B2	సర్కారు పుంజ	0.2200	0.2200	మేకా శివారెడ్డి S/o సుబ్బారెడ్డి	288-B2B	287-D-2B2, 287-D-3	287-A1A	287-B1	
7	287-D2B	సర్కారు పుంజ	0.2100	0.2100	కుందూరి దుర్గాప్రసాద్‌రెడ్డి S/o సాంబిరెడ్డి	287-B2	286-A2B	287-D3	287-D2A	
8	287-D3	సర్కారు పుంజ	0.0800	0.0800	కుందూరి దుర్గాప్రసాద్‌రెడ్డి S/o సాంబిరెడ్డి	287-B2	286-B1	287-E	287-D2B	
9	287-E	సర్కారు పుంజ	0.1600	0.1600	కుందూరి దుర్గాప్రసాద్‌రెడ్డి S/o సాంబిరెడ్డి	287-A1A	286-B1	287-F1A	287-D3	
10	287-F1A	సర్కారు పుంజ	0.0300	0.0300	కుందూరి దుర్గాప్రసాద్‌రెడ్డి S/o సాంబిరెడ్డి	287-A1A	286-C1	287-F1B	287-E	
11	287-F1B	సర్కారు పుంజ	0.0400	0.0400	కుర్రి సాంబిరెడ్డి S/o కుర్రి వీరారెడ్డి	287-A1B	286-C1	287-F2	287-F1A	
12	288-B2A	సర్కారు పుంజ	0.2100	0.2100	వణుకూరి వెంకట నిరంజన్‌రెడ్డి S/o సుబ్బారెడ్డి	292-2	288-B2B	288-C1A	288-B1	
13	288-B2B	సర్కారు పుంజ	0.1000	0.1000	మేకా శివారెడ్డి S/o సుబ్బారెడ్డి	288-B2A	287-B2	288-C1C	288-B1	
14	288-C1A	సర్కారు పుంజ	0.2500	0.2500	వణుకూరి వెంకట నిరంజన్‌రెడ్డి S/o సుబ్బారెడ్డి	292-2 293-B1	288-C1C	288-C1B	288-B2A	
15	288-C1B	సర్కారు పుంజ	0.2300	0.2300	బాణాల నాగిరెడ్డి S/o రామిరెడ్డి	293-B1	288-C1D	288-C2	288-C1A	
16	288-C1D	సర్కారు పుంజ	0.0700	0.0700	బాణాల నాగిరెడ్డి S/o రామిరెడ్డి	288-C1A	287-A1A	288-C1D	288-C1C	
17	288-C1C	సర్కారు పుంజ	0.1400	0.1400	మేకా శివారెడ్డి S/o సుబ్బారెడ్డి	288-C1A	287-A1A	287-C1D	288-B2B	
18	291-2A	సర్కారు పుంజ	0.7300	0.7300	కొల్లా శ్రీనివాసరావు S/o వెంకట సుబ్బయ్య	291-1	291-2B	295	291-1	
19	291-2B	సర్కారు పుంజ	0.6200	0.6200	కొల్లా అప్పారావు S/o వెంకటేశ్వర్లు	291-2A	292-2 293-A1	294, 295	291-1	
20	292-2	సర్కారు పుంజ	0.1600	0.1600	వనుకూరి పరమేశ్వరరెడ్డి S/o అప్పిరెడ్డి	291-2B	288-B2A 288-C1A	293-A1 293-B1	292-1	
21	292-2	సర్కారు పుంజ	0.3500	0.3500	వనుకూరి మనోహర్‌రెడ్డి S/o శ్రీనివాసరెడ్డి	291-2B	288-B2A 288-C1A	293-A1 293-B1	292-1	
22	293-A1	సర్కారు పుంజ	0.6500	0.6500	కుర్రి శివలీల W/o శ్రీనివాసరెడ్డి	291-2B 294	293-B1	293-A2	292	
23	293-B1	సర్కారు పుంజ	0.5000	0.5000	వనుకూరి శంకరరెడ్డి S/o ముసలారెడ్డి	293-A1	288-C1A 288-C1B	292-B1	292	
24	295	సర్కారు పుంజ	2.4700	1.3700	గోరంట్ల సుబ్బరావు S/o సత్యనారాయణ	296	294	297-A	291-2A 291-2B	
25				0.9600	మురుకొండ వెంకటేశ్వరరావు S/o రామయ్య	296	294	297-A	291-2A 291-2B	
26				0.1400	మురకొండ జగన్మోహనరావు S/o రామయ్య	296	294	297-A	291-2A 291-2B	
27	310-A	సర్కారు పుంజ	1.8000	1.8000	కల్లి పద్మావతి W/o శ్రీనివాసరెడ్డి	302	311	309	312	
28	310-C	సర్కారు పుంజ	0.6000	0.6000	ఆరె సుధారాణి W/o బుల్లిరెడ్డి	302	311	309	312	
29	313-A2	సర్కారు పుంజ	0.5000	0.5000	కాసు సామ్రాజ్యం W/o సాంబిరెడ్డి	331	313-B2	312	313-A1	
30	313-B2	సర్కారు పుంజ	0.9400	0.9400	కుర్రి రత్నారెడ్డి S/o వీరారెడ్డి (Title dispute)	313-A2	316-2	312	313-B1	
31	316-2	సర్కారు పుంజ	1.1900	1.1900	కుర్రి నరేంద్ర ప్రతాప్‌రెడ్డి S/o సాంబిరెడ్డి	313-B2	317-A2A	312	316-1	
32	317-A2A	సర్కారు పుంజ	0.8100	0.8100	కుర్రి వెంకటరత్నమ్మ మరియు ఇద్దరు W/o శివారెడ్డి	316-2	317-A2B 317-A2C	312	317-A1	
33	317-A2B	సర్కారు పుంజ	0.1500	0.1500	బోలె సాంబశివరావు S/o రాఘవయ్య	317-A2A	317-B2A	312	317-A1	
34	317-A2C	సర్కారు పుంజ	0.5000	0.5000	బోలె జయ వంశీ మై.గ. అంజి బాబు	317-A2A	317-B2A	312	317-A2B	
35	317-B2A	సర్కారు పుంజ	0.4400	0.4400	పోలూరి వెంకట శివారెడ్డి S/o నాగిరెడ్డి	317-A2C	317-B2B	317-B2C	318-2A 318-2C	
36	317-B2B	సర్కారు పుంజ	0.4600	0.4600	పోలూరి సాంబిరెడ్డి S/o వెంకటేశ్వరరెడ్డి	317-B2A	317-C1B 317-C1A	317-B2C	318-2A 318-2C	
37	317-B2C	సర్కారు పుంజ	0.6700	0.6700	కుర్రి శివ సాంబిరెడ్డి S/o కోటిరెడ్డి	317-A2C	317-C1B 317-C1C	317-B3	317-B2A 317-B2B	
38	317-C1A	సర్కారు పుంజ	0.7400	0.7400	బొందలపాటి నాగిరెడ్డి S/o కోటిరెడ్డి	317-B2B	320-2B	317-C1B	318-2A 318-2C	
39	317-C1C	సర్కారు పుంజ	0.0100	0.0100	వణుకూరి సునీల W/o శివ బ్రహ్మారెడ్డి	317-B2B 317-B2C	317-C2	317-C2	317-C1B	
40	317-C1B	సర్కారు పుంజ	0.1800	0.1800	కుర్రి వెంకట రజనీ W/o అప్పిరెడ్డి	317-B2B 317-B2C	317-C2	317-C2	317-C1A	
41	318-2A	సర్కారు పుంజ	0.1800	0.1800	వజ్రాల శేషిరెడ్డి S/o సాంబి రెడ్డి	318	318	318-2B	319-2A 319-2B	
42	318-2B	సర్కారు పుంజ	0.3700	0.3700	యర్రబోతుల శ్రీనివాసరెడ్డి S/o వెంకటేశ్వరరెడ్డి	318-2A	320-2A	317-B2A	319-2B	
43	318-2C	సర్కారు పుంజ	0.3900	0.3900	బొందలపాటి రత్నకుమారి W/o రమణరెడ్డి	318-2A	320-2A	317-B2B 317-C1A	319-2B	
44	319-2B	సర్కారు పుంజ	0.3200	0.3200	ఉస్తేపల్లి శివపార్వతి W/o చైతన్యరెడ్డి	319-2A	320-2A	318-2A	319-2A	
45	320-2A	ఇనాం పుంజ	1.8200	1.8200	కుర్రి ఇందిరమ్మ W/o వెంకటరెడ్డి	319-2B 318-2C 318-2B	320-2C	320-2B	321-1 322-2A	
46	320-2B	ఇనాం పుంజ	0.2000	0.2000	అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి S/o నాగిరెడ్డి	317-C1A 318-2C	320-3	320-3	320-2A	
47	320-2C	ఇనాం పుంజ	0.5200	0.5200	వణుకూరి వెంకాయమ్మ W/o సాంబిరెడ్డి	320-2A	320-3	320-3	321-1	
48	321-1	సర్కారు పుంజ	0.6500	0.6500	వజ్రాల సుబ్బారెడ్డి S/o సాంబిరెడ్డి	322-2A 322-2B	321-2	320-2C	322-2B	
49	322-2B	సర్కారు పుంజ	0.9200	0.9200	వణుకూరి దుర్గలక్ష్మి W/o వీరారెడ్డి	322-1 322-2A	322-C 322-2D	321-1	323-2A 323-2C	
50	322-2A	సర్కారు పుంజ	0.3500	0.3500	కుర్రి కోటిరెడ్డి S/o వీరారెడ్డి	322-1	321-1	320-1 320-2A	322-2B	
51	322-2C	సర్కారు పుంజ	0.2700	0.2700	వణుకూరి సుబ్బాయమ్మ W/o వెంకటరెడ్డి	322-2B	322-3	322-2D	323-2C	
52	322-2D	సర్కారు పుంజ	0.0400	0.0400	కుర్రి సాంబిరెడ్డి S/o సుబ్బారెడ్డి	322-2B	322-3	321-1	322-2C	
53	323-2A	సర్కారు పుంజ	0.1200	0.1200	వజ్రాల శేషిరెడ్డి S/o సాంబిరెడ్డి	323-1	323-2C	322-2B	323-1	
54	323-2B	సర్కారు పుంజ	0.0100	0.0100	వజ్రాల శేషిరెడ్డి S/o సాంబిరెడ్డి	323-1	323-2C	322-2C	324-2A	
55	323-2C	సర్కారు పుంజ	1.0600	1.0600	వణుకూరి సుబ్బాయమ్మ W/o వెంకటరెడ్డి	323-2A	323-3	322-2B 322-2C	324-2A 324-2B	
56	324-2A	సర్కారు పుంజ	0.0300	0.0300	అన్నపురెడ్డి చాముండేశ్వరి W/o సాంబిరెడ్డి	324-1	324-2B	323-2B 322-2C	325-2C	
57	324-2B	సర్కారు పుంజ	0.5900	0.5900	కొల్లి అనూషా W/o శ్రీనివాసరెడ్డి	324-1	496	323-2C	325-2C	
58	325-2A	ఇనాం పుంజ	0.2500	0.2500	కుర్రి వీరారెడ్డి S/o వెంకటరెడ్డి	325-1	496	325-2B	335-2B	
59	325-2B	ఇనాం పుంజ	0.6600	0.6600	బాణాల గోపి మనిదీప్‌రెడ్డి S/o నాగిరెడ్డి	325-1	496	325-2C	325-2A	
60	325-2C	ఇనాం పుంజ	0.3500	0.3500	కొల్లి అనూషా W/o శ్రీనివాసరెడ్డి	325-1	496	324-2B	325-2B	
61	449-2A	సర్కారు పుంజ	0.2600	0.2600	ప్రత్తిపాటి చిన్నయ్య S/o పున్నయ్య	456	450-2	455	449-1 449-2B	
62	449-2B	సర్కారు పుంజ	0.1600	0.1600	ప్రత్తిపాటి సాంబయ్య S/o ఆరోను	449-1	450-2	449-2A	449-1 449-2C	
63	449-2C	సర్కారు పుంజ	0.0200	0.0200	కారసాల వీరయ్య S/o ప్రసాద్	449-1	450-2	449-2B	449-1	
64	455-1A	ఇనాం పుంజ	0.1600	0.1600	ప్రత్తిపాటి చిన్నయ్య S/o పున్నయ్య	456-2C	450-2	455-1B	449-2A	
65	455-1B	ఇనాం పుంజ	0.7100	0.7100	ప్రత్తిపాటి సాంబయ్య S/o కోటయ్య	456-2C	450-2	455-1C 455-1E 455-2	455-1B	
66	455-1C	ఇనాం పుంజ	0.4900	0.4900	ప్రత్తిపాటి బాబు S/o కోటయ్య	456-2C 455-1D	455-2	455-2	455-1B	
67	455-1D	ఇనాం పుంజ	0.6900	0.6900	నంబూరి చిననాగేంద్రం W/o రోశయ్య	485-A2B	455-1C 455-1E	455-2	456-2B 456-2C 455-1C	
68	455-1E	ఇనాం పుంజ	0.0100	0.0100	ప్రత్తిపాటి మరియమ్మ W/o వెంకటస్వామి	455-1D	455-2	455-2	455-1C 455-1D	
69	456-2A	ఇనాం పుంజ	0.0400	0.0400	షేక్ మస్తాన్ బి W/o అబ్దుల్‌నబీ	456-1	456-2B	485-A2B	456-1	
70	456-2B	ఇనాం పుంజ	0.1800	0.1800	యంగలదాసు అజయ్‌బాబు S/o వీరరాఘవులు	456-1 456-2B	456-2C	485-A2B 455-2	456-1	
71	456-2C	ఇనాం పుంజ	0.3400	0.3400	దేగల వీరయ్య S/o నాగయ్య	456-1 456-2B	455-2	455-2	456-1	
72	479-D2	సర్కారు పుంజ	0.0300	0.0300	లంబం సుబ్బారావు S/o మస్తాన్‌రావు	479-D1	484	482-2G	479-D1	
73	482-2A	సర్కారు పుంజ	0.2000	0.2000	కందుల కోటేశ్వరరావు S/o సూర్యనారాయణ	482-1	482-2B	493-2C	482-1	
74	482-2A	సర్కారు పుంజ	0.0300	0.0300	కందుల అర్జునరావు S/o సూర్యనారాయణ	482-1	482-2B	493-2C	482-1	
75	482-2B	సర్కారు పుంజ	1.5500	1.5500	వనుకూరి అశోక్‌రెడ్డి S/o శంకర్‌రెడ్డి	482-1 482-2A	482-3	493-2C 492-A1	482-1 482-2C 482-2D 482-2F	
76	482-2C	సర్కారు పుంజ	0.1700	0.1700	బండి లలితారెడ్డి W/o శ్రీనివాసరెడ్డి	482-1	482-2D	482-2B	482-1	
77	482-2D	సర్కారు పుంజ	0.6200	0.6200	ప్రత్తిపాటి భాగ్యం W/o శౌరి	482-1 482-2C	482-2F	482-2B	482-1	
78	482-2E	సర్కారు పుంజ	0.1200	0.1200	గుంటుపల్లి సుఖీల్ S/o. సాంబశివరావు	482-1	482-2G	482-2F	482-1	
79	482-2F	సర్కారు పుంజ	0.7500	0.7500	జంగా శ్రీకాంత్‌రెడ్డి S/o. వసంతరెడ్డి	482-2D	482-2G	482-2B 482-3	482-2E	
80	482-2G	సర్కారు పుంజ	2.1600	2.1600	కడియాల శ్రీదేవి W/o. శ్రీనివాసరావు	482-2E 482-2F	491	482-3	479-1	
81	485-A2A	సర్కారు పుంజ	1.0900	1.0900	సింగన హారిక W/o. రామాంజనేయరెడ్డి	485-A1	485-A2B	485 B2A	485-A1	
82	485-A2B	సర్కారు పుంజ	0.5400	0.5400	షేక్ కాలేషా వలి S/o. ఖిలార్	485-A2A 485-A1	455-2	485 B2B	456-2B	
83	485-B2A	సర్కారు పుంజ	1.4200	1.4200	ప్రత్తిపాటి సాంబయ్య S/o. కోటయ్య	484-B1 491	485-B2B 485-B3	486-2B 486-2C	485-A1 485-A2A	
84	485-B2B	సర్కారు పుంజ	0.3100	0.3100	ప్రత్తిపాటి సాంబయ్య S/o. యలమంద	485-B2A	485-B3	485-3	485-A2B	
85	486-1A	ఇనాం పుంజ	0.2700	0.2700	బండారు శివలీల W/o. సాంబయ్య	491	486-2	486-2	485-B2A	
86	486-1B	ఇనాం పుంజ	0.1600	0.1600	వాగంరెడ్డి పద్మ W/o. శివన్నారాయణరెడ్డి	491	486-2	486-2	486-1A	
87	492-A1	సర్కారు పుంజ	0.3900	0.3900	వనుకూరి రామిరెడ్డి S/o. గంగిరెడ్డి	482-2B 493-2C	492-A2	492-A2	482-2B	
88	493-2A	సర్కారు పుంజ	2.0000	2.000	కుర్రి పద్మ W/o. సింగారెడ్డి లక్ష్మారెడ్డి	475	493-3	494	493-1 493-2B	
89	493-2A	సర్కారు పుంజ	0.6500	0.6500	కుర్రి మంగమ్మ W/o. గోపాలరెడ్డి	475	493-3	494	493-1 493-2B	
90	493-2B	సర్కారు పుంజ	0.1600	0.1600	కొర్రపాటి రవీంద్ర కుమార్ S/o. అక్కయ్య	493-1	493-2C	493-2A	493-1	
91	493-2C	సర్కారు పుంజ	0.36	0.36	కందుల కోటేశ్వరరావు S/o. సూర్యనారాయణ	493-1 493-2B	492	493-2A 493-3	482-2A	
92	493-2C	సర్కారు పుంజ	0.90	0.90	కందుల రాధాకృష్ణమూర్తి S/o. సూర్యనారాయణ	493-1 493-2B	492	493-2A 493-3	482-2A	
93	495-1A1	ఇనాం పుంజ	0.8100	0.8100	పెంటేల పద్మావతి W/o. నాగేశ్వరరావు	496	495-1B	495-1A2 495-1B	494	
94	495-1A1	ఇనాం పుంజ	0.9000	0.9000	తరిగోపుల రవి S/o. రంగారావు	496	495-1B	495-1A2 495-1B	494	
95	495-1A2	ఇనాం పుంజ	0.3300	0.3300	మున్నంగి లక్ష్మిసుజాత W/o. శ్రీనివాసరెడ్డి	496	495-1B	497	495 - 1A1	
96	535-1B1	సర్కారు పుంజ	0.5000	0.5000	ఈమని వనజ W/o. హనుమంతరావు	534-2	535-1B3	535-1B2	535 - 1A	
97	535-1B2	సర్కారు పుంజ	0.4000	0.4000	కారుమూరి తులసమ్మ మరియు ఐదుగురు W/o. సత్యనారాయణరెడ్డి	534-2	535-1B4	535-1C	535-1B1 535-1B3	
98	535-1B3	సర్కారు పుంజ	0.8700	0.8700	కుర్రి వెంకట శివారెడ్డి S/o. రోశిరెడ్డి	535-1B1	535-2B	535-1B2 535-1B4	535-1A	
99	535-1B4	సర్కారు పుంజ	0.5900	0.5900	కాసు శివపార్వతి W/o శివ బ్రహ్మారెడ్డి	535-1B2	535-2B	535-1C	535-1B3	
100	535-2B	సర్కారు పుంజ	0.1900	0.1900	షేక్ జానీమియా W/o మీరా సాహెబ్	535-1B3 535-1B4	535-3B1	535-2C	535-2A	
101	535-2B	సర్కారు పుంజ	0.1900	0.1900	షేక్ మస్తాన్ వలి S/o మీరా సాహెబ్	535-1B3 535-1B4	535-3B1	535-2C	535-2A	
102	535-2B	సర్కారు పుంజ	0.8000	0.8000	షేక్ మస్తాన్ S/o నన్నే సాహెబ్	535-1B3 535-1B4	535-3B1	535-2C	535-2A	
103	535-3B1	సర్కారు పుంజ	0.1100	0.1100	కారసాల యేసురత్నం S/o మస్తాన్	535-2B	535-3B2	538-3C 538-2A	535-3A	
104	535-3B1	సర్కారు పుంజ	0.5800	0.5800	అర్వల సూర్యచంద్రరావు S/o సాంబశివరావు	535-2B	535-3B2	538-3C 538-2A	535-3A	
105	535-3B2	సర్కారు పుంజ	0.5300	0.5300	నల్లపాటి పరమేశ్వరుడు S/o వెంకటరత్నం	535-3B1	535-3B3	539-2A 539-2B	535-3A	
106	535-3B3	సర్కారు పుంజ	0.1300	0.1300	నల్లపాటి పరమేశ్వరుడు మరియు ఇతరులు S/o వెంకటరత్నం మరియు ఇతరులు	535-3B2	538-2C	540-2A 540-2B	535-3A	
107	538-2A	సర్కారు పుంజ	0.0500	0.0500	కుర్రి సుబ్బాయమ్మ W/o వెంకటేశ్వరరెడ్డి	535-3B3	538-3	538-2B	535-3B1 535-3B2	
108	538-2B	సర్కారు పుంజ	0.0600	0.0600	మెండూరి వెంకట లక్ష్మి కుమారి W/o వెంకట సత్యనారాయణ	535-3B3	538-2C	538-3	535-3B2	
109	538-2C	సర్కారు పుంజ	0.2700	0.2700	మెండూరి వెంకట లక్ష్మి కుమారి మరియు ఇతరులు W/o వెంకట సత్యనారాయణ మరియు ఇతరులు	535-3B3	538-2D 538-2E	538-3	538-1	
110	538-2D	సర్కారు పుంజ	0.1300	0.1300	కూసం సుమతి W/o శ్రీనివాసరెడ్డి	538-2C	542-2A	538-2E 538-2F	538-1	
111	538-2D	సర్కారు పుంజ	0.2800	0.2800	కారుమూరి విమలమ్మ W/o వీరరాఘవ రెడ్డి	538-2C	542-2A	538-2E 538-2F	538-1	
112	538-2D	సర్కారు పుంజ	1.5600	1.5600	కారుమూరి వెంకటరత్నమ్మ W/o రాఘవరెడ్డి	538-2C	542-2A	538-2E 538-2F	538-1	
113	538 - 2E	సర్కారు పుంజ	0.6000	0.6000	వజ్రాల శివ రామకోటిరెడ్డి S/o సాంబిరెడ్డి	538-2C	538-2F	538-3	538-2D	
114	538-2F	సర్కారు పుంజ	0.3300	0.3300	వణుకూరి వెంకటరెడ్డి S/o రామిరెడ్డి	538-2E	538-2H	538-2G	538-2D	
115	538-2F	సర్కారు పుంజ	0.3500	0.3500	కారుమూరి కోటిరెడ్డి S/o రామిరెడ్డి	538-2E	538-2H	538-2G	538-2D	

మిగతా 10వ పేజీలో...

గాల్లో గజగజ

టేకాఫ్ అయిన కాసేపటికే విమానానికి పెద్ద రంధ్రం

- ఐదు కిలోమీటర్ల ఎత్తులో ఉండగా ప్రమాదం
- ఉన్నట్టుండి ఊడి పడిపోయిన కిటికీ భాగం
- పెను గాలుల తాకిడికి ఊగిపోయిన విమానం
- 174 మంది ప్రయాణికులకు గాల్లో ప్రత్యక్ష నరకం
- అరగంట తర్వాత సురక్షితంగా ల్యాండింగ్
- అమెరికాలోని ఓరెగాన్‌లో గగుర్పొడిచే ఘటన

అది అమెరికాలో ఓరెగాన్‌లోని పోర్ట్ లాండ్ విమానాశ్రయం. శుక్రవారం సాయంత్రం 4.52 గంటలు. అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన అత్యాధునిక బోయింగ్ 737 మాక్స్ 9 విమానం 174 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో కాలిఫోర్నియాలోని ఒంటారియో బయల్దేరింది. టేకాఫ్ తీసుకుని, చూస్తుండగానే వేగం పుంజుకుని దాదాపు 5 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లింది. బయల్దేరిన ఆరు నిమిషాలకే విమానం రెక్క వెనక ప్రయాణికుల వరుసను ఆనుకుని ఉన్న కిటికీతో పాటు కొంత భాగం ఉన్నట్టుండి ఊడి గాల్లో కలిసిపోయింది. ఒక ఫ్రిజ్‌ను మించిన పరిమాణంలో పెద్ద రంధ్రం పడింది. దాంతో విపరీతమైన వేగంతో పెను గాలులు లోనికి దూసుకొచ్చాయి. వాటి దెబ్బకు విమానం పిచ్చి పట్టినట్టు అటూ ఇటూ ఊగిపోవడం మొదలుపెట్టింది. లోపల వాయు పీడనం పూర్తిగా తగ్గిపోవడంతో ప్రయాణికులంతా ప్రాణ భయంతో వణికిపోయారు. రంధ్రంలోంచి దూసుకొస్తున్న పెను గాలుల వేగానికి ఆ వరుసలోని సీట్లోనే కూర్చున్న ఒక చిన్నారి చిగురుటాకులా వణికిపోయాడు. గాలి విసురుకు అతని షర్టు ఒంటి నుంచి విడివడి అమాంతంగా బయటికి దూసుకెళ్లింది. దాంతో పాటే బాబు కూడా గాల్లోకి లేవడంతో తల్లి పెను కేకలు వేసింది. బలమంతా ఉపయోగించి అతన్ని గట్టిగా కౌగిలించుకుని ఆపింది! ఇంకో ప్రయాణికుని చేతిలోని సెల్ ఫోన్ గాలి విసురుకు శరవేగంగా విమానంలోంచి బయటికి దూసుకెళ్లింది. దాంతో విమానమంతటా హాహాకారాలు చెలరేగాయి. ప్రాణభయంతో ప్రయాణికులు ఆర్తనాదాలు చేశారు. సీట్ బెల్టులు పెట్టుకుని సీట్లను గట్టిగా కరుచుకున్నారు. అందరి ప్రాణాలూ అక్షరాలా గాల్లో వేలాడాయి. 10 నిమిషాలకు పైగా నరకం చూసిన అనంతరం విమానాన్ని పైలట్ కల్లోలం మధ్యే అతి కష్టంగా వెనక్కు మళ్లించింది. నిబ్బరంగా కిందికి దించి సాయంత్రం 5.27కు తిరిగి పోర్ట్‌లాండ్ విమానాశ్రయంలోనే సురక్షితంగా లాండ్ చేసింది. దాంతో బతుకు జీవుడా అంటూ అంతా ఊపిరి పీల్చుకున్నారు. అచ్చం హాలీవుడ్ సినిమాను తలపించిన ఈ ప్రమాదం బారి నుంచి కొద్దిపాటి గాయాలు మినహా అంతా సురక్షితంగా బయట పడ్డారు.


నరకం అంచులకు వెళ్లొచ్చాం...

ప్రమాదం జరిగిన తీరును వివరిస్తూ ప్రయాణికుల్లో పలువురు భయోద్వేగాలకు లోనయ్యారు. ''విమానం వెనక వైపు నుంచి పెద్ద శబ్దం విన్పించింది. ఏమిటా తిరిగి చూసేలోపే పెను గాలులు విమానమంతటినీ ఈడ్చి కొట్టడం మొదలైంది'' అని ఎవాన్ స్మిత్ చెప్పాడు. ''నేను పక్క వరుసలో కూర్చుని ఉన్నాను. చూస్తుండగానే నా కళ్లముందే అటు వైపున్న కిటికీతో పాటు దాని చుట్టుపక్కల భాగమంతా ఎవరో బయటి నుంచి లాగేసినట్టుగా ఊడి కొట్టుకుపోయింది. ఆ కిటికీ సీట్లో ఎవరూ లేరు కాబట్టి సరిపోయింది'' అంటూ జెస్సికా అనే ప్రయాణికురాలు చెప్పుకొచ్చింది. అక్షరాలా నరకం అంచుల దాకా వెళ్లి అదృష్టం కొద్దీ సురక్షితంగా బయట పడ్డామంటూ వణికిపోయింది. ''ఎమర్జెన్సీలో చిక్కుకున్నాం. గాలి పీడనం పూర్తిగా తగ్గిపోయింది. మేం తక్షణం ల్యాండవ్వాలి'' అని గ్రౌండ్ కంట్రోల్‌ను పైలట్ రిక్వెస్ట్ చేస్తున్న ఆడియో క్లిప్ వైరల్‌గా మారింది.


ఆ విమానాల నిలిపివేత...

ప్రయాణికులకు ఎదురైన భయానక అనుభవాన్ని తలచుకుంటేనే గుండె తరుక్కుపోతోందని అలస్కా ఎయిర్‌లైన్స్ సీఈఓ బెన్ మినికుచి తీవ్ర విచారం వెలిబుచ్చారు. ప్రమాదం నేపథ్యంలో పూర్తిస్థాయి తనిఖీలు, భద్రతా పరీక్షలు జరిగేదాకా తమ వద్ద ఉన్న మొత్తం 65 బోయింగ్ 737 మాక్స్ 9 రకం విమానాలనూ పక్కన పెడుతున్నట్టు ప్రకటించారు. తనిఖీలకు పూర్తిగా సహకరిస్తామని బోయింగ్ సంస్థ ప్రకటించింది. ఈ ఉదంతంపై నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ విచారణ జరుపుతోంది.

– పోర్ట్‌ల్యాండ్ (అమెరికా)



విమానం లోపల సీటు పక్క నుంచి కనిపిస్తున్న రంధ్రం



విమానం విండో ప్యానెల్ ఊడిపోవడంతో ఏర్పడిన భారీ రంధ్రం

తొలిసారి కాదు..

బోయింగ్ 737 మాక్స్ రకం విమానాలు ప్రమాదాల బారిన పడటం ఇది తొలిసారేమీ కాదు. 2018, 2019ల్లో ఈ రకానికి చెందిన రెండు విమానాలు కూలిపోయి వాటిలో ఉన్నవారంతా దుర్మరణం పాలయ్యారు. దాంతో ప్రపంచమంతటా ఈ విమానాల వాడకాన్ని ఏడాదిన్నర పాటు నిలిపేశారు. కానీ వాటితో పోలిస్తే తాజా ప్రమాదం చాలా భిన్నమైనదని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 1,300కు పైగా బోయింగ్ 737 మాక్స్ రకం విమానాలు వాడకంలో ఉన్నాయి. వీటిలో మాక్స్ 9 అత్యాధునిక విమానాలు. భారత్‌లోనూ ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు 40కి పైగా బోయింగ్ 737 మాక్స్ 8 రకం విమానాలను దేశీయ రూట్లలో నడుపుతున్నాయి. అమెరికా విమాన ప్రమాదం నేపథ్యంలో వాటన్నింట్లనూ తక్షణం క్షుణ్నంగా భద్రతా తనిఖీలు నిర్వహించాలని డీజీసీఏ ఆదేశించింది.

అయిదేళ్ల చిన్నారికి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ

- మెలకువ స్థితిలో ఉండగానే విజయవంతంగా పూర్తి
- ప్రపంచంలోనే మొదటిసారిగా ఢిల్లీ ఎయిమ్స్ వైద్యుల ఘనత

న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్య నిపుణులు అరుదైన ఘనత సాధించారు. బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న అయిదేళ్ల బాలికకు విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేశారు. అయిదేళ్ల చిన్నారి మెలకువ స్థితిలో ఉండగానే ఇలా ఆపరేషన్ చేయడం ప్రపంచంలోనే మొట్టమొదటిసారని చెప్పారు. ఒకటో తరగతి చదువుకునే అక్షిత అనే అయిదేళ్ల చిన్నారి మూర్ఛలతో బాధపడుతోంది. పరిశీలించిన ఎయిమ్స్ వైద్యులు ఆమెకు ఎంఆర్ఐ స్కాన్ చేయించి మెదడులో మాట/భాషను నియంత్రించే చోట కణితి(ట్యూమర్) ఉన్నట్లు గుర్తించారు. ఈ నెల 4న న్యూరో సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ గుప్తా సారథ్యంలోని న్యూరోసర్జన్ల బృందం శస్త్రచికిత్సకు ఉపక్రమించింది. చిన్నారి మెలకువ స్థితిలోనే ఉంచింది. దీనిద్వారా కణితిలను పూర్తిగా తొలగించేందుకు, నరాల సంబంధిత లోపాలను తగ్గించడానికి తోడ్పడుతుందని డాక్టర్ గుప్తా చెప్పారు. నొప్పి కూడా కనీస స్థాయిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. చిన్నారికి ప్రత్యేక నిపుణులు మత్తు మందు ఇవ్వడం సహా సర్జరీకి ప్రక్రియకు దాదాపు 3 గంటలు పట్టింది. సర్జరీ సమయంలో తాము చూపిన ప్రధాని మోదీ ఫొటోను చిన్నారి గుర్తు పట్టిందన్నారు. శస్త్రచికిత్స ఆసాంతం పూర్తయ్యేదాకా అక్షిత మెలకువ స్థితిలోనే ఉందన్నారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటోందని, సోమవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేస్తామని డాక్టర్ దీపక్ గుప్తా చెప్పారు. మెలకువగా ఉన్న పరిస్థితుల్లో బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ చేయించుకున్న ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలిగా అక్షిత పేరు ఉంటుందని డాక్టర్ గుప్తా తెలిపారు.



భారత్ జోడో న్యాయ్ యాత్ర లోగో విడుదల చేస్తున్న ఖర్గే, కేసీ వేణుగోపాల్

ప్రజాన్యాయం కోసం..

- రాహుల్ యాత్రపై ఖర్గే వ్యాఖ్య
- యాత్ర లోగో విడుదల

సాక్షి, న్యూఢిల్లీ: పార్లమెంట్ వేదికగా ప్రజా సమస్యలను ఎత్తిచూపకుండా ప్రభుత్వం అడ్డుకున్నందుకే ఆ సమస్యలను ప్రజాక్షేత్రంలో ఎలుగెత్తి చాటేందుకు భారత్ జోడో న్యాయ్ యాత్రను మొదలుపెట్టామని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. భారత రాజ్యాంగ పీఠికలో మూల స్తంభాలైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని పునస్థాపన చేసే దిశగా దేశ ప్రజలకు న్యాయం జరిగేలా భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. యాత్ర దేశంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలపై దృష్టి సారిస్తుందని వెల్లడించారు. శనివారం ఆయన ఇక్కడి ఏఐసీసీ కార్యాలయంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర లోగో, న్యాయ్ కా హక్ మిల్నే తక్(న్యాయంగా హక్కు దక్కేదాకా)' అనే ట్యాగ్‌లైన్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.

మహాపురుషుడికి టైమ్ లేదా?

బీచ్‌లలో, నిర్మాణంలో ఉన్న ఆలయాల వద్ద ఫొటో షూట్‌లకు చాలా సమయం వెచ్చిస్తున్న మహాపురుషుడు మోదీకి ఘర్షణలకు నిలయమైన మణిపూర్‌లో పర్యటించడానికి సమయం లేదా అని ఖర్గే ప్రశ్నించారు. ఎంతటి అవినీతిపరులైనా బీజేపీలో చేరితే క్లీన్ చిట్ పొంది స్వచ్ఛమైన నేతలవుతారంటూ ఎద్దేవా చేశారు. రాజ్యాంగంపై ప్రధానికి నమ్మకం లేదని, ఆర్‌ఎస్‌ఎస్ భావజాలమైన 'నాగ్‌పూర్' రాజ్యాంగాన్నే పాటిస్తారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి కన్వీనర్ తదితర పదవులపై 15 రోజుల్లో నిర్ణయం తీసుకుంటామన్నారు.

లగ్రాంజ్ పాయింట్‌లోకి ఆదిత్య

ప్రశంసలు కురిపించిన రాష్ట్రపతి, ప్రధాని

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): సూర్యునిపై సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్ తదితర విషయాలను అధ్యయనం చేసేందుకు ఇస్రో గత ఏడాది ప్రయోగించిన సోలార్ అబ్జర్వేటరీ వ్యోమనౌక ఆదిత్య ఎల్1 ఎట్టకేలకు తన తుది కక్ష్యలోకి చేరుకుంది. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు వ్యోమనౌక తన గమ్యస్థానాన్ని చేరుకోవడంతో ఇస్రో తన అంతరిక్ష ప్రయోగాల్లో మరో మైలురాయిని దాటింది. భూమి నుంచి సూర్యునివైపుగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని కక్ష్య(ఎల్1 పాయింట్)లోకి శనివారం ఆదిత్య వ్యోమనౌక చేరుకుందని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. గ్రహణాల వంటి సందర్భాల్లోనూ ఎలాంటి అడ్డులేకుండా నిరంతరంగా సూర్యుడిని చూసేలా అనువైన ఎల్1 పాయింట్‌లో ఉంటూ ఆదిత్య ఎల్1 అధ్యయనం చేయనుంది. చంద్రుడి ఉపరితలంపై చంద్రయాన్–3 సాఫ్ట్‌ల్యాండింగ్ విజయవంతమైన కొద్దినెలలకే సూర్యుడి సంబంధ ప్రయోగంలోనూ భారత్ ఘన విజయం సాధించడం విశేషం. భూమికి సూర్యునికి మధ్య దూరం 15 కోట్ల కిలోమీటర్లుకాగా అందులో ఒక శాతం అంటే 15 లక్షల కిలోమీటర్ల దూరాన్ని లగ్రాంజ్ పాయింట్(ఎల్1)గా గణిస్తున్నారు. ఈ పాయింట్ ఉన్న హాలో కక్ష్యలో వ్యోమనౌక ఉంటే సూర్యగ్రహణం వంటి సందర్భాల్లోనూ నిరంతరంగా శూన్యంలో అంతరిక్ష వాతావరణంలో సూర్య సంబంధ శోధన చేసే సువర్ణావకాశం చిక్కుతుంది.

మూన్‌వాక్ నుంచి సన్‌డ్యాన్స్ దాకా..

'' భారత్ మరో మైలురాయిని చేరుకుంది. భారత తొలి సోలార్ అబ్జర్వేటరీ తన కక్ష్యను చేరుకుంది. సంక్లిష్టమైన అంతరిక్ష ప్రయోగాలను సఫలం చేస్తూ మన శాస్త్రవేత్తలు అంకితభావానికి ఈ సంఘటనే చక్కని తార్కాణం. వీరి అసాధారణ ప్రతిభకు దేశం గర్విస్తోంది. మానవాళి సంక్షేమం కోసం నూతన శాస్త్రీయ పరిశోధనలు ఇకమీదటా ఇలాగే కొనసాగాలి'' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ట్వీట్ చేశారు. ''ఇస్రో మరో ఘనత సాధించింది. ఈ మిషన్‌తో యావత్ మానవాళికి ఎంతో మేలు చేకూరుతుంది. ఈ మిషన్‌తో సూర్యుడు–భూమి మధ్య మనకున్న జ్ఞానాన్ని మరింత పెంచుతుంది. గొప్ప విజయం సాధించిన భారత శాస్త్రవేత్తలకు నా అభినందనలు'' అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇస్రో శాస్త్రవేత్తలను ప్రశంసించారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ మంత్రి జితేంద్ర సింగ్ సైతం ఆనందం వ్యక్తంచేశారు. ''మూన్ వాక్ నుంచి సన్ డ్యాన్స్ వరకు..!. భారత్‌కు ఎంతటి ఉజ్వల సంవత్సరమిది'' అని ట్వీట్‌చేశారు. '' అంతరిక్షంలోనూ భారత జైత్రయాత్ర కొనసాగుతోంది' అని హోం మంత్రి అమిత్ షా ట్వీట్‌చేశారు.



- గత ఏడాది సెప్టెంబర్ రెండో తేదీన ఆదిత్యను మోస్తూ పీఎస్ఎల్‌వీ–సీ57 రాకెట్ శ్రీహరికోట ప్రయోగ కేంద్రం నుంచి నింగిలోకి దూసుకెళ్లింది.
- దాదాపు 63 నిమిషాల తర్వాత 235/19,500 కిలోమీటర్ల కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. తర్వాత దాని కక్ష్యలను ఇస్రో పలుమార్లు మార్చుతూ చివరకు శనివారం తుదికక్ష్యలోకి చేర్చింది.
- దీని బరువు దాదాపు 1500 కేజీలు. విజిబుల్ ఎమిషన్ లైన్ కొరోనాగ్రాఫ్, సోలార్ అల్ట్రావాయిలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్, ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్, ప్లాస్మా అనలైజర్ ప్యాకేజ్ ఫర్ ఆదిత్య, సోలార్ లో ఎనర్జీ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, హైఎనర్జీ ఎల్–1 ఆర్బిటింగ్ ఎక్స్‌రే స్పెక్ట్రోమీటర్, మ్యాగ్నెటోమీటర్ అనే పేలోడ్‌లను ఈ ఉపగ్రహంలో అమర్చారు.

జైల్లోనే చావాలనుంది!

వ్యాధులు బాధిస్తున్నాయి: 'జెట్ ఎయిర్‌వేస్' గోయల్ ఆవేదన

నా భార్యను క్యాన్సర్ తినేస్తోంది • ఆమెను మిస్సవుతున్నా
బతుకుపై ఆశలు అడుగంటాయి • కోర్టు హాల్లో భావోద్వేగం



ముంబై: ''నాలో బతకాలన్న ఆశలన్నీ పూర్తిగా అడుగంటాయి. క్యాన్సర్ ముదిరి నా భార్య అనిత మంచాన పడింది. ఆమెను ఎంతగానో మిస్సవుతున్నా. నా ఒక్కగానొక్క కూతురుకూ ఒంట్లో బాగుండటం లేదు. నా ఆరోగ్యం కూడా పూర్తిగా దిగజారింది. మోకాళ్ల మొదలుకుని మూత్ర సంబంధిత వ్యాధుల దాకా తీవ్రంగా వేధిస్తున్నాయి. ఒళ్లంతా స్వాధీనం తప్పి వణుకుతోంది. నొప్పుల బాధను తట్టుకోలేకపోతున్నా. ఇలాంటి పరిస్థితుల్లో దైన్యంగా బతుకీడ్చడం కంటే జైల్లోనే చనిపోతే బాగుండనిపిస్తోంది'' అంటూ జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయల్ (74) భావోద్వేగానికి లోనయ్యారు. రూ.538 కోట్ల బ్యాంకు ఫ్రాడ్ కేసులో నిందితుడైన ఆయనను ఈడీ గత సెప్టెంబర్ 1న అరెస్టు చేసింది. నాటి నుంచీ జైల్లో ఉన్న ఆయన శనివారం ముంబై ప్రత్యేక కోర్టులో విచారణకు హాజరయ్యారు. కాసేపు వ్యక్తిగతంగా విచారించాలని కోరగా జడ్జి అనుమతించారు. ఈ సందర్భంగా చేతులు జోడించి తన దైన్యం గురించి చెప్పుకుంటూ కంటతడి పెట్టారు. మాట్లాడుతున్నంత సేపూ గోయల్ వణకుతూనే ఉన్నారని జడ్జి తెలిపారు. ఆయన గత డిసెంబర్‌లో బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.



ద్వారకాధీశ్ ఆలయంలో పూజలు చేస్తున్న జస్టిస్ డీవై చంద్రచూడ్ దంపతులు

టెక్నాలజీతో న్యాయం మరింత చేరువ: సీజేఐ

రాజ్‌కోట్: ఆధునిక సాంకేతికత సాయంతో న్యాయాన్ని అందరికీ ప్రజాస్వామ్యయుతంగా చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్టు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ వెల్లడించారు. శనివారం గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో నూతన జిల్లా కోర్టు భవనాన్ని ఆయన ప్రారంభించారు. కృత్రిమ మేధతో పని చేసే టెక్స్ టు స్పీచ్ 'కాల్–ఔట్' సిస్టమ్‌ను, ఈ–ఫైలింగ్ 3.0 ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించారు. జిల్లా కోర్టుల ఆవశ్యకతను ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. న్యాయం కోసం ముందుగా అక్కడికే వస్తారని గుర్తు చేశారు. పౌరుల హక్కుల సాధనకు జిల్లా కోర్టులే పునాదిరాళ్లన్నారు. ''ద్వారకలోని సోమ్‌నాథ్ ఆలయం, పూరీలోని జగన్నాథాలయంపై ఉండే ధ్వజం న్యాయవాదులు, న్యాయమూర్తులు, పౌరులందరినీ కలిపి ఉంచే మానవత్వానికి ప్రతీక. అలాంటి మానవత్వానికి రాజ్యాంగమే రక్ష'' అని సీజేఐ వ్యాఖ్యానించారు.

బంగ్లాదేశ్‌లో నేడు ఎన్నికలు

ప్రధాని హసీనా నాలుగోసారి ఎన్నికయ్యేందుకు అవకాశం

ఢాకా: పొరుగు దేశం బంగ్లాదేశ్ నేడు జరిగే సాధారణ ఎన్నికలకు సిద్ధమైంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఎన్‌పీ ఎన్నికలను బహిష్కరించాలంటూ 48 గంటల దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న 300 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. 436 మంది స్వతంత్రులు సహా 27 రాజకీయ పార్టీలకు చెందిన 1,500 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. సుమారు 11.96 కోట్ల మంది ఓటర్లు 42 వేల పోలింగ్ స్టేషన్లలో ఓటు వేయనున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సాగుతుంది. భారత్‌కు చెందిన ముగ్గురు సహా వంద మందికి పైగా విదేశీ పరిశీలకులు పోలింగ్ నిర్వహణ తీరును పరిశీలిస్తారు. ఈ నెల 8వ తేదీన ఫలితాలు వెల్లడవుతాయని భావిస్తున్నారు. అవామీ లీగ్ చీఫ్ అయిన ప్రధాన మంత్రి షేక్ హసీనా వరుసగా నాలుగోసారి అధికారంలోకి వచ్చే అవకాశాలున్నాయని పరిశీలకులు అంటున్నారు. మాజీ ప్రధాని, ప్రధాన ప్రతిపక్ష నేత ఖలీదా జియా అవినీతి ఆరోపణలపై జైలులో ఉన్నారు. ఆ పార్టీ ఈ ఆదివారం జరిగే ఎన్నికలను బహిష్కరించాలంటూ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శనివారం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. బీఎన్‌పీ కార్యకర్తలు నాలుగు పోలింగ్ బూత్‌లపై బాంబు దాడులకు పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి ఢాకాలో రైలుకు దుండగులు నిప్పుపెట్టడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు.

అమెరికా రక్షణ మంత్రికి అనారోగ్యం

వాషింగ్టన్: అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్(70) అనారోగ్యంతో గత సోమవారం నుంచి విధులకు దూరంగా ఉన్నట్లు సమాచారం. ఆయన వాల్టర్ రీడ్ నేషనల్ మిలటరీ మెడికల్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నట్లు పెంటగాన్ తెలిపింది. స్వల్ప శస్త్ర చికిత్స చేయించుకున్న అనంతరం సమస్యలు తలెత్తడంతో సోమవారం ఆయన్ను మెడికల్ సెంటర్‌లో చేర్పించినట్లు పెంటగాన్ ప్రతినిధి ఎయిర్ ఫోర్స్ మేజర్ జనరల్ ప్యాట్ రైడర్ శుక్రవారం(స్థానిక కాలమానం ప్రకారం) చెప్పారు. ఆయన కోలుకుంటున్నారని, ఈ రోజే ఆయన విధుల్లో చేరే అవకాశాలున్నాయని తెలిపారు. వ్యక్తిగత గోప్యత, వైద్యపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి ఆస్టిన్ ఆస్పత్రిలో చేరిన విషయాన్ని బయటకు వెల్లడించలేదని తెలిపారు. అవసరమైన పక్షంలో సహాయ మంత్రి కాథ్లీన్ హిక్స్ ఆయన స్థానంలో బాధ్యతలు కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు.

నడుస్తున్న రైలులో చలి మంట

అలీగఢ్: చలి తీవ్రతను తాళలేక కొందరు ప్రయాణికులు నడుస్తున్న రైలు బోగీలోనే చలి మంట వేశారు. గేట్ మ్యాన్ అప్రమత్తం చేయడంతో భద్రతా సిబ్బంది రైలును ఆపి, మంటలను ఆర్పి వేశారు. ఈ ఘటన అస్సాం నుంచి న్యూఢిల్లీ వైపు వస్తున్న సంపర్క్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ నెల 3వ తేదీ రాత్రి చోటుచేసుకుంది. రైలు బర్హాన్ రైల్వే స్టేషన్ దాటున్న సమయంలో గేట్‌మ్యాన్ ఓ బోగీ నుంచి మంటలు, పొగ వస్తున్నట్లు గమనించి, పై అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులు ఆ రైలును తర్వాతి చమ్రౌలా స్టేషన్‌లో ఆపు చేయించారు. జనరల్ బోగీలో పిడకలతో మంట వేసుకుని, చలి కాగుతున్న 16 మందిని గుర్తించారు. వెంటనే మంటలను ఆర్పి వేసి, పెను ప్రమాదాన్ని నివారించారు. రైలు అలీగఢ్ స్టేషన్‌లో ఆగిన సమయంలో ఆ 16 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఫరీదాబాద్‌కు చెందిన చందన్, దేవేంద్రలపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. తీవ్రంగా ఉన్న చలిని తట్టుకోలేకనే చలిమంట వేసినట్లు వారు తెలిపారు. మిగతా 14 మంది సహ ప్రయాణికులను హెచ్చరించి వదిలేశారు.

కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్న ఎమ్మెల్యే

పుణె: మహారాష్ట్రకు చెందిన బీజేపీ శాసనసభ్యుడు సునిల్ కాంబ్లే విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్నారు. శుక్రవారం పుణె కంటోన్మెంట్‌లోని ససూన్ జనరల్ ఆస్పత్రిలో ఓ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, ఎమ్మెల్యే సునిల్ కాంబ్లే హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం మెట్లు దిగి వస్తున్న ఎమ్మెల్యే కాంబ్లేకి కానిస్టేబుల్ ఎదురయ్యారు. దీంతో, ఎమ్మెల్యే ఆగ్రహంతో కానిస్టేబుల్ చెంప చెల్లుమనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. శనివారం బాధిత కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యేపై ఐపీసీ సెక్షన్ 353 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎమ్మెల్యే కాంబ్లే ఘటనపై స్పందిస్తూ.. నేను ఎవరిపైనా దాడి చేయలేదు. మెట్లుదిగి వస్తుండగా అడ్డుగా వచ్చిన ఒక వ్యక్తిని పక్కకు తోసేసి, ముందుకు వెళ్లానంతే'అని చెప్పారు.

ఇజ్రాయెల్‌పైకి హెజ్బొల్లా రాకెట్లు

బీరుట్: లెబనాన్‌లోని హెజ్బొల్లా మిలిటెంట్లు శనివారం ఇజ్రాయెల్‌పైకి పదుల సంఖ్యలో రాకెట్లను ప్రయోగించారు. బీరుట్‌లో ఉన్న హమాస్ అగ్ర నేత సలేహ్ అరోరీని చంపినందుకు ప్రతీకారం తప్పదంటూ శుక్రవారం హెజ్బొల్లా నేత సయ్యద్ హస్సన్ నస్రల్లా ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే శనివారం 62 రాకెట్లను ఇజ్రాయెల్‌లోని మౌంట్ మెరోన్‌లో ఉన్న గగనతల నిఘా కేంద్రంపైకి ప్రయోగించినట్లు హెజ్బొల్లా తెలిపింది. ఇవి ఆ కేంద్రాన్ని నేరుగా తాకాయని పేర్కొంది. మెరోన్ వైపు 40 రాకెట్లు దూసుకొచ్చినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. అయితే, నష్టం గురించి ప్రస్తావించలేదు. ఇలా ఉండగా, 24 గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ ఆర్మీ గాజాపై జరిపిన దాడుల్లో 122 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక ఆరోగ్య శాఖ తెలిపింది. దీంతో, ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు చనిపోయిన వారి సంఖ్య 22,722కు చేరుకుందని పేర్కొంది. మృతుల్లో మూడింట రెండొంతుల మంది చిన్నారులు, మహిళలేనని వెల్లడించింది. మరో 58,166 మంది క్షతగాత్రులుగా మిగిలారని పేర్కొంది.

టీఎంసీ నేత కోసం లుకౌట్ నోటీస్

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌కు చెందిన టీఎంసీ నేత షాజహాన్ షేక్ ఆచూకీ కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)శనివారం లుకౌట్ నోటీస్ జారీ చేసింది. రేషన్ పంపిణీ కుంభకోణానికి సంబంధించి దర్యాప్తులో భాగంగా శుక్రవారం ఉత్తర 24 పరగణాల జిల్లా సందేశ్‌ఖలిలో షాజహాన్ షేక్ ఇంట్లో సోదాలు జరుపుతున్న ఈడీ బృందంపై అతడి అనుచరులు దాడికి దిగిన విషయం తెలిసిందే. ఘటనలో ముగ్గురు అధికారులు గాయపడ్డారు. పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. అప్పటి నుంచి జాడ తెలియకుండా పోయిన షాజహాన్ షేక్ బహుశా దేశం విడిచి వెళ్లి ఉంటాడని భావిస్తున్నారు. అతడి గురించి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విమానాశ్రయాలకు సమాచారం ఇచ్చినట్లు ఈడీ అధికారి ఒకరు పీటీఐకి చెప్పారు.

జమిలి ఎన్నికలపై సూచనలివ్వండి

ప్రజలను కోరిన కోవింద్ కమిటీ

న్యూఢిల్లీ: దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూచనలివ్వాలంటూ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' కమిటీ ప్రజలను కోరింది. దేశంలో లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరపడానికి చట్ట పరమైన పరిపాలనా ఫ్రేమ్‌వర్క్‌లో చేపట్టాల్సిన మార్పులను తెలపాలని పిలుపునిచ్చింది. జనవరి 15వ తేదీలోగా అందిన సూచనలను పరిశీలనకు పరిగణిస్తామని ఒక నోటీసులో తెలిపింది. సూచనలను onoe.gov.in వెబ్‌సైట్‌లో పోస్టు చేయాలని సూచించింది. లేదా sc&hlc@gov.inకి మెయిల్ చేయవచ్చని వివరించింది. ఈ నోటీసును ఆరు జాతీయ పార్టీలకు, 33 రాష్ట్ర పార్టీలు, ఏడు గుర్తింపు పొందని రిజిస్టర్డ్ పార్టీలకు పంపినట్లు తెలిపింది. ఇదే అంశంపై లా కమిషన్ అభిప్రాయాలు కూడా తెలుసుకుంటామంది.

హిందూ కార్యకర్త పూజారికి బెయిల్

హుబ్బళ్లి: మూడు దశాబ్దాల క్రితం నాటి రామాలయ ఉద్యమ కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న హిందూ కార్యకర్త శ్రీకాంత్ పూజారి శనివారం బెయిల్‌పై విడుదలయ్యాడు. పెండింగ్ కేసులను పరిష్కరిస్తున్న క్రమంలో 2023 డిసెంబర్‌లో పూజారి కేసు బయటకు వచ్చింది. 1992లో రామాలయం ఉద్యమంలో పాలు పంచుకున్న అతడిపై అక్రమ మద్యం విక్రయం తదితర 16 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. రెండు పోలీస్ స్టేషన్లలో అతడిపై రౌడీషీట్ కూడా ఉంది. పోలీసులు తనను మార్కెట్‌కు వెళదామంటూ తీసుకొచ్చి, కటకటాల వెనుక పడేసినట్లు పూజారి ఆరోపించాడు. తనపై ఎటువంటి కేసులు లేవన్నాడు. బెయిల్‌పై తన విడుదలకు సహకరించిన హిందూ సంస్థలకు రుణపడి ఉంటానని అన్నాడు. రామాలయం కోసం పోరాడిన తను తిరిగి అయోధ్యకే వెళతానని చెప్పాడు.

బిల్కిస్ బానో కేసు.. రేపు సుప్రీం తీర్పు

న్యూఢిల్లీ: 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలోని ఏడుగురి దారుణహత్య ఘటనల్లో దోషులకు శిక్ష తగ్గింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు సోమవారం వెలువరించనుంది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం పిటిషన్లపై 11 రోజులపాటు వాదనలను వింది. తీర్పును రిజర్వులో ఉంచుతున్నట్లు గత ఏడాది అక్టోబర్ 12న ప్రకటించింది. అక్టోబర్ 16వ తేదీ కల్లా శిక్ష తగ్గింపు నిర్ణయానికి సంబంధించిన ఫైళ్లను తమ ముందు ఉంచాలని కేంద్రం, గుజరాత్ ప్రభుత్వాలను ఆదేశించింది. బిల్కిస్ బానో కేసులో మొత్తం 11 మంది దోషులకు శిక్షను తగ్గించి, 2022 ఆగస్టు 15న గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.

కోవిడ్ కొత్త కేసులు 774



న్యూఢిల్లీ: దేశంలో 24 గంటల వ్యవధిలో కొత్తగా 774 కోవిడ్ కేసులు నమోదైనట్లు కేంద్రం తెలిపింది. అదే సమయంలో, యాక్టివ్ కేసుల సంఖ్య 4,187గా ఉందని తెలిపింది. ఒక్క రోజు వ్యవధిలో తమిళనాడు, గుజరాత్‌లలో ఒక్కరేసి చొప్పున బాధితులు చనిపోయారని పేర్కొంది. శీతల వాతావరణం, కోవిడ్–19 వేరియంట్ జేఎన్.1 వ్యాప్తి కారణంగా కేసులు వేగంగా పెరుగుదల నమోదవుతోందని తెలిపింది.

సాక్షి విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 7 । జనవరి । 2024



నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి: దుర్గమ్మ సన్నిధిలో జరిగే నిత్యాన్న దానానికి బావులపాడుకు చెందిన వడ్డి త్రివేణి కుమార్ కుటుంబం వడ్డి పూజిత పేరిట శనివారం రూ.లక్ష విరాళం సమర్పించింది.



బ్యాంక్ అధికారులతో ఎంపీ భేటీ

చిలకలపూడి(మచిలీపట్నం): గోవాలో అధ్యయన కమిటీ పర్యటనలో భాగంగా బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి శనివారం బ్యాంకు అధికారులతో సమావేశమయ్యారు.



నేటితో బుక్‌ఫెస్టివల్ ముగింపు

మొగల్రాజపురం: విజయవాడ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న బుక్ ఫెస్టివల్ ఆదివారం ముగియనుంది. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఈ ఫెస్టివల్ నిర్వహిస్తోంది.

న్యూస్‌రీల్

కృష్ణా వర్సిటీ క్రికెట్ జట్టు ఎంపిక



విజయవాడ స్పోర్ట్స్: దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే కృష్ణా యూనివర్సిటీ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు ఎంపిక కమిటీ చైర్‌పర్సన్, నలంద డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.అనురాధ శనివారం తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఎంపిక పోటీల్లో క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన ఎం.సుశాంత్‌నాయుడు, ఎం.ఎ.ప్రణీత్, షేక్ ఖాజామెహిద్దీన్, ఎం.రూపేష్, పి.అనంతకార్తికేయ, వి.నరేంద్ర, జి.చంటి, టి.వరుణ్‌సాత్విక్, టి.ఎస్.భాగ్యరాజ్, వి.ఎం.చలపతినాయుడు, ఎం.హర్షవర్ధన్, ఎక్తాన్‌సింగ్, ఎం.ఆర్.వి.రత్నకుమార్, ఎ.జాషువా, కె.నాని, ఎం.శ్యామ్‌ప్రసాద్ జట్టుకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ నెల ఏడు నుంచి 16వ తేదీ వరకు చెన్నైలోని హిందుస్తాన్ యూనివర్సిటీలో జరిగే పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందని వివరించారు. జట్టు మేనేజర్‌గా ఎన్.వెంకటేశ్వరరావు వ్యవహరిస్తారని తెలిపారు.

కృష్ణా వర్సిటీ టీటీ విజేత పీబీ సిద్ధార్థ కళాశాల



విజయవాడ స్పోర్ట్స్: కృష్ణా యూనివర్సిటీ అంతర కళాశాలల టేబుల్ టెన్నిస్ పోటీల్లో పీబీ సిద్ధార్థ ఆర్ట్స్, సైన్స్ కాలేజీ సత్తా చాటింది. విజయవాడలోని సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో శనివారం జరిగిన ఈ పోటీలకు వర్సిటీ పరిధిలోని పలు కాలేజీల జట్లు ప్రాతినిధ్యం వహించాయి. సాయంత్రం జరిగిన ఫైనల్స్‌లో పీబీ సిద్ధార్థ కాలేజీ జట్టు కేబీఎన్ డిగ్రీ కాలేజీ జట్టుపై విజయం సాధించి టోర్నీ విజేతగా నిలిచింది. రన్నర్‌గా కేబీఎన్ జట్టు, మూడో స్థానంలో సిద్ధార్థ ఫార్మసీ కాలేజీ నిలిచాయి. విజేతలకు సిద్ధార్థ ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సునీత, పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.వినయ్‌శేఖర్, యూనివర్సిటీ జట్టు ఎంపిక కమిటీ సభ్యులు డి.హేమచంద్ర, షారుక్ అక్రమ్ బహుమతులు అందజేశారు.

మక్కాకు ముస్లింల పయనం



వించిపేట(విజయవాడపశ్చిమ): నగరంలోని మొహమ్మదీయ హజ్ ఉమ్రా సర్వీసెస్ ఆధ్వర్యంలో వంద మంది ముస్లింలు శనివారం మక్కా యాత్రకు బయలుదేరారు. ముందుగా పంజా సెంటర్‌లో మస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ మేయర్ మల్లికాబేగం జెండా ఊపి యాత్రికులు వెళ్లే బస్సులను ప్రారంభించారు. మత పెద్దలు మాట్లాడుతూ.. ఇస్లాం ఐదు సూత్రాలలో మక్కా యాత్ర ఒకటని అన్నారు. ఏటా మక్కా యాత్రలను నిర్వహిస్తున్న మొహమ్మదీయ హజ్ ఉమ్రా సర్వీసెస్ సంస్థ అందించే సేవలను కొనియాడారు. యాత్రికులు అందరు మక్కా యాత్రను విజయవంతంగా పూర్తి చేసి అల్లాహ్ అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు.

73.47 శాతం మందికి వైఎస్సార్ పింఛన్ కానుక

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో వైఎస్సార్ పింఛన్ కానుక 73.47 శాతం మంది లబ్ధిదారులకు అందింది. జిల్లాలో మొత్తం 2,38,838 మంది లబ్ధిదారులు ఉన్నారు. శనివారం సాయంత్రానికి 1,75,476 మందికి పెన్షన్ పంపిణీ చేశారు. జిల్లాలో అత్యధికంగా వత్సవాయి మండలంలో 98.6 శాతం, పెనుగంచిప్రోలు మండలంలో 98.13 శాతం, జగ్గయ్యపేట మండలంలో 97.73 శాతం, తిరువూరు (అర్బన్)లో 96.78 శాతం, నందిగామ అర్బన్‌లో 96.44 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేశారు.

కొండపల్లి బొమ్మకు కొత్త రూపు

- మరింత కళాత్మకంగా కొండపల్లి బొమ్మల తయారీ
- తెల్లపొనికి చెక్క బదులు టేకు కలప వినియోగం
- సహజ సిద్ధమైన రంగులతో బొమ్మల తయారీ

ఇబ్రహీంపట్నం(మైలవరం): కొండపల్లి బొమ్మ కొత్త రూపు సంతరించుకుంది. రాజస్థాన్ నుంచి వలస వచ్చిన హస్తకళాకారుల ద్వారా ఆరు శతాబ్దాలుగా విరాజిల్లుతున్న కొండపల్లి బొమ్మల పరిశ్రమ ఆధునిక యుగంలో కొత్త అందాలు అద్దుకుంటోంది. పూర్వపు పద్ధతులకు భిన్నంగా కళాకారులు ఆధునికత జోడించి మరింత కళాత్మకంగా బొమ్మలను తయారు చేస్తున్నారు. కళాకారులకు డీఆర్డీఏ సంస్థ ఇచ్చిన శిక్షణతో బొమ్మల పరిశ్రమ మరింత ఆకర్షణీయంగా వర్ధిల్లుతోంది. ప్రకృతి వనాల నుంచి సహజ సిద్ధంగా తయారు చేసిన రంగులు బొమ్మలకు సరికొత్తందాలను అద్దాయి. ఇప్పటి వరకు కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో లభించే తెల్లపొనికి చెక్కతో తయారైన బొమ్మలను ప్రస్తుతం టేకు కలపతో రూపొందిస్తున్నారు.



పొనికి చెక్కతో చేసిన ఆవు,దూడల బొమ్మ



టేకుతో అందంగా తయారైన ఆవు,దూడల బొమ్మ



టేకుతో సహజసిద్ధంగా ఆకట్టుకునేలా ఉన్న జింకల బొమ్మలు



గతంలో తెల్లపొనికి చెక్కతో మూకీగా తయారైన జింక బొమ్మ

సహజ సిద్ధంగా రంగుల తయారీ

గతంలో బొమ్మలకు మార్కెట్‌లో లభించే కెమికల్ రంగులు అద్దేవారు. వాటి వల్ల వచ్చే అనర్థాలను గుర్తించిన డీఆర్డీఏ సంస్థ సహజ సిద్ధంగా రంగుల తయారీపై కళాకారులకు శిక్షణ ఇచ్చింది. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1.90 కోట్లలో శిక్షణ కోసం రూ.5.33 లక్షలు కేటాయించింది. సహజంగా లభించే మోదుగ చెట్టు పూలు, ఆకులు, కరక్కాయ, పసుపు, దానిమ్మ తొక్కలు, జాఫ్రా గింజలు, కాసు, మందార పూలు, సార ఆకులు, వివిధ రకాల చెట్లు వేర్లు, బెరడుతో రంగుల తయారీపై శిక్షణ ఇచ్చారు. సేకరించిన చెట్ల ఆకులు, బెరడు మొదలైన వాటిని రాగి, ఇత్తడి, మట్టి, కంచు పాత్రల్లో ఉడకబెట్టి సహజ సిద్ధంగా రంగులు తయారు చేస్తున్నారు. సహజ సిద్ధమైన రంగులతో కొండపల్లి బొమ్మలకు మరింత ప్రాచుర్యం లభించనుంది.

మరింత దృఢంగా బొమ్మలు



అంతర్జాతీయంగా ఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మలను గతం కంటే భిన్నంగా తయారు చేయాలనే ఆలోచన వచ్చింది. అడవిలో అంతరించిన తెల్లపొనికి చెట్లకు ప్రత్యామ్నాయంగా టేకు కలప వాడాను. టేకుతో చేసిన బొమ్మలు తెల్లపొనికి బొమ్మల కంటే మరింత దృఢంగా, అందంగా ఉన్నాయి. గృహ అవసరాలకు వినియోగించే టేకు కలప బొమ్మల పరిశ్రమకు పరిచయం అయితే తెల్లపొనికి చెక్క లోటును అధిగమించొచ్చు.

– కూరెళ్ల వెంకటాచారి, బొమ్మల కళాకారుడు

ప్రభుత్వ ప్రోత్సాహం భేష్




కొండపల్లి బొమ్మల పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం చాలా బాగుంది. నూతన భవన నిర్మాణం, సహజ సిద్ధంగా రంగుల తయారీలో ఇస్తున్న శిక్షణ కొండపల్లి బొమ్మలు తయారు చేసే హస్త కళాకారులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. కెమికల్ రంగులకు బదులుగా ప్రకృతి సిద్ధమైన రంగులతో రూపొందిన బొమ్మలు మరింత అందంగా కనిపిస్తున్నాయి. ఈ బొమ్మలకు వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది.

– శేషాచారి, స్ఫూర్తి బొమ్మల పరిశ్రమ సంఘం మాజీ అధ్యక్షుడు

టేకుతో శోభాయమానం

కొండపల్లి రిజర్వ్ పారెస్ట్‌లో లభించే తేలికపాటి తెల్లపొనికి చెక్కతో బొమ్మలు రాజస్థాన్ వంశీయులు, స్థానికులు తరతరాలుగా బొమ్మలు తయారు చేస్తున్నారు. అడవిలో తెల్లపొనికి చెట్లు దాదాపు అంతరించాయి. దీంతో ఇతర ప్రాంతాల నుంచి తెచ్చిన చెక్కతో బొమ్మలు తయారవుతున్నాయి. గతేడాది వైఎస్సార్ జీవిత సాఫల్య పురస్కారం గ్రహీత కూరెళ్ల వెంకటాచారి టేకు చెక్కలతో కళాత్మకంగా బొమ్మలు తయారీ ప్రారంభించారు. గతంలో మూకీగా తయారైన బొమ్మల స్థానంలో టేకుతో సహజ సిద్ధంగా దృఢంగా ఆకర్షణీయంగా తయారు చేయడం ప్రారంభించారు. మరికొందరు కళాకారులు వినియోగదారుల అభిరుచి మేరకు బొమ్మలతో పాటు పాఠశాల విద్యార్థుల కోసం తెలుగు అక్షరాలు, ఏబీసీడీలు, ఆట వస్తువులు, ఇంట్లో అవసరమైన సామగ్రి తయారీపై దృష్టి సారించారు. దీంతో బొమ్మలకు డిమాండ్ పెరిగింది. తయారు చేసిన బొమ్మలను ఆన్‌లైన్‌లో, లేపాక్షి, ఇతర ప్రైవేట్ సంస్థల ద్వారా మార్కెటింగ్ చేస్తున్నారు.



గతంలో తెల్లపొనికి చెక్కతో తయారు చేసిన జోడెద్ల బండి



టేకు చెక్కతో ఆకర్షణీయంగా ఉన్న జోడెద్ల బండి

ట్రాన్స్‌జెండర్లు ఓటర్లుగా నమోదు కావాలి



ట్రాన్స్‌జెండర్లతో కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ట్రాన్స్‌జెండర్లు అందరూ ఓటు హక్కు కోసం పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సూచించారు. ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)లో భాగంగా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ ఢిల్లీరావు శనివారం ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. స్వీప్ ద్వారా జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లను ఓటర్లుగా నమోదు చేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో వెయ్యి మందికి పైగా ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని, కేవలం 147 మందే ఓటర్లుగా నమోదయ్యారని వివరించారు. ఈ నెల 22న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో ట్రాన్స్‌జెండర్లు అందరూ ఓటర్లుగా నమోదు కావాలని కోరారు. స్వీప్ నోడల్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు వి.కామరాజు, వలంటరీ హెల్త్ సర్వీసెస్ రీజనల్ కో–ఆర్డినేటర్ బి.అపర్ణ, కృష్ణా డిస్ట్రిక్ట్ సెంటర్ కో–ఆర్డినేటర్ సీహెచ్.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ రాష్ట్ర జట్టు ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: జాతీయ జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర జట్టును ఎంపిక చేసినట్లు ఆంధ్రప్రదేశ్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి పెనుమత్స సత్యనారాయణరాజు శనివారం తెలిపారు. జట్టు మేనేజర్‌గా రుద్రారెడ్డి, కోచ్‌లుగా కీర్తివెంకటేష్, ప్రభాకర్ వ్యవహరిస్తారని తెలిపారు. ఈ నెల తొమ్మిది నుంచి 13 వరకు రాజస్థాన్‌లో జరిగే పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందని పేర్కొన్నారు. జట్టుకు ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ట్రాక్ సూట్‌ను సత్యనారాయణరాజు శనివారం బహూకరించారు.

విశ్వకారిణి.. విజయరూపిణి

- దుర్గమ్మ శరణుఘోషతో మార్మోగిన ఇంద్రకీలాద్రి
- దీక్షల విరమణకు కొనసాగుతున్న భవానీల రద్దీ
- అర్ధరాత్రి ఒంటి గంట నుంచే దుర్గమ్మ దర్శనం
- నేడు పూర్ణాహుతితో దీక్షలు పరిసమాప్తం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (దుర్గగుడి)లో జరుగుతున్న భవానీ దీక్ష విరమణ మహోత్సవాలు కొనసాగుతున్నాయి. అమ్మను దర్శించుకుని, దీక్ష విరమించేందుకు భవానీమాలధారులు భారీగా తరలి వస్తున్నారు. దుర్గమ్మ శరణుఘోషతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. ఈ ఉత్సవాలు ఆదివారంతో ముగియనున్నాయి. ఈ నెల మూడో తేదీన ప్రారంభమైన దీక్షల విరమణకు ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున భవానీలు తరలివచ్చి ఇరుముడులను సమర్పిస్తున్నారు. భవానీల రాకతో ఆలయ పరిసరాలు అరుణ వర్ణాన్ని సంతరించుకోగా, కొండపై పండుగ వాతావరణం కనిపించింది. శుక్రవారం రాత్రి పది గంటల నుంచి భవానీల రద్దీ అధికంగా కనిపించింది. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట నుంచి భవానీలను అమ్మ వారి దర్శనానికి అనుమతించారు. గిరి ప్రదక్షిణ చేసిన భవానీలు క్యూ లైన్‌లో కొండపైకి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ఇరుముడులను సమర్పించారు. శనివారం రాత్రి 11 గంటల వరకు భవానీల రద్దీ కొనసాగుతూనే ఉంది. శుక్రవారం 70 వేల మంది, శనివారం రాత్రికి 90 వేల మంది భవానీలు అమ్మవారిని దర్శించుకున్నారని అంచనా.

24 గంటలూ ఇరుముడి, ప్రసాదం కౌంటర్లు

భవానీల రద్దీ నేపథ్యంలో 24 గంటలూ ఇరుముడి పాయింట్లతో పాటు ప్రసాదం విక్రయ కౌంటర్లు పని చేశాయి. రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భవానీలను అనుమతిస్తున్నారు. భవానీలు అమ్మ దర్శనం పూర్తి చేసుకుని కొండ దిగువకు చేరుకుని ఇరుముడులు సమర్పిస్తున్నారు. అనంతరం కనకదుర్గనగర్‌కు చేరుకుని లడ్డూ ప్రసాదాలను కొనుగోలు చేస్తున్నారు. భవానీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా కోరినన్ని లడ్డూలను దేవస్థానం అందజేస్తోంది. గతంలో దీక్ష విరమణ చివరి రోజున రేషన్ ప్రకారం లడ్డూలను అందించేవారు. ఈసారి దీక్షల విరమణకు 20 లక్షల లడ్డూలు అందుబాటులో ఉండేలా దేవస్థానం ఏర్పాట్లు చేసింది. శనివారం రాత్రికి సుమారు 13.50 లక్షల లడ్డూలను విక్రయించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. ఆదివారం రద్దీకి అనుగుణంగా మరో మూడు లక్షల లడ్డూలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈఓ కె.ఎస్.రామారావు తెల్లవారుజాము నుంచే కౌంటర్లు, కేశ ఖండనశాల, క్యూలైన్లు, లడ్డూ ప్రసాదం కౌంటర్లు, హోమ గుండాల వద్ద భక్తుల రద్దీని పర్యవేక్షించారు.





ఇరుముడులు సమర్పిస్తున్న భవానీమాలధారులు (ఇన్‌సెట్) ప్రత్యేక అలంకరణలో దుర్గమ్మ

నేడు పూర్ణాహుతి

ఆదివారం ఉదయం పది గంటలకు మల్లేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలోని యాగశాలలో నిర్వహించే పూర్ణాహుతితో దీక్షల విరమణ పరిసమాప్తమవుతుంది. ఆలయ అర్చకులు నిర్వహించే పూర్ణాహుతి కార్యక్రమంలో చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈఓ రామారావు, పాలక మండలి సభ్యులు, వైదిక కమిటీ సభ్యులు పాల్గొంటారు.

గిరి ప్రదక్షిణ మార్గంలో ఆధ్యాత్మిక వాతావరణం



గిరి ప్రదక్షిణ మార్గంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. కుమ్మరిపాలెం సెంటర్ నుంచి సితార, కబేళా, పాలప్రాజెక్టు, చిట్టినగర్, బ్రాహ్మణ వీధి పరిసరాల్లో భవానీలకు పలు స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలతో పాటు పలువురు నగర వాసులు అల్పాహారం, పాలు, పండ్లు పంపిణీ చేశారు. శుక్ర, శనివారం సాయంత్రం ఏడు గంటల నుంచే భవానీల సేవలో తరిస్తున్నారు. కొంత మంది తెల్లవారుజాము ఆరు గంటల వరకు భవానీలకు పాలు, టీ పంపిణీచేశారు.

వైభవంగా తిరుపతమ్మ మండల దీక్షలు ప్రారంభం

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): ఓం శ్రీ అమ్మయే శరణం తిరుపతాంబ.. ఓం శ్రీస్వామియే శరణం గోపయ్య.. అన్న శరణుఘోషతో ఆలయం మార్మోగింది. పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మ అమ్మవారి మండల దీక్షల మాలధారణ కార్యక్రమం శనివారం వైభవంగా ప్రారంభమైంది. ముందుగా ఆలయ వేద పండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఎదుట ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఆలయ అధికారుల సమక్షంలో ఆలయ అర్చకులు మాల వేసుకుని దీక్షధారణను ప్రారంభించారు. అర్చకులు వచ్చిన భక్తులకు మాలలు వేశారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మొదటి రోజునే పెద్ద సంఖ్యలో స్వాములు మాలలు ధరించారు. మండల దీక్షల స్వీకరణకు ఈ నెల 12వ తేదీ వరకు అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. రోజూ ఉదయం ఆరు నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాలాధారణ ఉంటుందన్నారు. దీక్షాస్వాములకు ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన పాకల మాల్యాద్రి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్తలు కాకాని అలేఖ్య, బెజవాడ శ్రీనివాసరావు, ఏఈఓ తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.



ఆలయంలో తిరుపతమ్మ మాలధరిస్తున్న భక్తులు

మహాభారతం.. వ్యక్తిత్వ వికాస గ్రంథం

చాగంటి కోటేశ్వరరావు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): వ్యక్తుల జీవితాల కోణంలో అధ్యయనం చేస్తే మహాభారతాన్ని మించిన వ్యక్తిత్వ వికాస గ్రంథం మరొకటి లేదని ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. విజయవాడ పుస్తకమహోత్సవం ఆవరణలోని కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై 'నేటి భారతంలో మహాభారత ప్రస్తావనార్హత'పై ఆయన శనివారం ప్రసంగించారు. మహాభారతాన్ని చదివితే జీవితంలో మానవ విలువలు పెరుగుతాయన్నారు. మానవుల్లోని అంతరంగ సంస్కారాన్ని పరిణితి చెందించే శక్తి మన సంస్కృతికి ఉందని పేర్కొన్నారు. భారత కుటుంబ ధర్మాన్ని పాండవ సోదరుల ప్రవర్తన ద్వారా తెలుసుకోవచ్చన్నారు. వ్యక్తుల మానసిక సంఘర్షణ, తీవ్ర ఉద్వేగాలకు లోనైనప్పుడు కూడా ధర్మానికి కట్టుబడి ఉండటాన్ని గమనించవచ్చని వివరించారు. కుంతీదేవి జీవితాన్ని ఉదాహరణగా తీసుకుని వ్యక్తిగతంగా ఎన్నో ఉత్థాన పతనాలు వచ్చినా ధర్మం తప్పక జీవించడం తెలుసుకోవచ్చని సూచించారు. గాంధారి పాత్రతో ధర్మం ఎక్కడుందో అక్కడ విజయం కలుగుతుందని తెలపడం మహాభారతం విశిష్టత అని తెలిపారు. ప్రతిభ ఎంత ఉన్నా, బలహీనతలు ఉన్నప్పుడు అవి ఎంత వ్యర్థమవుతాయి అన్న విషయాలను భారతంలోని పాత్రల ద్వారా తెలియజేశారని పేర్కొన్నారు. సైంధవుని పాత్రను ఉదాహరణగా తీసుకుని వ్యక్తులు అహంకారం వారిని ఎంత నిర్వీర్యం చేస్తుందో తెలుసుకోవచ్చన్నారు. మహాభారతం అధ్యయనం చేస్తే ఆత్మపరిశీలన చేసుకునే శక్తి వ్యక్తులకు అలవడుతుందని సూచించారు. పిల్లలు మహాభారత కథలను తెలుసుకోవాలని చెప్పారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు రచించిన శ్రీమదాంధ్ర మహాభారత ప్రవచన గ్రంథాన్ని జస్టిస్ వి.ఎస్.ఎస్.సోమయాజులు ఆవిష్కరించారు. హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ప్రథమ ప్రతిని స్వీకరించారు. ఎమెస్కో సంస్థ అధినేత విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీమదాంధ్ర మహాభారత ప్రవచనం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న చాగంటి కోటేశ్వరరావు, జస్టిస్ కృష్ణమోహన్, జస్టిస్ సోమయాజులు

ఇద్దరు మహిళల దుర్మరణం

కృష్ణలంక(విజయవాడతూర్పు): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు మహిళలు దుర్మరణం చెందారు. ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని వారధి చెక్‌పోస్ట్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన వేమూరి షారోన్, స్వప్న(23) దంపతులు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. షారోన్ ఆటోడ్రైవర్. స్వప్న ఇంటి వద్దే ఉంటుంది. శుక్రవారం రాత్రి 9.30గంటలకు స్వప్న గుణదల మేరీమాత గుడికు వెళ్లి నిద్ర చేసి వస్తానని భర్తకు చెప్పింది. అతను అంగీకరించడంతో స్వప్న స్థానికురాలు, దూరపు బంధువు నంబూరు బాబు భార్య శిరీష(29)కు విషయం తెలపడంతో తాను కూడా వస్తానని చెప్పింది. ఇద్దరూ ద్విచక్ర వాహనంపై గుణదల బయలుదేరారు. స్వప్న వాహనం నడుపుతుండగా శిరీష వెనుక కూర్చుంది. రాత్రి 10.30 గంటల సమయంలో కనకదుర్గ వారధి చెక్‌పోస్ట్ దాటారు. ఆ సమయంలో గుంటూరు వైపు నుంచి విజయవాడకు అతివేగంగా వెళ్తున్న గుర్తు తెలియని వాహనం వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఆ వాహనం వారి తలల మీదుగా వెళ్లడంతో ఇద్దరి తలలు నుజ్జు నుజ్జు కావడంతో ఘటనా స్థలంలోనే మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు స్వప్న భర్త షారోన్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిల్క్ యూనియన్ పశువుల దాణాకు బీఐఎస్ ప్రశంసాపత్రం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): కృష్ణా మిల్క్ యూనియన్ ఉత్పత్తి చేస్తున్న పశువుల దాణాలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటించడంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రశంసా పత్రం లభించిందని సంస్థ చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. విజయవాడలోని పాలప్రాజెక్టు పరిపాలనా భవనంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చలసాని మాట్లాడారు. పాల సేకరణ, పశు సంరక్షణలో విజయ డెయిరీ ఎప్పుడూ ముందుంటుందని చైర్మన్ పేర్కొన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్పత్తి చేస్తున్న ఫీడ్ శాంపిల్ మూడేళ్లుగా నూటికి నూరు శాతం బీఐఎస్ ఆమోదం పొందుతున్నాయన్నారు. మూడేళ్లలో ఒక్క శాంపిల్ కూడా బీఐఎస్ తిరస్కరణకు గురి కాలేదని చెప్పడానికి గర్వ పడుతున్నామని తెలిపారు. బీఐఎస్ కార్యాలయం నుంచి కృష్ణా మిల్క్ యూనియన్‌కు శనివారం ప్రశంసా పత్రం లభించిందన్నారు.

సమగ్ర భూసర్వే సమాచారం పొందుపరచండి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష కార్యక్రమం కింద నిర్వహించిన సమగ్ర భూసర్వే సమాచారాన్ని కచ్చితత్వంతో కంప్యూటరీకరించి, భద్రపరచాలని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ (రీ సర్వే) కార్యాలయాన్ని శనివారం కలెక్టర్ ఢిల్లీరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ భూముల రీ సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీ భూమి-మా హామీ కార్యక్రమం కింద వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. జిల్లాలో మొదటి దశలో 14 గ్రామాలు, రెండోదశలో 15 గ్రామాలు, మూడో దశలో 100 గ్రామాల్లో మొత్తం 129 గ్రామాల్లో భూహక్కు-భూరక్ష ద్వారా రీసర్వే ప్రక్రియ పూర్తయిందన్నారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో భూములకు సంబంధించి కచ్చితమైన సమాచారంతో కూడిన డేటాను కంప్యూటరీకరించి, భద్రపరచడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్.. అధికారులు, సిబ్బందికి సూచించారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖలు సంయుక్త భాగస్వామ్యంతో గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో సర్వే సమర్థంగా నిర్వహిస్తున్నామన్నారు. భావితరాలకు భూ వివాదాలు లేని ఆస్తి హక్కును పారదర్శకంగా అందించడానికి ప్రవేశపెట్టిన సమగ్ర భూసర్వేకు సంబంధించిన సమాచారాన్ని సమర్థంగా ప్రాసెస్ చేసి, జవాబుదారీతనంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వే భూ రికార్డుల అధికారి కె.శ్రీనివాసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



డేటా సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

సంఘటితంగా ఉండి బలోపేతం కావాలి

పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

మధురానగర్(విజయవాడసెంట్రల్): కృష్ణా జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార యూనియన్ నూతన కార్యవర్గం సంఘటితంగా ఉండి బలోపేతం కావాలని ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. ముత్యాలంపాడు పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం కృష్ణా జిల్లా గొర్రెల, మేకల పెంపకందారుల సహకార యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఎమ్మెల్యే పార్థసారథి ఏపీ ఫెడరేషన్ చైర్మన్ ప్రకాష్ యాదవ్‌తో కలిసి నూతన కార్యవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు, మేకల పెంపకం దారుల సహకార యూనియన్‌కు ఎన్నో పథకాలు అందిస్తోందన్నారు. ఇవి క్షేత్రస్థాయిలో అందించడానికి నూతన కార్యవర్గం పని చేయాలని సూచించారు. అనంతరం యూనియన్ చైర్మన్‌గా దుద్దుకూరి వెంకట కృష్ణారావు, వైస్ చైర్మన్‌గా సుబ్బారావు, పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ కె.విద్యాసాగర్, డీడీ గోపీచంద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఉమ, సీడీఓ మామిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



కృష్ణలంక(విజయవాడతూర్పు): 17వ డివిజన్ రాణిగారితోటలోని పాల సంగయ్య వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని చెప్పారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధార్థలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): సంక్రాంతిని పురస్కరించుకుని ఎంజీ రోడ్డులోని శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలలో వారం రోజుల ముందుగానే సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగు రంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. అనంతరం సంక్రాంతి లక్ష్మీ పేరుతో సంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ ఓణీలు, పరికిణీలు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. పాల పొంగళ్ల వద్ద ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ మాట్లాడుతూ మన సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. పండుగ విశిష్టతను వివరించి, పోటీల్లో పాల్గొన్న, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

11న తుర్లపాటి సంస్మరణ సభ

విజయవాడ కల్చరల్: తెలుగు కళావాహిని, జీఆర్‌కే, శ్రీ కళాభారతి, కృష్ణ కళాభారతి, పోలవరపు కోటేశ్వరరావు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ గురువారం సాయంత్రం సీనియర్ పాత్రికేయుడు తుర్లపాటి కుటుంబరావు సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు తుర్లపాటి కుమారుడు జవహర్ తెలిపారు. గాంధీనగర్‌లోని కౌతాపూర్ణానందం కళావేదికమీద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పాత్రికేయ రంగంలో అనేక సంచలనాలు సృష్టించిన తుర్లపాటి గురించి నేటి తరానికి తెలియజేయడానికి కౌతాపూర్ణానందం కళావేదికపై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు మాట్లాడుతూ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, స్వర్ణాంధ్ర పత్రిక సంపాదకుడు కేబీజీ తిలక్‌తో పాటు తుర్లపాటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారన్నారు. ఎనీ సంగీత విభావరి, కూచిపూడి నృత్య ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు. వివిధ సంస్థల ప్రతినిధులు గోళ్ల నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్, చీదెళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజల్లోకి ప్రభుత్వ కార్యక్రమాలు



పటమట(విజయవాడతూర్పు): రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు దేవినేని క్రాంతి, దేవినేని సుధీర, వై.సిద్ధార్థ అన్నారు. శనివారం వారు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ కనకదుర్గానగర్ పార్కు, 12వ డివిజన్ నెహ్రూ రోడ్డు, 14వ డివిజన్ వినాయక విహార అపార్టుమెంట్ ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిపై స్థానికులకు వివరించారు. వైఎస్సార్ సీపీ హయాంలోనే తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో కంటే అధికంగా పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని తెలిపారు. ఈ సందర్భంగా గడప గడపకు మీ అవినాష్ అన్న హామీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో 3వ డివిజన్ కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, కో ఆప్షన్ సభ్యులు ముసునూరు సుబ్బారావు, 12వ డివిజన్ ఇన్‌చార్జి మాగంటి నవీన్, 14వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబశివరావు, డివిజన్ ప్రెసిడెంట్లు, కాలనీ పెద్దలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతీయ తాత్విక విలువలకు అద్దం పట్టిన రచనలు



అనగనగా కరణం కథలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్‌వీవీ ప్రసాద్ తదితరులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి రచనలు భారతీయ తాత్విక విలువలకు అద్దం పడతాయని మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ ఏఎండీ ఇంతియాజ్ అన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరుగుతున్న విజయవాడ పుస్తక మహోత్సవం ఆవరణలోని కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై ఇదీ మన భారతీయం పేరుతో కొత్త సచ్చిదానందమూర్తి ఉపన్యాసాల అనువాద పుస్తకాన్ని ఇంతియాజ్ శనివారం ఆవిష్కరించారు. సచ్చిదానందమూర్తి కుమారుడు రఘునాథ్ ఈ పుస్తకాన్ని తెలుగులోకి అనువదించారు. సిద్ధార్థ కళాశాల డీన్ జంపాల రాజేష్, వెలగా జోషి, కొత్త రమేష్, డాక్టర్ నారాయణరావు, విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం గౌరవాధ్యక్షుడు బెల్లపు బాబ్జీ, కవి గుమ్మా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అనగనగా కరణం కథలు పుస్తకావిష్కరణ

సుతిమెత్తగా, పరోక్షంగానైనా పాఠకుల మనసుకు హత్తుకునే విధంగా హితబోధలు చేయగల శక్తి మంచి కథకులకు మాత్రమే ఉందని డాక్టర్ ఎస్‌వీవీ ప్రసాద్ అన్నారు. పుస్తక మహోత్సవం వేదికపై పాత్రికేయుడు కరణం కళ్యాణ కృష్ణ రాసిన అనగనగా కరణం కథలు పుస్తకాన్ని ప్రసాద్ శనివారం ఆవిష్కరించారు. వేగవంతమైన నేటి సమాజంలో కథకుల అవసరం, కథల అవసరం చాలా ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కవి ముప్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కథలలో, కవిత్వంలో ఉన్న మాధుర్యాన్ని మార్కెటింగ్ మాయాజాలం నుంచి కాపాడాలంటే చిన్న కథకులను పాఠకులు ప్రోత్సహించి, వారి రచనలను ఆదరించాలన్నారు. పాత్రికేయుడు నండూరి రాజగోపాల్ మాట్లాడుతూ కళ్యాణ్ రాసిన కథలు మధ్యతరగతి జీవితంలోని వివిధ కోణాలను ఆవిష్కరించాయన్నారు.

నేడు ముగింపు సభ

నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరుగుతున్న 34వ పుస్తక మహోత్సవం ఆదివారం సాయంత్రంతో ముగియనుంది. డిసెంబర్ 28వ తేదీ మొదలైన ఈ పుస్తక మహోత్సవం ఆదివారంతో ముగియనుంది. ఆదివారం సాయంత్రం 6 గంటలకు పుస్తక మహోత్సవం ఆవరణలోని కేతు విశ్వనాథరెడ్డి సాహిత్య వేదికపై జరిగే ముగింపు సభలో ఏపీ మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంతియాజ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతి రాణా, సినీ నటుడు తనికెళ్ల భరణి, ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సి.నాగరాణి ముఖ్య అతిథిగా హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ముగింపు సభ అనంతరం పుస్తక మహోత్సవం సందర్భంగా విద్యార్థులకు, యువకులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

విశ్వజనీన సంస్కృతి ఏదీ లేదు



ప్రజా సంస్కృతి, ప్రపంచీకరణ స్వేచ్ఛ కుదింపు పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రాఘవులు తదితరులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): సంస్కృతి అనేది ఆయా ప్రాంతాలకు పరిమితమైన విషయమని, విశ్వజనీనమైన సంస్కృతి అంటూ ఏదీ లేదనీ సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం దేశమంతా ఒకే సంస్కృతి అనే వాదాన్ని ప్రచారంలోకి తెస్తున్నారని ఆయన అన్నారు. పుస్తక మహోత్సవం వేదికపై ప్రజాశక్తి బుక్ హౌస్ వారి ప్రచురణలు 'ప్రజా సంస్కృతి, 'ప్రపంచీకరణ - స్వేచ్ఛ కుదింపు' రెండు పుస్తకాలను ఆయన శనివారం ఆవిష్కరించారు. ప్రజా సంస్కృతి అనే పుస్తకాన్ని ఈఎంఎస్ నంబూద్రిపాద్, 'స్వేచ్ఛ కుదింపు' పుస్తకాన్ని ప్రభాత్ పట్నాయక్‌లు రాశారు. మొదటి పుస్తకాన్ని సత్యరంజన్, రెండో పుస్తకాన్ని ఎంవీఎస్ శాస్త్రి తెలుగులోకి అనువదించారు. జనవిజ్ఞానవేదిక వారి పాటల సీడీని ఆవిష్కరించారు. సభకు ప్రజాశక్తి బుక్ హౌస్ సంపాదకుడు ఎస్.వెంకట్రావు అధ్యక్షత వహించారు. సాహితీ స్రవంతి సంస్థ రాష్ట్ర కార్యదర్శి సత్యరంజన్ పుస్తకాలను పరిచయం చేశారు. సభలో పుస్తక మహోత్సవ సంఘం గౌరవాధ్యక్షుడు బెల్లపు బాబ్జీ, అధ్యక్షుడు మనోహర్ నాయకుడు, సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు, జననాట్యమండలి గేయ రచయిత దేవేందర్ పాల్గొన్నారు.

అమ్మా భవానీ.. దుర్గాభవానీ







ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్ష విరమణలు కొనసాగుతున్నాయి. పలు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భవానీలు శనివారం అమ్మ వారి సన్నిధికి తరలివచ్చారు. గిరిప్రదక్షిణ చేసిన అనంతరం అమ్మ వారిని దర్శించుకుని, ఇరుముడులను సమర్పించారు. దుర్గమ్మ నామస్మరణతో ఇంద్రకీలాద్రి, వన్‌టౌన్ పరిసర ప్రాంతాలు మార్మోగాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

ఉత్సాహంగా కిండర్ గార్టెన్ కార్నివాల్



నలందలో డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): చిన్నారుల్లోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు నలంద విద్యానికేతన్‌లో శనివారం కిండర్ గార్టెన్ కార్నివాల్ నిర్వహించారు. బెంజిసర్కిల్ సమీపంలోని స్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలను మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్ కమిషనర్ యు.శారదాదేవి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చిన్నారులకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా కేజీ చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు టిక్ టిక్, రింగ్‌టోస్, వాటర్ గేమ్స్, వీల్‌స్పిన్, ఐస్‌క్రీం హంట్, హార్ట్‌బీట్, ఫీడ్ ది షార్క్, సెల్ఫీ కార్నర్, స్కేరీహౌస్ వంటి ఆటలు ఏర్పాటు చేశారు. ఆయా ఆటల్లో తల్లిదండ్రులతో కలిసి చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు హావభావాలతో చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నలంద విద్యాసంస్థల అధినేత ఎ.విజయబాబు మాట్లాడుతూ చిన్నతనం నుంచే చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారిలో నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు విద్యతో పాటు, మానసిక వికాసానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ తదితరులు పాల్గొన్నారు.

పరవస్తు చిన్నయ సూరి పీఠానికి పూర్ణకుంభ పురస్కారం



భవానీపురం(విజయవాడపశ్చిమ): ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసంస్థల అధినేత, మాజీ ఎమ్మెల్సీ చైతన్యరాజు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జరుగుతున్న రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో భాగంగా విజయవాడకు చెందిన శ్రీమాన్ పరవస్తు చిన్నయ సూరి సాహితీ పీఠానికి పూర్ణకుంభ పురస్కారం లభించింది. బాల వ్యాకరణం, నీతి చంద్రిక, పీఠి సంగ్రహం వంటి రచనలతో తెలుగు భాషాభివృద్ధికి పరవస్తు చిన్నయ సూరి విశేష కృషి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన వర్ధీయులుగా పరవస్తు చిన్నయ సూరి ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్న పీఠానికి ఈ పురస్కారం దక్కింది. పీఠం తరుపున అధ్యక్షుడు టి.శోభనాద్రికి ఏపీ హైకోర్టు జస్టిస్ బి.కృష్ణమోహన్, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆచార్య కొలకలూరి ఇనాక్, ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ పి.గౌతంరెడ్డి ఈ పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి ఎస్పీ శేషగిరిరావు, కోశాధికారి ఏవీ ఎస్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.


డేటామైండ్స్ స్టూడెంట్ క్లబ్ లోగో ఆవిష్కరణ



లోగోను ఆవిష్కరించిన కళాశాల సెక్రటరీ లక్ష్మణస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు

వించిపేట(విజయవాడపశ్చిమ): వన్‌టౌన్‌లోని పొట్టి శ్రీరాములు చలవాడి మల్లిఖార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలోని డేటా సైన్స్ విభాగంలో శనివారం డేటామైండ్స్ లెర్నింగ్ స్టూడెంట్ క్లబ్ లోగోను కళాశాల సెక్రటరీ పడుచూరి లక్ష్మణస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణస్వామి మాట్లాడుతూ డేటామైండ్స్ లెర్నింగ్ క్లబ్ ప్రధానంగా డేటా సైన్స్, ప్రోగామింగ్ లాంగ్వేజ్‌లు, డిజైన్ థింకింగ్ వంటి విషయాలపై దృష్టిపెడుతుందన్నారు. వీటితో పాటు సాధారణ వర్కుషాపులు, గెస్ట్ లెక్చర్‌లు, ఇతర ఈవెంట్‌లను నిర్వహిస్తుందని చెప్పారు. అదే విధంగా విద్యార్థుల స్టడీ మెటీరియల్స్, సాధనాలు, పరికరాలు, ధ్రువపత్రాలు, పవర్ పాయింట్‌లు తదితర వంటి వనరులను విద్యార్థులకు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతంజలిశాస్త్రి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎస్.మణికంఠ, డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ షేక్ అక్బర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



భవానీపురం(విజయవాడపశ్చిమ): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యాధరపురంలోని దళవాయి సుబ్బరామయ్య మున్సిపల్ కార్పొరేషన్ (డీఎస్ఎంసీ) హైస్కూల్ విద్యార్థినులకు శనివారం సాయంత్రం ముగ్గుల పోటీలను నిర్వహించారు. తూనుగుంట్ల వెంకటరత్నం కాలనీ సంక్షేమ సంఘం ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో విద్యార్థినులు తీర్చిదిద్దిన రంగవల్లులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో మొత్తం 200 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. విజేతలుగా విజయదుర్గ-గాయత్రి-మీరాబీ, మహాలక్ష్మి-హారిక-దుర్గాదేవి, హాసిని-జయశ్రీ-తనుష్క బహుమతులు గెలుచుకున్నారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థినికి జ్ఞాపిక అందజేశారు. పాఠశాల తెలుగు పండితులు ఆర్బీ ఉదయ్ కిరణ్ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తూనుగుంట్ల సతీష్, చిత్తిరాల వెంకట హరనాథ్, సామా రామారావు, ఉపాధ్యాయులు సీహెచ్‌వీఎస్‌వీ ప్రసాద్, డీవీ మురళీ ప్రసాద్, వి.రాజ్యలక్ష్మి, కె.సుమలత తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ



మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక 30వ డివిజన్ దావు బుచ్చయ్యకాలనీలో శనివారం అయోధ్య అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. దావు బుచ్చయ్యకాలనీ వాసులు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఇంటింటికీ వెళ్లి అయోధ్య నగర్ నుంచి వచ్చిన అక్షింతలు, అయోధ్య శ్రీరామ జన్మభూమి మందిరం ఫొటో, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ఈ నెల 22వ తేదీ వరకు అక్షింతలను పవిత్రంగా ఉంచి శ్రీరామ జయ జయ రామ అంటూ 108 సార్లు పారాయణం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మధు, సుబ్రహ్మణ్యం, మురళి, రమేష్, నాగరాజు, కనకాల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ పెద్ద కొడుకుగా

సీఎం వైఎస్ జగన్

- వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్
- ముమ్మరంగా పెంచిన పెన్షన్ల పంపిణీ



పెన్షన్లు అందజేస్తున్న దేవినేని అవినాష్, నాయకులు

పటమట(విజయవాడతూర్పు): ప్రతి ఇంటికీ పెద్ద కొడుకుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలబడుతున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. శనివారం ఆయన నియోజకవర్గంలోని దర్శిపేట రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో 9, 12, 13, 14 డివిజన్లలోని 3,205 మందికి, కృష్ణలంక ఏపీఎస్ఆర్ఎం స్కూల్‌లో 20, 21, 22 డివిజన్లకు చెందిన 3,976 మందికి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం వైఎస్ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచి ఇంటి పెద్ద కొడుకుగా నిలబడ్డారన్నారు. పాదయాత్రలో అవ్వా తాతలు పడుతున్న కష్టాలను స్వయంగా చూసి వారికి అండగా నిలవాలని నాడు జగన్ పెన్షన్ పెంచి ఇస్తానని ఇచ్చిన హామీ ప్రకారం నేడు అందరికీ రూ.3 వేలు పెన్షన్లు అందించడం సంతోషకరమని చెప్పారు.

70 లక్షల మందికి పెన్షన్ల అందజేత

గతంలో పెన్షన్లు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి ఉండేదని అవినాష్ తెలిపారు. వృద్ధులు ప్రతి నిత్యం కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగి వేసరిపోయేవారని పేర్కొన్నారు. ఎన్నికలకు రెండు నెలల ముందు పెన్షన్ పెంచి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఓట్లు కోసం డ్రామాలు ఆడిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కేవలం 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ ఇచ్చేవారని కానీ నేడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా 70 లక్షల మందికి ఇస్తున్నారని, దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీనేనని చెప్పారు. జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేసే అవసరం లేకుండా, పెన్షన్‌లకు లంచాలు ఇచ్చే పరిస్థితి లేకుండా అర్హతను బట్టి నేరుగా ఇంటి వద్దకే పెన్షన్లు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. వయసు మీరిన తర్వాత తమ సంతానంపై ఆధారపడకుండా అవ్వా తాతలకు ఈ పెన్షన్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 9, 12, 13 డివిజన్ల ఇన్‌చార్జులు వల్లూరు ఈశ్వర ప్రసాద్, మాగంటి నవీన్, రామాయణపు శ్రీనివాస్, 14, 21, 22 డివిజన్లు కార్పొరేటర్లు చింతల సాంబయ్య, పుప్పాల కుమారి, తాటిపర్తి కొండారెడ్డి, ఆయా డివిజన్ల ప్రెసిడెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డెమొక్రటిక్ పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, ఆ సంఘ నేతలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): డెమొక్రటిక్ పీఆర్టీయూ ఆంధ్రప్రదేశ్ శాఖ 2024 డైరీని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం ఆవిష్కరించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను, ఇతర నేతలు మంత్రి విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిశారు. మంత్రి బొత్స చేతుల మీదగా డైరీని ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఎఫ్, ఏపీ జీఎల్ఐ బకాయిలను చెల్లించడానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చినట్లు శ్రీను తెలిపారు. పీజీటీలకు పూర్తిస్థాయి స్కేలుతో ఉద్యోగోన్నతులు కల్పించాలని, సీనియర్ హెచ్ఎంలకు ప్రిన్సిపాల్స్‌గా ప్రమోషన్లు ఇవ్వాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. సంఘ నేతలు జ్ఞానేశ్వర్‌రావు, ఎం.వి.నాగేంద్రరావు, ఎస్.జోజయ్య, రాజేష్, ఇ.వెంకటరెడ్డి, నాయక్, వెలగలేరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో ఆరోగ్యంగా జీవించవచ్చు



మొక్కలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వెంకట రమణ, నిర్వాహకులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని ప్రముఖ వైద్యుడు యు.వెంకట రమణ అన్నారు. నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్, రోజ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొక్కల ప్రదర్శన సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో ఇరుకు ప్రాంతాల్లో ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీంతో కొంత మంది తమకు ఉన్న స్థలంలోనే మొక్కలను నాటేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇంటి పరిసరాలతో పాటు ఇళ్ల పైన మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. మొక్కలు పెంచడం ఆరోగ్యానికి మంచిదన్నారు. ఆంధ్రా నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కానూరు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.5 లక్షల విలువైన మొక్కలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

దేవినేని సుధీర సందర్శన..

సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లవర్ షోను శనివారం రాత్రి దేవినేని అవినాష్ సతీమణి దేవినేని సుధీర, సోదరి దేవినేని క్రాంతిలు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్లాంట్స్ స్టాల్స్‌ను పరిశీలించారు. ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఎంతో మంచి పరిణామం అని సుధీర పేర్కొన్నారు.

సమాజ శ్రేయస్సుకు అందరం కృషి చేయాలి



ఓట్ ఫర్ బెటర్ ఇండియా పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): వివిధ ఆలోచనలు, విధానాలు, సిద్ధాంతాల ప్రాతిపదికగా సమాజ శ్రేయస్సు కోసం అందరూ కలిసి కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. సమతా పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు వీవీ.కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సిద్ధార్థ ఆడిటోరియంలో సంక్రాంతి ఆత్మీయ కలయిక జరిగింది. కార్యక్రమం ప్రారంభ సందర్భంగా సమతా పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడు వీవీ.కృష్ణారావు మాట్లాడుతూ పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచం మొత్తం ఒక గ్రామంగా మారిందని, జీవన విధానంలో మార్పులు చాలా వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. సమాజాభివృద్ధికి ఏమి చేయాలనే ఆలోచనలపై చర్చించేందుకు ప్రతి ఏడాది సంక్రాంతి ఆత్మీయ కలయికను నిర్వహిస్తున్నామన్నారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరహరిశెట్టి నరసింహారావు, అక్కినేని భవానీ ప్రసాద్, పోలీస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, వివిధ రంగాలకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి అభిప్రాయాలను తెలియజేశారు. అక్కినేని భవానీ ప్రసాద్ ముద్రించిన ఓట్ ఫర్ బెటర్ ఇండియా పుస్తకాన్ని ఆవిష్కరించారు.


తూర్పుగోదావరి జిల్లా పెద్దేవం గ్రామానికి చెందిన నాగరాజుకు దివ్యాంగ పింఛన్ అందజేస్తున్న హోం మంత్రి తానేటి వనిత


గుంటూరు వెస్ట్ నియోజకవర్గానికి చెందిన కోటేశ్వరమ్మకు వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న వలంటీర్ పావని


గుంటూరు ఆస్పత్రిలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన భువనకుమార్‌కు పింఛన్ ఇస్తున్న వలంటీర్ అరుణకుమారి


ఏలూరులోని ఓ ఆస్పత్రిలో తణుకుకు చెందిన శేషారావుకు పింఛన్ ఇస్తున్న వలంటీర్ గీత


ఒంగోలు లాయరుపేటలో సన్నమూరి శేషమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సాయికుమార్

క్లుప్తంగా...

వాహన తనిఖీల్లో రూ.10.37 లక్షలు పట్టివేత


స్వాధీనం చేసుకున్న నగదుతో సీఐ నాగప్రసాద్, ఎస్ఐ, వీఆర్వో

చల్లపల్లి: రానున్న ఎన్నికల నేపథ్యంలో కృష్ణా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడినట్లు చల్లపల్లి సీఐ సీహెచ్ నాగ ప్రసాద్ తెలిపారు. శనివారం రాత్రి కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషనులో సీఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక విజయవాడ రోడ్డులో వాహనాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఏపీ 39 జీయూ 4161 నెంబరు కలిగిన కారు తనిఖీ చేయగా సరైన ఆధారాలు, పత్రాలు లేని నగదు రూ.10,37,050 గుర్తించినట్లు చెప్పారు. కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు నగదుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు చూపకపోవటంతో నగదు స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసి కారు సీజ్ చేశామని తెలిపారు. నగదుతో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులు విజయవాడ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించామని, కేసు దర్యాప్తులో ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ సీహెచ్ చినబాబు, వీఆర్వో మట్టా ఆంజనేయులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు నేరుగా జీతాలివ్వాలి

- ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ విజ్ఞప్తి
- క్యాలెండర్లు, డైరీ ఆవిష్కరణ

సాక్షి, అమరావతి: విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు నేరుగా జీతాలివ్వాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (1104) కోరింది. యూనియన్ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ వేడుక శనివారం విజయవాడలో జరిగింది. కాంట్రాక్టు కార్మికుల బకాయిలు విడుదల చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ అధ్యక్షుడు ఎంవీ రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూనియన్ అధ్యక్షుడు ఎస్.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎంవీ గోపాలరావు, సలహాదారు ఎస్ శోభనాద్రి పాల్గొన్నారు.

అత్యవసర సేవలకు ఇబ్బంది రాకూడదనే..

- అంగన్‌వాడీల సమ్మెపై ఆరు నెలలు నిషేధం
- బాలింతలు, గర్భిణులు, శిశువులకు అందాల్సిన సేవల్లో అవరోధం లేకుండా చర్యలు



సాక్షి, అమరావతి: బాలింతలు, గర్భిణులు, చిన్నపిల్లలకు అందాల్సిన అత్యవసర సేవల్లో ఇబ్బంది లేకుండా ఉండేందుకు అంగన్‌వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. కాగా, ఈ చర్యను సమర్థించిన రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు.. ఎన్నికల ముందు బ్లాక్ మెయిల్ చేసే ఉద్దేశంతో అంగన్‌వాడీలు సమ్మెకు దిగడాన్ని తప్పుబట్టాయి. అంగన్‌వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉదారంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నాయి. వాస్తవానికి దేశంలో అంగన్‌వాడీలకు ఎక్కువ వేతనాలు ఇచ్చే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉందని, వీరి వేతనాల నిమిత్తం కేంద్రం కేవలం రూ. 1,800 మాత్రమే ఇస్తున్నా మిగతా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపాయి. చాలా రాష్ట్రాల్లో వారికి ఇచ్చే వేతనం రూ. 5 వేల నుంచి రూ. 6 వేల వరకు మాత్రమే ఉందని చెప్పాయి. కాగా, ఇప్పుడు అంగన్‌వాడీలను ఇష్టమొచ్చిన మాటలతో రెచ్చగొడుతున్న విపక్ష నేత చంద్రబాబు.. తాను అధికారంలో ఉన్న 2000వ సంవత్సరంలో ఉద్యోగులను గుర్రాలతో తొక్కించాడన్నది పచ్చి నిజం. మళ్లీ చంద్రబాబు 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి రెండేళ్ల పాటు వారికి కేవలం రూ. 4 వేలు మాత్రమే ఇచ్చారు. ఆ తర్వాత రెండున్నరేళ్లు రూ. 7 వేలు ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీల వేతనాన్ని తెలంగాణతో సమానంగా పెంచుతామని 2019 ఎన్నికల ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన నేపథ్యంలో చంద్రబాబు అధికారం నుంచి దిగిపోయే కొద్ది నెలల ముందు హడావుడిగా వారి వేతనాన్ని రూ. 10,500కు పెంచి దానిని అమలు చేయలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం అంగన్‌వాడీల వేతనాన్ని రూ. 11,500కు పెంచి చెల్లిస్తోంది. రెండేళ్ల పాటు కోవిడ్ సంక్షోభంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇబ్బంది తలెత్తినా ఎప్పుడూ ప్రభుత్వం వెనకడుగు వేయని ప్రభుత్వ పరిస్థితిని అంగన్‌వాడీలు అర్థం చేసుకోకపోవడం ఏంటని ప్రభుత్వ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

అందుకే ఎస్మా..

అత్యంత బలహీనులకు పౌష్టికాహార పంపిణీ తదితర సేవలకు విఘాతం కలగకుండా ఉండేందుకు అంగన్‌వాడీలు ఆరు నెలల పాటు సమ్మె చేయకుండా ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ మేరకు రాష్ట్ర మహిళ, శిశు, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నెలలో 25 రోజుల చొప్పున ఏడాదిలో 300 రోజులపాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తోంది. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు గత నెల 12 నుంచి సమ్మెకు దిగడంతో ప్రజల్లో అత్యంత బలహీనులైన వారికి పౌష్టికాహార పంపిణీలో అవరోధం ఏర్పడింది. ఇప్పటికే పలుమార్లు వారితో చర్చలు జరిపిన ప్రభుత్వం వారి 11 డిమాండ్లలో 10 ఆమోదించి అమలుకు చర్యలు చేపట్టింది. అయినప్పటికీ అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. దీనివల్ల ఆరేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ నిలిచిపోయింది. పిల్లల గ్రోత్ మోనిటరింగ్ నిర్వహణ, ఇమ్యూనైజేషన్, ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు ఆగిపోయాయి. సమ్మె కారణంగా 7.5 లక్షల ప్రీ స్కూల్ పిల్లలు అంగన్‌వాడీలకు రావడం తగ్గిపోయి ప్రస్తుతం రెండు లక్షలే వస్తున్నారు. కొత్తగా పిల్లల నమోదు కూడా ఆగిపోయింది. ప్రతి నెల సుమారు 45 వేల మంది గర్భిణులు, బాలింతలకు సేవలు కూడా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రజల ప్రయోజనార్థం తప్పనిసరి పరిస్థితుల్లో 'ఆంధ్రప్రదేశ్ ఎసెన్షియల్ సర్వీసెస్ అండ్ మెయింటెనెన్స్ యాక్ట్–1971(ఎస్మా)'ను ప్రయోగిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆరు నెలలపాటు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సమ్మె చేయడం చట్ట విరుద్ధమని స్పష్టం చేసింది.

ప్రోత్సాహకాలిస్తున్న ప్రభుత్వం ఇది..

- గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని ఐదేళ్ల కాలంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు సగటున (నెలకు) రూ. 6,950, అంగన్‌వాడీ సహాయకులకు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు సగటున (నెలకు) రూ.3,900 మాత్రమే చెల్లించింది.
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత నాలున్నరేళ్లుగా వర్కర్లకు రూ.11,500, హెల్పర్లకు రూ.7 వేలు చొప్పున పెంచిన వేతనాలు అందిస్తోంది. అంతేగాక మంచి పనితీరు కనబర్చిన అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు ప్రోత్సాహకంగా నెలకు రూ. 500 చొప్పున ఇస్తోంది. ఏడాదికి సుమారు రూ. 27.8 కోట్లు ప్రోత్సాహకాలుగా ప్రభుత్వం చెల్లిస్తోంది.

అంగన్‌వాడీల వేతనాలు ఎవరి హయాంలో ఎలా పెరిగాయంటే (రూపాయల్లో)..

ఎవరికి	2-4-2014	1-4-2016	1-7-2018	1-7-2019
వర్కర్లు	4,200	7,000	10,500	11,500
మినీ వర్కర్లు	2,950	4,500	6,000	7,000
హెల్పర్లు	2,200	4,500	6,000	7,000

అంగన్‌వాడీల సమ్మెపై చంద్రబాబు నీచ రాజకీయాలు

- సమ్మె విరమించాలని వారికి విజ్ఞప్తి చేశాం
- చంద్రబాబులాగా మేం గుర్రాలతో తొక్కించలేదు
- అంగన్‌వాడీలు అత్యవసర సర్వీసుల కిందకే వస్తారు
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల



సాక్షి అమరావతి: అంగన్‌వాడీల సమ్మెపై చంద్రబాబు, లోకేశ్ నీచ రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. సమ్మె విరమించాలని అంగన్‌వాడీలకు విజ్ఞప్తి చేశామన్నారు. వారు అత్యవసర సర్వీసుల కిందకు వస్తారని, అందుకే ఎస్మా తీసుకొచ్చామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బాలింతలు, గర్భిణిలకు సేవల్లో ఇబ్బంది రాకూడదనే ఎస్మా తీసుకొచ్చామని చెప్పారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. 'గర్భిణిలు, బాలింతలు, పిల్లలకు ఆహారం ఇవ్వడం అత్యవసర సేవ కాదా? అందుకే అలా చేశాం. వారి డిమాండ్లలో 90 శాతం నెరవేర్చాం. ఒకటి రెండు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికల ముందు చెప్పింది అధికారంలోకి రాగానే అమలు చేశాం. ఇప్పుడు ఎన్నికల తర్వాత మిగతా డిమాండ్లు కూడా కచ్చితంగా అమలుచేస్తామనే చెప్పాం. ఇప్పుడే కావాలని వారు అంటున్నారు. ఆ బరువు ఇప్పుడు ప్రభుత్వం మోయలేదు. ముందు సమ్మె విరమించండి అని రిక్వెస్ట్ చేశాం. ఇంతకంటే పొలైట్‌గా గతంలో ఏ ప్రభుత్వం అయినా ఉందా?. చంద్రబాబు ఏనాడైనా ఇంత సంయమనంతో ఉన్నాడా? తుపాకులతో కాల్పులు జరిపింది ఎవరు. గుర్రాలతో తొక్కించింది ఎవరు అంటే చంద్రబాబే కనిపిస్తారు. చంద్రబాబు నైజాన్ని పుణికి పుచ్చుకున్న లోకేశ్ మా గురించి సీఎం జగన్ గురించి విమర్శలు చేయడం విడ్డూరం. ఇక అంబటి రాయుడు కొద్దిరోజుల క్రితమే పార్టీలో చేరారు. ఆయన ఏ రీజన్‌తో వచ్చారో, దేనికి రాజీనామా చేశారో అనేది తెలియదు. కొద్దికాలం పాటు రాజకీయాలకు దూరంగా ఉంటానని ట్వీట్‌లో తెలిపారు. పూర్తి వివరాలు తెలిశాక స్పందిస్తాం.

'నా ఉద్యోగం నేను చేసుకుంటా..'

- తేల్చి చెప్పిన అంగన్‌వాడీ ఆయా దేవిక
- విశాఖలో కేంద్రాన్ని తెరిచి విధుల్లో చేరిక
- లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ



విశాఖ జీవీఎంసీ 24వ వార్డు రేసపువానిపాలెం అంగన్‌వాడీ కేంద్రానికి గేటు వేసిన యూనియన్ నాయకులతో ఆయా దేవిక వాగ్వాదం

సీతమ్మధార (విశాఖ ఉత్తర): 'నేను ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెళ్లను. నాకు జీతం కావాలి. నా ఉద్యోగం నేను చేసుకుంటాను' అని విశాఖపట్నంలోని రేసపువానిపాలెం అంగన్‌వాడీ కేంద్రం ఆయా దేవిక తేల్చి చెప్పింది. సహచరులు సమ్మె చేస్తున్నా కూడా ప్రజలకు అత్యవసర సేవలు ఆగకూడదన్న ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిచి విధుల్లో చేరింది. సమ్మె కారణంగా జీవీఎంసీ 24వ వార్డు రేసపువానిపాలెం అంగన్‌వాడీ సెంటర్‌ను మూసివేయాల్సి వచ్చింది. ఆ కేంద్రంలోని ఆయా దేవిక శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిచి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్న సమయంలో కొందరు యూనియన్ నాయకులు ఆమెను అడ్డుకుని అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేశారు. మళ్లీ కేంద్రాన్ని తెరిస్తే ఆయాకు మద్దతుగా ఉన్న కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఇంటిని 500 మంది అంగన్‌వాడీలతో కలిసి ముట్టడిస్తామని ఆమెను యూనియన్ నేతలు హెచ్చరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెళ్లనని చెప్పిన ఆయా దేవిక ధైర్యంగా శనివారం కూడా అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిచి పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేసి తన విధులను యథావిధిగా నిర్వర్తించారు.

అధికారం కోసం బాబు అడ్డదారులు

1,196వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: అధికారంపై వ్యామోహంతో చంద్రబాబు తొక్కని అడ్డదారులు లేవని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,196వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాట్లాడారు. పేదలకు జానెడు జాగా ఇచ్చేందుకు మనసు సహకరించని చంద్రబాబు తన అనుయాయులకు దోచిపెట్టేందుకు మాత్రం అడ్డదారుల్లో తప్పుడు జీవోలిచ్చి రూ.లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశాడన్నారు. బాబు అనుభవం అంతా దోచుకోవడం పంచిపెట్టి దాచుకోవడానికేనన్నారు. సామాన్యుడి బతుకును తుంగలో తొక్కిన ద్రోహి చంద్రబాబు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు కిందిస్థాయికి అందాలని తపన పడిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల బతుకుల్లో ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజు రీ ఎంబయిర్స్‌మెంట్ వంటి సర్వీసుల ద్వారా ఉచితంగా సేవలందించి పేదల గుండెల్లో కొలువై ఉన్నాడన్నారు. కులం, మతం పునాదులపై జాతిని నిర్మించలేమని చెప్పిన అంబేడ్కర్ ఆశయ సాధన.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపంలో సాకారమవడం ఖాయమని చెప్పారు. త్వరలో మూడు రాజధానులు, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్య విషయంలో కోర్టులు సానుకూల తీర్పునిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు ఈపూరి ఆదాం, పులి దాసు, కారుమూరి పుష్పరాజు, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

5వ పేజీ తరువాయి...

116	538-2G	సర్కారు పుంజ	0.0500	0.0500	వణుకూరి వెంకటరెడ్డి S/o రామిరెడ్డి	538-2E 538-3	538-2I	538-3	538-2F
117	538-2H	సర్కారు పుంజ	0.3100	0.3100	వణుకూరి వెంకటరెడ్డి S/o రామిరెడ్డి	538-2D 538-2F	542-2A	538-2I	542-2B
118	538-2I	సర్కారు పుంజ	0.0800	0.0800	వణుకూరి వెంకటరెడ్డి S/o రామిరెడ్డి	538-2G	539-K1A 539-K1B	538-3	538-2H
119	539-K1A	సర్కారు పుంజ	0.1000	0.1000	వణుకూరి శివరామిరెడ్డి S/o వెంకటరెడ్డి	538-2I	539-K2a	539-K1B	542-2B 542-3B 542-4B
120	539-K2A	సర్కారు పుంజ	0.2300	0.2300	కాసు వేణుగోపాలరెడ్డి S/o శివ బ్రహ్మారెడ్డి	539-K1A	539-I1	539-K2B	542-2B 542-3B 542-4B
121	539-I1	సర్కారు పుంజ	0.1800	0.1800	బాదినేని అనంతకోటినారాయణ S/o వెంకయ్య	539-K2A	540	539-I2	542-4B
122	541-A2	సర్కారు పుంజ	0.0600	0.0600	వనుకూరి శంకరరెడ్డి S/o వీరారెడ్డి	542-4A 542-4B	541-A2	541-A2	542-5 542-4A 542-4B
123	541-B2	సర్కారు పుంజ	0.2700	0.2700	వనుకూరి శంకరరెడ్డి S/o వీరారెడ్డి	541-A2	543	543	541-B1
124	542-2B	సర్కారు పుంజ	0.6300	0.6300	వణుకూరి వెంకటరెడ్డి S/o రామిరెడ్డి	538-1	542-3B	539-K1A	542-2A
125	542-3B	సర్కారు పుంజ	0.6300	0.6300	వణుకూరి వీరారెడ్డి S/o నాగిరెడ్డి	542-2B	542-4B	539-K2A	542-3A
126	542-4B	సర్కారు పుంజ	0.4200	0.4200	వణుకూరి వీరారెడ్డి S/o నాగిరెడ్డి	542-3B	541-A1 541-A2	539-I1	539-4A
127	549-2A	ఇనాం పుంజ	1.5300	1.5300	కాసు సామ్రాజ్యమ్మ W/o శివ నాగేంద్రరెడ్డి	548	549-2B	548	549-1
128	549-2B	ఇనాం పుంజ	0.2100	0.2100	కాసు రమాదేవి W/o పుల్లారెడ్డి	549-2A	549-1	548	549-1
129	549-2B	ఇనాం పుంజ	0.0800	0.08	యర్రం భానుశ్రీ W/o శ్రీనివాసరెడ్డి	549-2A	549-1	548	549-1
130	335-2B1	ఇనాం పుంజ	0.8900	0.8900	శ్రీవేణుగోపాలస్వామి వారి దేవస్థానం	335-2A	475	494	335-2A
131	335--2B2	ఇనాం పుంజ	0.0100	0.0100	శ్రీవేణుగోపాలస్వామి వారి దేవస్థానం	335-2A	496	325-2A	335-2A
132	450-2	ఇనాం పుంజ	3.9000	3.9000	శ్రీ దండేశ్వర స్వామి వారి దేవస్థానం	449-2A 449-2B 449-2C 455-1A 455-1B	525	450-3	450-1
133	534-B	ఇనాం పుంజ	3.1200	3.1200	శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం	525	559	534-3	534-1
		Total		67.27					

ఈ భూముల ప్లాను శ్రీయుత రెవిన్యూ డివిజనలు అధికారి, గుంటూరు వారి కార్యాలయము నందు ఉంచడ మైనది. దానిని కార్యాలయపు పనివేళలలో ఏ సమయమునందైనను తనిఖీ చేసుకొనవచ్చును. ఈ భూసేకరణ వలన స్థానభ్రంశము చెందు కుటుంబాలు ఏమియును లేవు మరియు జీవనాధారము కోల్పోయిన కుటుంబములు ఏమియును లేవు.

భూసేకరణ ప్రాంతములోని భూగర్భములో గల బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజములు ఏమైనా ఉన్నట్లయితే ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమగు గనులు ఖనిజాలను వినియోగించుటకు తప్ప మిగిలిన వాటియొక్క అవసరము లేదు.

ప్రదేశం : గుంటూరు
తేది : 23-12-2023

సం/- యం.వేణుగోపాల్ రెడ్డి IAS
జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్, గుంటూరు జిల్లా

సమ్మె విరమించండి.. సమస్యలు పరిష్కరిస్తాం

విధుల్లోకి చేరిన 10 రోజుల్లో డిమాండ్లు పరిష్కరిస్తాం

- వేతనం, అలవెన్సు కలిపి రూ.21 వేలు ఒకేసారి చెల్లింపు
- 'సుప్రీం' ఆదేశానుసారం సీవరేజీ మరణాలకు రూ.30 లక్షల పరిహారం
- ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం రూ.7 లక్షలకు పెంపు
- కార్మికులు స్కిల్స్ పెంచుకుంటే స్కిల్డ్ వర్కర్ వేతనం
- కార్మిక సంఘాలతో చర్చల అనంతరం మంత్రి బొత్స



సాక్షి, అమరావతి: మున్సిపల్ కార్మికులు కోరిన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాలని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. కార్మికులు సమ్మె విరమిస్తే పది రోజుల్లో వారి సమస్యలను పరిష్కరించి ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంఘాల ప్రతినిధులతో శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం మరోసారి సమావేశమైంది. ఈ సమావేశంలో విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, సీడీఎంఏ కోటేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కార్మిక సంఘాల నుంచి రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగుల సంఘాల నాయకులు వి.రవి కుమార్ (వైఎస్సార్‌టీయూసీ), ఎ.రంగనాయకులు (ఏఐటీయూసీ), కె. ఉమామహేశ్వరరావు (ఏపీసీఐటీయూ), జి.రఘు రామరాజు (టీఎన్‌టీయూసీ), బాబా ఫకృద్దీన్ (ఏపీఎంఈడబ్ల్యూయూ), జీవీఆర్కేహెచ్ వరప్రసాద్, కె.శ్రీనివాసరావు (ఏఐసీటీయూ), ఆర్. సత్యం (జీవీఎంసీ ఎంప్లాయీస్ యూనియన్), ఇ.మధుబాబు (ఏపీ ఇంజినీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్) హాజరయ్యారు. చర్చల అనంతరం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ.. స్కిల్డ్, అన్ స్కిల్డ్ వర్కర్లకు ఒకే తరహా వేతనాలు మినహా, మిగిలిన అన్ని డిమాండ్లను వెంటనే పరిష్కరించి పది రోజుల్లో జీవో జారీ చేస్తామని తెలిపారు. ఆ హామీలు ఇవీ..

- సీవరేజీ మరణాలకు సుప్రీం కోర్టు ఆదేశానుసారం రూ.30 లక్షలు పరిహారం చెల్లించాలని కార్మికులు కోరారు. సుప్రీం తీర్పును అమలు చేస్తాం.
- సరండర్ లీవ్ బిల్లులు విడుదల చేస్తాం
- రెగ్యులర్ కార్మికులకు పీఎఫ్ అకౌంట్ చెల్లింపులు చేస్తాం
- పారిశుద్ధ్య కార్మికులు కాని వారి కేటగిరీల మార్పుపై ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలపై సత్వరమే చర్యలు తీసుకుంటాం
- గతంలో చనిపోయిన కుటుంబాలకు పరిహారాన్ని రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచడానికి అంగీకారం
- కోవిడ్ మరణాల ఎక్స్‌గ్రేషియా చెల్లింపునకు మరోసారి దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పిస్తాం
- కాల్వలు, బాత్రూం క్లీనర్స్, సీవరేజ్, గార్బేజ్ సిబ్బంది, మలేరియా వర్కర్స్ వంటి 10 కేటగిరీల సిబ్బందికి వేతనం, అలవెన్స్ కలిపి రూ.21 వేల వేతనాన్ని ఒకేసారి అందిస్తాం. ప్రస్తుతం ఇస్తున్న 15 వేలు, రూ.6 అలవెన్స్ స్థానంలో మొత్తం కలిపి జీతంగా పరిగణించాలని కార్మికులు కోరారు. అందుకు అంగీకరించాం.
- వాటర్ సప్లైలో పని చేస్తున్న నైపుణ్యం గల పొరుగు సేవల కార్మికులకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ నిచ్చి సర్టిఫికెట్లు అందజేస్తాం
- మరణించిన పొరుగు సేవల కార్మికుల దహన సంస్కారాలకు ఇస్తున్న ఖర్చులను పెంచుతాం
- నాన్ పబ్లిక్ హెల్త్ వర్కర్ల కేటగిరీ సమస్యలను అన్నింటినీ పది రోజుల్లో పరిష్కరిస్తాం.
- పొరుగు సేవల నుంచి రిటైర్ అయిన కార్మికులకు రూ.50 వేలు ఇస్తాం. అయితే, వారు సర్వీసును కనీసం 10 ఏళ్లు పూర్తి చేయాలి. ఆపై సర్వీసు పూర్తి చేసిన వారికి ఏడాదికి రూ.2 వేల చొప్పున అదనంగా చెల్లిస్తాం
- అన్ స్కిల్డ్ వర్కర్లకు కూడా స్కిల్డ్ వర్కర్లతో సమానంగా వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది నిబంధనలకు విరుద్ధం. అన్ స్కిల్డ్ వర్కర్లు కూడా చదువుకుని ఐటీఐ వంటి స్కిల్ సర్టిఫికెట్ సాధిస్తే వారికీ స్కిల్డ్ వేతనం అందిస్తాం. ఇందుకోసం వారికి చదువుకునే అవకాశం కూడా కల్పిస్తాం.


తెలంగాణ

రాజ్యాంగం.. ఓ రక్షణ కవచం

ప్రతీ జడ్జికి శిక్షణ అవసరం • సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలి

- సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్
- దక్షిణ భారత న్యాయమూర్తుల ప్రాంతీయ సదస్సులో ప్రసంగం
- పాల్గొన్న తెలంగాణ హైకోర్టు సీజే అలోక్ అరాధే, ఇతర న్యాయమూర్తులు

సాక్షి, హైదరాబాద్: న్యాయమూర్తులు అంతర్నిర్మిత దురభిప్రాయాలను వదిలించుకోవాలని, రాజ్యాంగ నైతికతను అన్ని సమయాల్లో సమర్థించాల్సిన అవసరం ఉంటుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లు సూచించారు. నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ, తెలంగాణ హైకోర్టు శనివారం సంయుక్తంగా నిర్వహించిన దక్షిణ భారత న్యాయమూర్తుల ప్రాంతీయ సదస్సు మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో జరిగింది. ఈ సదస్సుకు హాజరైన న్యాయమూర్తులు, జిల్లా జడ్జిలనుద్దేశించి వారు మాట్లాడారు. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా మాట్లాడుతూ.. 'కేవలం లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశంతో న్యాయమూర్తులు ప్రయత్నించకుండా, సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకుని తీర్పుల్లో నాణ్యతను మరింత పెంచాలి. వీలైనంత త్వరిత పద్ధతిలో గుణాత్మక, సమర్థవంతమైన న్యాయాన్ని అందించాలి. బెయిల్ కోసం ఇంకా అనేకమంది నిందితులు సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి వస్తోంది. రాజ్యాంగంలోని అత్యంత ప్రాధాన్యమైన ఆర్టికల్ 21ని రక్షించడానికి మనం తీవ్రంగా కృషి చేయాలి. ఈ సోషల్ మీడియా యుగంలో మన పనితీరుపై ప్రజల పరిశీలన పెరిగిందన్న విషయాన్ని న్యాయమూర్తులు తెలుసుకోవాలి. న్యాయమూర్తులకు నిరంతర శిక్షణ ఎల్లప్పుడూ అవసరం. కిందిస్థాయి నుంచి సుప్రీంకోర్టు వరకు ఏ న్యాయమూర్తికైనా శిక్షణ అవసరమే. ఒక్కో రాష్ట్రంలో చట్టాల్లో మార్పులు ఉంటాయి. అన్నీ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది' అని పేర్కొన్నారు. జస్టిస్ ఉజ్జల్ భూయాన్ మాట్లాడుతూ.. 'ప్రజలకు న్యాయవ్యవస్థపై మరింత నమ్మకం కలిగేలా న్యాయమూర్తుల విధి నిర్వహణ ఉండాలి. న్యాయవ్యవస్థ తమకు ఓ రక్షణ కవచం అన్న భావన కల్పించాలి. సామాన్యుల విశ్వాసం చూరగొన్నప్పుడే న్యాయవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు. ఆ విశ్వసనీయత కోల్పోయిన రోజు ఈ వ్యవస్థ నిష్ప్రయోజనం. అంతిమంగా రాజ్యాంగ సారాంశం సమానత్వమే. పక్షపాతాలను పక్కకు పెట్టి పనిచేయాలి. న్యాయమూర్తులు ఉపాన్యాసాలు ఇవ్వడం మాని.. చట్ట ప్రకారం మాత్రమే తీర్పులు వెల్లడించాలి' అని సూచించారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ జస్టిస్ సుజోయ్ పాల్ తదితరులు మాట్లాడారు.



కృష్ణాతీరాన.... అభివృద్ధి పతాక

నాలుగేళ్లలోనే రూపురేఖలు మారిన విజయవాడ

నగరంలో మేజర్ ప్రాజెక్టులు... వాటికి చేసిన ఖర్చు

విజయవాడ నగరాభివృద్ధికి రూ. **1383** కోట్లు

అంబేడ్కర్ స్మృతి వనం: రూ.**400** కోట్లు

ఇంద్రకీలాద్రి అభివృద్ధి పనులు: రూ.**239.19** కోట్లు

జీజీహెచ్‌లో నాడు-నేడు ద్వారా అభివృద్ధికి : రూ. **170** కోట్లు

సూపర్ స్పెషాలిటీ బ్లాక్ నిర్మాణానికి: రూ.**150** కోట్లు

కృష్ణా నది వెంబడి రక్షణ గోడ నిర్మాణానికి: రూ.**394.27** కోట్లు

అందాల వాడగా తీర్చిదిద్దాం



బెజవాడను అందాల వాడగా తీర్చిదిద్దాం. నగరంలో జలకాలుష్యం తగ్గించేందుకు మూడు ప్రధాన కాలువలను శుభ్రం చేశాం. కెనాల్ బండ్స్‌ను సుందరీకరించాం, ప్లాస్టిక్ వినియోగం తగ్గేలా చేశాం. విజయవాడలో రోడ్లు, గ్రీనరీ, పార్కులను అభివృద్ధి చేశాం.

– స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కమిషనర్, వీఎంసీ

ట్రాఫిక్ కష్టాలను గట్టెక్కించాం



నగర వాసులకు ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కలిగించేలా ఫ్లైఓవర్లు నిర్మించాం. జాతీయ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చాం. నగరంలో రోడ్లు, పచ్చదనం చేపట్టాం. కృష్ణానది వెంబడి రక్షణ గోడ నిర్మించాం. పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తున్నాం.

– ఎస్.ఢిల్లీరావు, కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా

బెజవాడకు మణిహారం ఫ్లైఓవర్‌లు....

నగరవాసులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపేలా కొత్తగా నిర్మించిన జంట ఫ్లైఓవర్లు బెజవాడకు మణిహారంగా నిలుస్తున్నాయి. బెంజి సర్కిల్–1 ఫ్లైఓవర్ 48 స్పాన్లతో 1.470 మీటర్ల వెడల్పుతో(అప్రోచ్‌రోడ్లు సహా) 2.27 కిలోమీటర్ల పొడవుతో రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించారు.

- రెండోఫ్లైఓవర్ ఏడాదిన్నరలో పూర్తి చేయాలన్నది టార్గెట్. కానీ ఏడాదిలోనే అది అందుబాటులోకి వచ్చింది. దీని పొడవు 1.703 కిమీలు, స్పాన్లు 55, వెడల్పు 12.5 మీటర్లు. నిర్మాణానికి అయిన ఖర్చు రూ.96 కోట్లు.
- దీంతో పాటు బెంజిసర్కిల్ ఫ్లైఓవర్ వెస్ట్, ఈస్ట్ సైడ్ సర్వీస్ రోడ్డు పనులకు అడ్డంకిగా నిలిచిన భూసేకరణ సమస్య పరిష్కారమైంది. పశ్చిమం వైపు 2.47 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న సర్వీస్‌రోడ్డుకు రూ. 25కోట్లు ఖర్చు చేస్తున్నారు. తూర్పువైపు పెండింగ్‌లో ఉన్న 860మీటర్ల సర్వీస్‌రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి.
- బెంజి సర్కిల్‌నుంచి పోరంకి వరకు 6 కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు రూ. 15కోట్లతో చేపడుతున్నారు. ఇంకా గుణదల ఫ్లైఓవర్, రామవరప్పాడు రింగ్ రోడ్డు వద్ద ఫ్లైఓవర్ పనులకు మార్గం సుగమం అవుతోంది.
- గన్నవరం విమానాశ్రయం వద్ద హాఫ్ ఫ్లైఓవర్‌ను రూ. 23.77 కోట్లతో నిర్మించారు. హైదరాబాద్ హైవే నిర్మాణానికి అవరోధంగా నిలిచిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, అసంపూర్తి పనులను రూ17కోట్లతో చేపట్టారు.
- గ్రీన్ ఫీల్డ్ హైవే(విజయవాడ–ఖమ్మం)కు సంబంధించి భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరింది. త్వరలో పనులు ప్రారంభమవుతాయి. కనకదుర్గ ఫ్లైఓవర్‌కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను ఈ మధ్యనే ప్రారంభించారు.



ఫ్లైఓవర్ల రూపు రేఖలు

బెంజి సర్కిల్ మొదటి ఫ్లైఓవర్ పొడవు: **2.27** కి.మీ	బెంజి సర్కిల్ వెస్ట్, ఈస్ట్ సైడ్ సర్వీస్ రోడ్లకు వెచ్చించినది: రూ.**40** కోట్లు
దాని నిర్మాణానికి చేసిన ఖర్చు: రూ.**80** కోట్లు	గన్నవరం విమానాశ్రయం హాఫ్ ఫ్లైవర్ నిర్మాణానికి చేసిన ఖర్చు: రూ.**23.75** కోట్లు
బెంజిసర్కిల్ రెండవ ఫ్లైఓవర్ పొడవు: **1.703** కి.మీ	
నిర్మాణానికి చేసిన ఖర్చు: రూ. **96** కోట్లు	

బైపాస్‌లతో ట్రాఫిక్ కష్టాలకు చెక్



నగరానికి వచ్చే వాహనాలకు ఇక ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వెస్ట్, ఈస్ట్ బైపాస్ నిర్మాణాలు ఉపకరించనున్నాయి. విజయవాడ వెస్ట్ బైపాస్‌కు సంబంధించి 30 కిలోమీటర్ల పొడవునా ఆరు వరుసల రహదారి(చిన్న అవుటపల్లి నుంచి– గొల్లపూడి)ని రూ1148 కోట్లతో 2021 ఫిబ్రవరిలో ప్రారంభించారు. పనులు దాదాపు పూర్తయ్యాయి.

- గొల్లపూడి నుంచి చినకాకాని వరకు 17.88కి.మీ పొడవున రహదారి పనులు, కృష్ణా నదిపై ఐకానిక్ వంతెన పనులు వేగంగా సాగుతున్నాయి. విజయవాడ తూర్పు వైపు నిర్మించతలపెట్టిన బైపాస్
- కృష్ణా జిల్లా పొట్టి పాడు నుంచి గుంటూరు జిల్లా కాజ వరకు 49.3 కిలోమీటర్ల మేర నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. కృష్ణానదిపైన 3.750 కిలోమీటర్ల పొడవుతో ఐకానిక్ వంతెన నిర్మించనున్నారు. దీనికోసం రూ4607.80కోట్లు వెచ్చించనున్నారు.

బైపాస్ పనుల వివరాలు

వెస్ట్ బైపాస్ : ప్యాకేజీ-3 (చిన్న అవుటపల్లి - గొల్లపూడి) పొడవు: 30కి.మీ దీనికోసం ఖర్చు చేస్తున్న మొత్తం: రూ **1148** కోట్లు

ప్యాకేజీ-4(గొల్లపూడి-చినకాకాని) పొడవు: **17.88** కిమీ

కృష్ణా నదిపై ఆరువరుసల బ్రిడ్జి పొడవు: 3.12 కి.మీ దీనికోసం వెచ్చిస్తున్న నిధులు: రూ.**757** కోట్లు

ఈస్ట్ బైపాస్ పొడవు: **49.3** కి.మీ

కృష్ణా నదిపై నిర్మించే బ్రిడ్జి పొడవు: 3.750 కి.మీ అంచనా వ్యయం మొత్తం: రూ. **4607.80** కోట్లు

పచ్చదనం కనువిందు



అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు : రూ. **1383** కోట్లు

రోడ్డు పనులకు: రూ. **300** కోట్లు

డ్రైన్‌లు, యూజీడీ పనులకు : రూ. **300** కోట్లు

వాటర్ సరఫరా కోసం : రూ.**375** కోట్లు

వీధి లైట్ల కోసం : రూ. **16** కోట్లు

సుందరీకరణ, కాలువల ప్రక్షాళనలకు : రూ.**127** కోట్లు

మురుగునీటి శుద్ధికి : రూ. **89** కోట్లు

భవనాల నిర్మాణానికి: :రూ. **123** కోట్లు

ఇతర పనులకు: రూ. **23** కోట్లు

ముంపు నుంచి ఉపశమనం

నగరంలోని కృష్ణానదీతీరవాసులు ఎన్నో దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న ముంపు సమస్యనుంచి ఉపశమనం కలిగించారు. కనకదుర్గమ్మ వారధి నుంచి కోటినగర్ వరకూ రక్షణగోడ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం వారధినుంచి పద్మావతి ఘాట్ నుంచి రక్షణ గోడ పనులు సాగుతున్నాయి. మొదటి దశలో రూ.93.22 కోట్లు, రెండో దశలో రూ. 180.24 కోట్లు, మూడో దశలో రూ. 120.81 కోట్లు కలిపి మొత్తమ్మీద రూ394.27 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రిటైనింగ్ వాల్ వెంబడి రెండు దశల్లో రూ.33.39కోట్లతో బ్యూటిఫికేషన్ పనులు జరగనున్నాయి. గ్రీనరీ, పార్కులు, వాకింగ్, సైకిల్ ట్రాక్‌తో అందంగా తీర్చిదిద్దుతున్నారు. కాలువలపై రూ. 31కోట్లతో ఏడు వంతెనలు నిర్మించారు.



ఆధ్యాత్మిక విహారం

కృష్ణా నదిలో జల విహారానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. నదీ తీరంలోని ఆలయాలు, పర్యాటక ప్రదేశాలను కలుపుతూ టెంపుల్ టూరిజంకు రూపకల్పన చేశారు. కృష్ణా నదిలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ జలవిహారం చేస్తూ 82 కిలోమీటర్ల వరకూ ప్రయాణం చేయటం ద్వారా ఎనిమిది ప్రాంతాలను కవర్ చేసే విధంగా ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ సంస్థ చర్యలు తీసుకొంటోంది. ఇందుకోసం దుర్గఘాట్‌నుంచి అమరావతి వరకు ఐదు ప్రదేశాలను కలుపుతూ ఓ సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నారు. ముక్త్యాల నుంచి అమరావతికి నాలుగు ప్రదేశాలను కలుపుతూ ఇంకో సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నారు. జెట్టీలలోనే భోజనం, అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకొంటున్నారు. పిల్లలకోసం ఆట పరికరాలు, ఎమ్యూజ్‌మెంట్ పార్కులు, ఓపెన్‌గేమ్స్, ఎడ్వంచర్ గేమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు.



ప్రతిపాదనలు ఇలా...

రెండు యాంత్రీకరణ బోట్లు కొనుగోలుకు : రూ.**22** కోట్లు

ఏడు ప్రాంతాల్లో జెట్టీల నిర్మాణం, సౌకర్యాలకోసం : రూ. **24** కోట్లు

రూఫ్ టాప్ సోలార్ పవర్ చార్జింగ్ స్టేషన్ల కోసం: రూ.**4** కోట్లు

మొత్తం అయ్యే ఖర్చు : రూ .**50** కోట్లు

అద్భుతంగా... అంబేడ్కర్ స్మృతివనం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బెజవాడ స్వరాజ్య మైదానంలో నిర్మిస్తున్న అంబేడ్కర్ స్మృతి వనం పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రపంచస్థాయి పర్యాటకులను సైతం ఆకర్షించేలా 125 అడుగుల భారీ అంబేడ్కర్ విగ్రహం ఠీవిగా నిలిచింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్వయంగా ఈ ప్రాజెక్టును పర్యవేక్షించారు. జనవరి19న ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఎత్తు : **125** అడుగులు	విగ్రహం నిర్మాణం లోపల (ఆర్మేచర్)కు వాడిన స్టీలు : **398** మెట్రిక్ టన్నులు
కింద బేస్ (ఫెడస్టల్ ఎత్తు) : **85** అడుగులు	మొదటి దశలో మంజూరైన నిధులు : రూ.**268.46** కోట్లు
ఫెడస్టల్ సైజు: **3481** చదరపు అడుగులు	రెండో దశలో మంజూరైన నిధులు: రూ.**106.64** కోట్లు
ఫెడస్టల్‌తో కలిపి విగ్రహం మొత్తం ఎత్తు: **210** అడుగులు నిర్మించే గదులు: జీ ప్లస్‌టు	పనులు ప్రారంభం : మార్చి 21, 2022
విగ్రహానికి వాడిన బ్రాంజ్: **120** మెట్రిక్ టన్నులు	జాతికి అంకితం: జనవరి 19

పర్యాటకులు సందర్శించేందుకు గుర్తించిన ప్రాంతాలు

జిల్లా	ప్రదేశం	ప్రాముఖ్యత
1. ఎన్టీఆర్	బరం పార్కు (దుర్గా ఘాట్)	శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం
2. ఎన్టీఆర్	భవానీ ఐలాండ్	ప్రముఖ పర్యాటక ప్రదేశం
3. ఎన్టీఆర్	పవిత్ర సంగమం	కృష్ణా, గోదావరి నదులు కలిసే పవిత్ర ప్రదేశం
4. గుంటూరు	వైకుంఠపురం	వెంకటేశ్వర స్వామి దేవస్థానం
5. గుంటూరు	అమరావతి	అమరలింగేశ్వర స్వామి
6. గుంటూరు	చింతపల్లి	ఆంజనేయస్వామిదేవాలయం
7. ఎన్టీఆర్	వేదాద్రి	శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం
8. ఎన్టీఆర్	ముక్త్యాల	శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి ఆలయం(శివాలయం)

నగరాభివృద్ధిపై మహానేత చెరగని ముద్ర

విజయవాడ నగర అభివృద్ధిపై మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చెరగని ముద్ర వేశారు. ఆయన ఐదేళ్ల పాలనలో నగరాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. పేదలకు జేఎన్‌యూఆర్ఎం కింద గృహాలు నిర్మించి అందజేశారు. నగర శివారులో వైఎస్సార్ కాలనీ నిర్మించారు. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చనమోలు వెంకట్రావు పేరుతో మిల్క్ ప్రాజెక్టు వద్ద ఫ్లై ఓవర్ నిర్మించారు. రైల్వే స్టేషన్ రోడ్డు, గుణదల పడవల రేవును కలుపుతూ 6 కిలో మీటర్ల మేర బీఆర్టీఎస్ రోడ్డు నిర్మించారు. అజిత్‌సింగ్ నగర్ బుడమేరు వరద నివారణకు కట్ట నిర్మించారు.

సీఎం వైఎస్ జగన్ హయాంలో...

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలందరికీ ఇళ్లు పేరుతో ఎన్టీఆర్ జిల్లాలో తొలి విడతలో 1.07లక్షల మందికి ఇళ్లు మంజూరు చేశారు. వాటిలో 14,995 ఇళ్ల నిర్మాణం పూర్తయి గృహ ప్రవేశాలు చేశారు. కాల్వ గట్లు, ప్రభుత్వ స్థలాల్లో , రోడ్ల పక్కన ఆవాసం ఉంటున్న వారిని తొలగించి వాంబే కాలనీలో ఇళ్లు కేటాయించారు. పటేల్ నగర్ ప్రకాష్ నగర్, సుందరయ్య నగర్, నేతాజీ కాలనీ, రాధానగర్, రాజీవ్‌నగర్, వడ్డెర కాలనీ, నందా వారి కండ్రిక ప్రాంతాల్లో గతంలో కార్పొరేషన్ 13,915 ఇళ్లు నిర్మించి కొన్నింటినే రిజిస్ట్రేషన్ చేశారు.

టీడీపీలో గ్రాఫిక్స్‌తోనే సరి...

టీడీపీ ప్రభుత్వం విజయవాడ అభివృద్ధిపై శీత కన్నేసింది. అమరావతి రాజధాని పేరుతో గ్రాఫిక్స్‌తోనే ప్రజలను మభ్య పెట్టి కాలయాపన చేసింది. విజయవాడకు సంబంధించి ప్రధాన ఫ్లై ఓవర్లు, రోడ్లు, ట్రాఫిక్ సమస్య గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. టీడీపీ హయాంలో ప్రారంభమైన కనకదుర్గ ఫ్లై ఓవర్ పూర్తి చేయకుండా కాలం వెళ్లదీసింది. బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పూర్తి చేయాలనిగానీ, నగరానికి నలువైపుల నుంచి పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రోడ్లను జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలన్న ఆలోచనే చేయలేదు. ఐదేళ్ల పాటు గ్రాఫిక్స్‌తో ప్రజల కళ్లకు గంతలు కట్టారు. ఈవెంట్లతో పబ్బం గడుపుకున్నారు. గత టీడీపీ హయాంలో అభివృద్ధి పేరుతో మాయ చేసిన వైనాన్ని, ఈ ప్రభుత్వం ఫ్లై ఓవర్లు, వెస్ట్, ఈస్ట్ బైపాస్, నగరంలో రోడ్లు, కాల్వల ప్రక్షాళన, పచ్చదనం వంటి పనులు చేపట్టిన తీరు చూసి నిజమైన అభివృద్ధి అంటే ఇది అని చర్చించుకుంటున్నారు.

సరికొత్తగా ఇంద్రకీలాద్రి

ఇప్పటికే సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న ఇంద్రకీలాద్రిపై మరిన్ని అభివృద్ధి పనులకు సీఎం వైఎస్ జగన్ ఇటీవలే ప్రారంభోత్సవాలు, కొత్తవాటికి శంకుస్థాపన చేశారు. కనకదుర్గానగర్ గోశాల వద్ద రూ. 216.05 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, రూ. 23.145కోట్లతో పూర్తయిన పనులను ప్రారంభి



ప్రారంభించిన పనులు

- రూ. **560** కోట్లతో నిర్మించిన మల్లేశ్వర స్వామి ఆలయం
- రూ. **4.25** కోట్లతో చేపట్టిన ఇంద్రకీలాద్రి కొండ రక్షణ పనులు
- రూ. **3.25** కోట్లతో ఏర్పాటు చేసిన ఎల్‌టీ ప్యానల్ బోర్డు, ఎనర్జీ, వాటర్ మేనేజ్‌మెంట్ స్కాడా పనులు
- రూ. **3.87** కోట్లతో పుష్కరాల్లో కూల్చేసిన ఎనిమిది ఆలయాలు
- రూ. **5.66** కోట్లతో పాతపాడు గ్రామంలో నిర్మించిన 1 మెగావాట్ సోలార్ విద్యుత్ కేంద్రం
- రూ. **23** లక్షలతో రూపొందించిన కొండ దిగువన బొడ్డు బొమ్మ
- రూ. **28** లక్షలతో అమ్మవారి పాత మెట్లమార్గంలో నిర్మించిన ఆంజనేయస్వామి, వినాయక స్వామి ఆలయాలు

శంకుస్థాపన చేసినవి..

చేపట్టాల్సిన పని	వెచ్చించనున్న నగదు
అన్నప్రసాద భవనం	రూ. 30 కోట్లు
ప్రసాదం పోటుభవనం	రూ. 27కోట్లు
ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్	రూ. 13కోట్లు
రాజగోపురం మెట్లు	రూ. 15కోట్లు
అదనపు క్యూ కాంప్లెక్స్	రూ. 23.50 కోట్లు
మహారాజ ద్వారం	రూ. 7.75కోట్లు
పూజా మండపం	రూ. 7కోట్లు
మహామండపం క్యూకాంప్లెక్స్‌గా మార్పు	రూ. 18.30కోట్లు
నూతన కేశ ఖండన శాల	రూ. 19 కోట్లు
గోశాల ఆధునీకరణ	రూ. 10కోట్లు
కొండపై యాగశాల	రూ. 5కోట్లు
మల్టీ లెవెల్ కారు పార్కింగ్ స్థలం	రూ. 33కోట్లు
మొత్తం	రూ. 216.05 కోట్లు



బందరు తీరంలో.. త్వరలో లంగరు

పోర్టు ఎప్పుడెప్పుడు ఎలా..?

- 1590 నుంచి ఎగుమతి దిగుమతులతో మచిలీపట్నం పోర్టు కళకళ..
- 1970 నుంచి నిలిచిపోయిన పోర్టు కార్యకలాపాలు
- బందరు వాసుల చిరకాల వాంఛను తీరుస్తూ దివంగత సీఎం వైఎస్ 2008 ఏప్రిల్‌లో శంకుస్థాపన
- ఆయన మరణానంతరం అటకెక్కిన పోర్టు పనులు
- ఎన్నికలకు నెలన్నర ముందు ఎటువంటి అనుమతులు లేకుండా 2019లో చంద్రబాబు మరోసారి శంకుస్థాపన
- దీనికి భిన్నంగా ఇప్పుడు అన్ని అనుమతులతో పనులు ప్రారంభించిన సీఎం జగన్
- రూ.11,464 కోట్ల వ్యయంతో 116 మిలియన్ టన్నుల సామర్థ్యంతో పోర్టు నిర్మాణం ప్రారంభం
- తొలిదశలో రూ.5,254 కోట్ల పెట్టుబడితో పోర్టు పనులకు గత మే 22న శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి జగన్
- 2,075 ఎకరాల్లో నాలుగు బెర్తులతో 35 మిలియన్ టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- పోర్టును జాతీయ రహదారితో అనుసంధానిస్తూ 6.5 కి.మీ మేర నాలుగులైన్ల రహదారి నిర్మాణం
- అలాగే.. ఏడు కి.మీ రైల్వేలైన్ కూడా నిర్మాణం
- ఈ పోర్టుతో రాష్ట్రంలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణకు ప్రయోజనం
- దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 25,000 మందికి ఉపాధి

ప్రాజెక్టు పూర్తి వ్యయం	పూర్తిస్థాయి సామర్థ్యం
₹ 11,464 కోట్లు	116 ఎంఎంటీపీఏ
తొలిదశ పోర్టు సామర్థ్యం	బెర్తులు
35 ఎంఎంటీపీఏ	2,075 ఎకరాల్లో నాలుగు బెర్తులతో నిర్మాణం

కార్యకలాపాలు ప్రారంభం
2025 ప్రారంభం నాటికి

శరవేగంగా పోర్టు నిర్మాణ పనులు

- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం
- పీవీడీతో భూమిని పటిష్టం చేస్తున్న అధికారులు
- ఇప్పటికే నార్త్‌బ్రేక్ నిర్మాణం పూర్తి
- అలాగే, 70 శాతం పూర్తయిన సౌత్‌బ్రేక్ వాటర్ పనులు
- ఏడు నెలల్లో 12 శాతం పనులు పూర్తిచేసి రికార్డు సృష్టించిన ఏపీ మారిటైమ్ బోర్డు



పోర్టు ప్రాంతంలో ఏర్పాటవుతున్న విద్యుత్ సబ్ స్టేషన్



శరవేగంగా సాగుతున్న బెర్త్ ఫిల్లింగ్ పనులు

కృష్ణాజిల్లా మచిలీపట్నం వాసుల చిరకాల స్వప్నం శరవేగంగా వాస్తవ రూపంలోకి వస్తోంది. దక్షిణాసియాకు అత్యంత సమీప ముఖ ద్వారంగా ఉన్న ఈ పోర్టు నిర్మాణ పనులు పరుగులు పెడుతున్నాయి. ప్రారంభించిన ఏడు నెలల్లోనే కీలకమైన బ్రేక్ వాటర్ పనులను పూర్తిచేయడం ద్వారా ఈ పోర్టు నిర్మాణంపై తన చిత్తశుద్ధిని రాష్ట్ర ప్రభుత్వం చాటుకుంటోంది. ప్రత్యక్షంగా.. పరోక్షంగా 25,000 మందికి ఉపాధి కల్పించే ఈ పోర్టు.. 2025 ఆరంభానికల్లా పూర్తయ్యేలా పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి.

– సాక్షి, అమరావతి

బందరు పోర్టు తొలిదశ కింద రూ.5,254 కోట్లతో నాలుగు బెర్తుల నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్ మే 22, 2023న భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. అన్ని అనుమతులు తీసుకుని నిర్మాణ పనులు ప్రారంభించడంతో పనులు పరుగులు పెడుతున్నాయి. ఇప్పటికే నార్త్‌బ్రేక్ వాటర్ నిర్మాణం పూర్తికాగా, సౌత్‌బ్రేక్ వాటర్ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయి. అలాగే, రెండు బెర్తుల నిర్మాణ పనులూ ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ పోర్టు నిర్మాణం ద్వారా తెలంగాణ రాష్ట్రంతో పాటు మన రాష్ట్రంలోని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రజలు ప్రయోజనం పొందనున్నారు. ఎరువులు, బొగ్గు, వంట నూనెలు, కంటైనర్ల దిగుమతులకు ఈ పోర్టు అనువుగా ఉంటుందని అంచనా వేయగా.. వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్, సిమెంట్ క్లింకర్, గ్రానైట్ బ్లాక్స్, ముడి ఇనుము, కంటైనర్ల ఎగుమతికి ప్రయోజనకరంగా ఉంటుందని కూడా అంచనా. ఈ పోర్టు అందుబాటులోకి రావడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 25,000 మందికి ఉపాధి లభించనుంది.

నూతన సాంకేతిక పరిజ్ఞానంతో..

ఇక రాష్ట్రంలో నిర్మిస్తున్న నాలుగు పోర్టుల్లో మచిలీపట్నం పోర్టు నిర్మాణం అత్యంత సవాలుతో కూడుకున్నది. ఎందుకంటే.. ఇక్కడ సముద్రంలో ఇసుక మేటలు ఎక్కువగా ఉండడంతో పాటు తీరప్రాంతం కూడా ఇసుకతో ఉండటంతో భారీ కట్టడాల నిర్మాణానికి అనువుగా ఉండదు. ఇందుకోసం అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేలను పటిష్టపరుస్తున్నారు. 2,075 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ ప్రాంతాన్ని ప్రీఫ్యాబ్రికేటెడ్ వర్టికల్ డ్రెయిన్స్ (పీవీడీ) విధానంలో భూమిలోంచి నీటిని తోడి ఆ స్థానంలో మట్టిని పంపి భారీ కట్టడాలకు అనువుగా తీర్చిదిద్దుతున్నారు. అదే విధంగా 52 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఇసుకను తోడిపోయడం ద్వారా భారీ ఓడలు నిలుపుకునే విధంగా సముద్రాన్ని డ్రెడ్జింగ్ చేస్తున్నారు. ఇందుకోసం ఆస్ట్రేలియా నుంచి అత్యాధునిక డ్రెడ్జింగ్ మిషన్లను తీసుకొస్తున్నారు. ఏడు నెలల కాలంలోనే 12 శాతం నిర్మాణ పనులను పూర్తిచేయడం ద్వారా ఏపీ మారిటైమ్ బోర్డు రికార్డు సృష్టించింది.

తండ్రి కోరికను నెరవేరుస్తున్న తనయుడు..



వేగంగా కొనసాగుతున్న అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణ పనులు

నిజానికి.. మచిలీపట్నం పోర్టు పునరుద్ధరణ అనేది స్థానిక ప్రజల చిరకాల స్వప్నమంటూ 2004 తర్వాత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి దృష్టికి స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని తీసుకెళ్లారు. వారి కోరికను నెరవేర్చే విధంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బందరు పోర్టు నిర్మాణానికి 2008, ఏప్రిల్ 23న శంకుస్థాపన చేశారు. వైఎస్ మరణానంతరం ఈ ప్రాజెక్టు అటకెక్కింది. 2014 తర్వాత చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో ఈ ప్రాజెక్టు గురించి ఏమాత్రం పట్టించుకోకుండా 2019 ఎన్నికలకు కేవలం నెలన్నర ముందు కొబ్బరికాయ కొట్టి మమ అనిపించారు. కానీ, దీనికి భిన్నంగా ప్రసుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులు సమకూర్చడం దగ్గర నుంచి అన్ని అనుమతులు వచ్చిన తర్వాతే నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం.. సీఎం పదవి చేపట్టిన ఏడాదిలోపే 2020 ఫిబ్రవరి 4న మచిలీపట్నం పోర్టు డెవలపమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక కంపెనీ ఏర్పాటుచేశారు. రూ.5,254 కోట్లతో పోర్టు నిర్మాణానికి పరిపాలన అనుమతులను మంజూరు చేయడమే కాకుండా జగన్ సర్కారు నిధులను కూడా సమకూర్చింది. ఆ తర్వాత ఈ పోర్టు నిర్మాణానికి సంబంధించి రూ.3,668.83 కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభించడానికి టెండరు దక్కించుకున్న మేఘా ఇంజనీరింగ్‌తో 2023, ఫిబ్రవరి 26న ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కీలకమైన పర్యావరణ అనుమతులు కూడా 2023, ఫిబ్రవరి 28న వచ్చాయి. ఇలా అన్ని అనుమతులు వచ్చిన తర్వాతే పనులు ప్రారంభించడమే కాక ఆ పనులు వేగంగా జరుగుతుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

భారీ ఓడలు నిలిచేలా నిర్మాణం..



మచిలీపట్నం పోర్టు నిర్మాణం అత్యంత సవాలుతో కూడుకున్నది. భారీ ఓడలు నిలిచే విధంగా రాష్ట్రంలోని నాలుగు ఓడ రేవులను అభివృద్ధి చేస్తున్నాం. దేశంలో ఓడరేవుల సగటు లోతు 7–8 మీటర్లు ఉండగా, ఇప్పుడు నిర్మిస్తున్న ఈ పోర్టుల్లో 16–18 మీటర్ల లోతు ఉండేలా నిర్మిస్తున్నాం. దీంతో భారీ ఓడలు రావడమే కాకుండా సరుకు రవాణా కూడా పెరుగుతుంది. హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యాపారం మొత్తం ఇప్పుడు మచిలీపట్నానికే వస్తుంది.

– రవీంద్రనాథ్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ, ఏపీ మారిటైమ్ బోర్డు

2025 నాటికి రెడీ..



అన్ని అనుమతులు ముందుగానే తీసుకోవడంతో నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఏడు నెలల్లోనే 12 శాతం పనులు పూర్తిచేశాం. 6.5 కి.మీ కాంపౌండ్ వాల్ నిర్మాణం, నాలుగు బిల్డింగ్‌లు, జాతీయ రహదారి 216కు అనుసంధానం చేస్తూ 6.5 కి,మీ రోడ్డు అనుసంధానం వంటి పనులు వేగంగా జరుగుతున్నాయి. రెండు బెర్తులకు సంబంధించి ఈ పైల్స్ నిర్మాణ ప్రక్రియ ప్రారంభమైంది. 2025 ప్రారంభం నాటికి ఈ పోర్టును అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుని పనులు చేస్తున్నాం.

– ఎం. దయాసాగర్, ఎండీ, మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

సంతోషంగా ఉంది..



బందరు ప్రాంత అభివృద్ధి ఈ పోర్టు నిర్మాణంతో సాకారం కానుంది. పోర్టు నిర్మాణానికి నాకున్న భూమిని ఇవ్వడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంత అభివృద్ధిలో పాలు పంచుకునే అవకాశం నాకు కలిగింది. భావితరాల మేలు కోసం మాజీమంత్రి పేర్ని నాని చేసిన కృషి ఫలించింది.

– పిప్పళ్ల వెంకటేశ్వరరావు, పోతేపల్లి, బందరు మండలం

గర్వంగా ఉంది..



సొంత ఊరు అభివృద్ధికి కీలకమైన బందరు పోర్టు నిర్మాణంలో భాగస్వామి కావడం ఆనందంగాను, గర్వంగాను ఉంది. నేను ఉద్యోగ రీత్యా ఢిల్లీలో ఉండేవాడిని. కానీ, ఈ పోర్టు నిర్మాణంలో నా వంతు కృషిచేయాలన్న తలంపుతో మచిలీపట్నంకు బదిలీ చేయించుకున్నా. బందరు పోర్టును జాతీయ రహదారికి అనుసంధానించే పనిలో పాలుపంచుకుంటున్నా. త్వరలో ఈ ప్రాంత ప్రజల కల సాకారం కానుంది.

– బి.నాగసూర్య చంద్ర, అసిస్టెంట్ మేనేజర్, రైట్స్ సంస్థ



'దేశం'లో ధనస్వామ్యం

- పైసలుంటేనే టీడీపీలో సీట్ల కేటాయింపు..
- పార్టీ కోసం ఎంతచేసినా పట్టించుకోని చంద్రబాబు
- ఆది నుంచి జెండా మోసిన నేతలకు ఛీత్కారాలు

సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీ పేదల కోసమే పుట్టిందంటూ తరచూ చెప్పే చంద్రబాబు ఎన్నికల్లో సీట్లు మాత్రం పెత్తందారులకే కట్టబెడుతున్నారు. ఇందుకోసం మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసి ఆ జెండానే నమ్ముకున్న వారిని పూచికపుల్లలా తీసిపారేస్తున్నారు. ధనబలం ఉన్న వారికే ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఇస్తామని, ఇందులో మరో ఆలోచనకే తావులేదని ఆయన కుండబద్దలు కొడుతున్నారు. అభ్యర్థులను ఎంపిక చేసేందుకు నిర్వహిస్తున్న సమావేశాల్లో ఆయన ఇదే విషయాన్ని స్పష్టంచేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ఒక సీనియర్ నేత ఇటీవల చంద్రబాబును కలిసి పార్టీని నిలబెట్టేందుకు తాను ఎంతలా కష్టపడ్డానో చెప్పి ఈసారి పోటీచేసే అవకాశం ఇవ్వాలని కోరినప్పుడు ఎవరికి పడితే వారికి సీట్లు ఇవ్వడం సాధ్యంకాదని ఆయన తెగేసి చెప్పారు. పోటీ చేసేవాళ్లు బయట వాళ్లా, పార్టీ వాళ్లా అనేది ముఖ్యం కాదని డబ్బు ఖర్చు పెట్టగలిగే వాళ్లకే సీట్లు ఇస్తానని కుండబద్దలు కొట్టినట్లు చెబుతున్నారు. పార్టీ వ్యూహ రచన సమావేశాల్లోనూ చంద్రబాబు, ముఖ్య నేతలు ఇదే సూత్రాన్ని ప్రామాణికంగా తీసుకుంటున్నారు. అభ్యర్థుల అన్వేషణ, ఎంపికలోనూ దీన్నే పాటిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీలో ఇప్పుడు చాలాచోట్ల కొత్త పెత్తందారుల ముఖాలే కనిపిస్తున్నాయి. ఎన్ఆర్ఐలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చంద్రబాబు గేట్లు బార్లా తెరిచేశారు. పార్టీ ఫండ్ ఇవ్వండి, సీట్లు తీసుకోండని టీడీపీ సీనియర్లు బడాబాబులకు ఓపెన్ ఆఫర్ ఇస్తున్నారు. వలలో పడిన వారిని చంద్రబాబు వద్దకు తీసుకెళ్తున్నారు. బాబు చేసే ఈ ధన యజ్ఞంలో పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలో ఉన్న నేతలూ కొట్టుకుపోయే పరిస్థితి దాపురించిందని పార్టీనే నమ్ముకున్న సీనియర్లు వాపోతున్నారు.

డబ్బులేదని నానికి ఝలక్.. తమ్ముడికి ఛాన్స్..

ఇక విజయవాడ సిట్టింగ్ ఎంపీ కేశినేని ప్రస్తుతం డబ్బు ఖర్చుచేసే పరిస్థితి లేదని తెలియడంతో చంద్రబాబు ఆయన్ను అవమానకర రీతిలో పక్కన పెట్టేశారు. ఎంపీగా ఉన్నా ఆయన్ను పార్టీ కార్యక్రమాలకు పిలవడంలేదు. చోటామోటా నేతలతో ఆయన్ను తిట్టిస్తున్నారు. పొమ్మనకుండా పొగబెట్టి పార్టీ నుంచి బయటకు వెళ్లే పరిస్థితి సృష్టించారు. నాని స్థానంలో ఆయన సోదరుడు కేశినేని చిన్నికి విజయవాడ ఎంపీ సీటు ఇస్తానని చంద్రబాబు ఇటీవల స్పష్టంచేశారు. రూ.100 కోట్లకుపైగా డబ్బును ఖర్చుపెట్టేందుకు ఆయన సిద్ధపడడంతో చిన్నికి అవకాశమిచ్చారు. రియల్ ఎస్టేట్‌లో బాగా డబ్బు సంపాదించి, సొంత అన్నతోనే విభేదించిన చిన్ని చివరికి ఆయనకే వెన్నుపోటు పొడిచి సీటు తెచ్చుకున్నారనే ప్రచారం టీడీపీలోనే విస్తృతంగా జరుగుతోంది.

గుంటూరు బరిలో విద్యా సంస్థల అధినేత!

గుంటూరు పశ్చిమ అసెంబ్లీ స్థానంలో పార్టీ కోసం ఇప్పటివరకూ పనిచేసిన నేతలను కాదని ఎన్ఆర్ఐ ఉయ్యూరు శ్రీనివాస్‌ను తెరపైకి తీసుకొచ్చారు. ఆయన చంద్రబాబు చేతుల మీదుగా ప్రజలకు పండుగ కానుకలు ఇస్తామని మభ్యపెట్టి తొక్కిసలాటలో ముగ్గురి మృతికి కారణమయ్యారు. అలాగే, గుంటూరు ఎంపీ స్థానం నుంచి భాష్యం విద్యా సంస్థల యజమాని రామకృష్ణను పోటీచేయించే ప్రయత్నం చేస్తున్నారు. ఆయనతో పాటు మరికొందరు బడా బాబుల కోసం చంద్రబాబు గేలం వేస్తున్నారు.

- కాకినాడ పార్లమెంట్ స్థానం కోసం మొదటి నుండి మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తనయుడు జెడ్పీ మాజీ చైర్మన్ నవీన్‌కుమార్‌ను కాదని వ్యాపారవేత్త సానా సతీష్‌కు సీటు ఇవ్వాలని చూస్తున్నారు.
- తుని అసెంబ్లీ స్థానంలో ఏళ్ల తరబడి టీడీపీ జెండా మోసిన కృష్ణుణ్ణి నిర్దాక్షిణ్యంగా పక్కనపెట్టి యనమల రామకృష్ణుడు కుమార్తె దివ్యకు సీటు కట్ట బెడుతున్నారు.
- రాజానగరంలో మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేశ్‌ను తప్పించి ఆర్థికంగా స్థితిమంతుడైన మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కర రామారావు తనయుడు వెంకటరమణను ఇన్‌ఛార్జిని చేశారు.
- అమలాపురం ఎస్సీ రిజర్వు స్థానంలో మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును కాదని ఆర్థికంగా ధన బలం ఉన్న అయితాబత్తుల సత్యశ్రీకి సీటు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.
- చివరికి పెద్దాపురం సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను కూడా కాదని కమ్మ సామాజికవర్గానికి చెందిన ధనవంతుడు, కాంట్రాక్టర్ చంద్రమౌళికి సీటు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

సొంత కుటుంబానికే ఓటు..

ఉమ్మడి విశాఖ జిల్లాలోనూ పెత్తందారులకే సీట్లు కట్టబెట్టేందుకు చంద్రబాబు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో గండి బాబ్జి స్థానంలో తన కుటుంబానికి చెందిన 'గీతం' భరత్‌ను రంగంలోకి దించేందుకు చంద్రబాబు రంగం సిద్ధంచేసినట్లు తెలుస్తోంది.

తెరపైకి ఎన్ఆర్ఐలు

- విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న కోళ్ల అప్పలనాయుడు కుటుంబాన్ని కాదని ఎన్ఆర్ఐ కొంప కృష్ణను రంగంలోకి దించారు. తనదే సీటని చెప్పుకుంటూ ఆయన నియోజకవర్గంలో పనిచేసుకుంటూ వెళ్తున్నారు.
- నెల్లిమర్లలో మాజీమంత్రి పతివాడ నారాయణ స్వామిని కాదని బంగార్రాజు అనే వ్యక్తికి ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు.
- పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నుంచి మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు కుటుంబాన్ని పక్కనపెట్టి ఎన్ఆర్ఐ గోనెల విజయచంద్రను తెరపైకి తెచ్చారు.
- కృష్ణాజిల్లా గుడివాడలో రావి వెంకటేశ్వరరావు కుటుంబం ఎన్టీఆర్ నాటి నుంచి టీడీపీని అంటి పెట్టుకుని ఉంది. ఇప్పుడు డబ్బులేదనే కారణంతోనే రావిని పక్కకు నెట్టి ఎన్ఆర్ఐ వెనిగళ్ల రాముని ఇన్‌ఛార్జిగా ప్రకటించారు. రాముకున్న అర్హత కేవలం ధన బలం మాత్రమేనని, డబ్బు లేకపోవడంవల్లే తనను దూరం పెట్టారని రావి వెంకటేశ్వరరావు వాపోతున్నారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 7-1-2024





వైరల్



ప్రౌడ్ మూమెంట్

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల వర్చువల్‌గా ప్రారంభించిన జాల్నా–ముంబై వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు లోకో–పైలట్ అయిన కల్పన ధనవత్ సోషల్ మీడియా అట్రాక్షన్‌గా మారింది. 27 సంవత్సరాల కల్పన ఇంజినీరింగ్ పూర్తి చేసిన తరువాత అసిస్టెంట్ లోకో–పైలట్‌గా చేరింది. ట్రైన్ ప్రారంభోత్సవ సమయంలో కల్పన సెలబ్రిటీగా మారింది. సెల్‌ఫోన్‌లో ఆమె ఫొటోలు తీసుకోవడానికి ప్రయాణికులు పోటీ పడ్డారు. 'ప్రౌడ్ మూమెంట్: గర్ల్ ఫ్రమ్ పూలంబ్రీ బికమ్స్ ది ఫస్ట్ ఉమన్ లోకో–పైలట్ ఆఫ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్' కాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. మరోవైపు 'ఎక్స్‌చేంజింగ్ ఆఫ్ సిగ్నల్స్ బిట్వీన్ లోకో– పైలట్ అండ్ అసిస్టెంట్ లోకో – పైలట్ ఆఫ్ జాల్నా–ముంబై ఎక్స్‌ప్రెస్' కాప్షన్‌తో రైల్వేశాఖ పోస్ట్ చేసిన కదులుతున్న ట్రైన్ వీడియో కూడా ఆట్టుకుంటోంది.

ష్... సైలెన్స్ డ్యాన్స్

పెళ్లి బరాత్ (ఊరేగింపు) అనగానే చెవులు చిల్లులు పడే భయానక సౌండ్స్, చుట్టుపక్కల వాళ్లకు కలిగే డిస్ట్రబెన్స్ గుర్తుకు వస్తాయి. అసలు సౌండ్ లేకుండా బరాత్ ఉంటే ఎలా ఉంటుంది? 'అదెలా సాధ్యమండీ?' అనే వాళ్లకు ఈ పెళ్లి బరాతే సమాధానం. ఈ పెళ్లి బరాత్‌లో పాటలు ఉన్నాయి. ధూమ్ ధామ్ డ్యాన్స్‌లు ఉన్నాయి. అయితే అన్నీ సైలెంట్‌గానే. 'డ్యాన్సులంటే సైలెంట్‌గా చేయవచ్చు. మరి పాటలను ఎలా సైలెంట్‌గా ప్లే చేస్తారు?' అనే డౌట్ రావచ్చు. అసలు విషయమేమిటంటే బరాత్‌లో పాల్గొన్న వారికి హెడ్‌ఫోన్‌లు అందించారు. దీంతో ఎవరి పాటలకు వారు డ్యాన్స్ చేస్తూ ఎంజాయ్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ వీడియో వైరల్‌గా మారింది. ఈ సైలెంట్ డిస్కోకు ప్రేరణ హిందీ సినిమా 'ఏ దిల్ హై ముష్కిల్' లోని బ్రేకప్ సాంగ్. 'శబ్ద కాలుష్యంతో భయపెట్టే బరాత్‌లను గుర్తు తెచ్చుకున్నప్పుడు... ఈ వీడియో చూస్తుంటే హాయిగా అనిపించింది. నైస్ ఐడియా' అంటూ నెటిజనులు స్పందించారు.



టిప్ టిప్ బర్సా పానీ వానై కురిసింది మనీ

దేశాలకు సరిహద్దులు ఉండవచ్చుగానీ పాటలకు ఉండవు. ఒక పాట సూపర్ డూపర్ హిట్ అయితే అది ఏ దేశం పాట అయినా 'ఇది మన పాటే' అన్నట్లుగా జనాలు ఇష్టపడతారు. దీనికి తాజా ఉదాహరణ ఈ వీడియో. అప్పుడెప్పుడో వచ్చిన అక్షయ్ కుమార్, రవీనా టాండన్ సినిమా 'మోహ్రా'లోని 'టిప్ టిప్ బర్సా పానీ' పాట ఎంత హిట్టో తెలిసిందే. ఇప్పటికీ ఫంక్షన్‌లలో, పెళ్లి ఊరేగింపులలో ఈ పాట వినిపిస్తూనే ఉంటుంది. ఈ సూపర్ హిట్ సాంగ్‌ను పాకిస్థాన్‌లోని ఒక బృందం డోలక్ వాయిస్తూ పాడుతున్న వీడియో వైరల్ అయింది. పాట పాడుతున్నంత సేపు కాసుల వర్షం కురుస్తూనే ఉంది!



జమల్ జమలు కుదు... యానిమలు!

'యానిమల్' సినిమాలో బాబీ డియోల్ ఎంట్రీ సాంగ్ 'జమల్ జమలు కుదు' సూపర్‌హిట్ అయింది. ఈ పాటలో ఒక్క ముక్క అర్థం కాకపోయినా యూత్ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ పాట యూత్ ఫ్రేవరెట్ రింగ్ టోన్‌గా మారింది. 'జమల్ జమలు కుదు' అనేది 1950 నాటి ఇరానీ పాట. ఇరానీ కవి బిజన్ స్మందర్ ఈ పాట రాశారు. ఖటరెహ్ మ్యూజిక్ గ్రూప్ ట్యూన్ కంపోజ్ చేసింది. తొలిసారిగా 1950లో టెహ్రాన్‌లోని ఖరజెమీ హైస్కూల్‌లో పాడారు. 'జమల్ జమలు కుదు' అంటే ఆంగ్లంలో 'ఓ మై లవ్, మై స్వీట్ లవ్' అని అర్థం. ఈ పాటలో కనిపించిన తనాజ్ దావూది సోషల్ మీడియాలో వైరల్ గర్ల్‌గా మారింది. టెహ్రాన్‌లో పుట్టి పెరిగిన తనాజ్ డ్యాన్సర్, మోడల్. 'యానిమల్' షూటింగ్ సమయంలో తనాజ్ ముంబైలో ఉంది. ఈ పాటకు సంబంధించిన ఓల్డ్ వెర్షన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'యానిమాల్ సినిమాలోని పాట కంటే ఓల్డ్ వెర్షన్ బాగా ఎంజాయ్ చేసే విధంగా ఉంది' అంటూ స్పందిస్తున్నారు నెట్‌లోకవాసులు.



గుడుగుడుమనీ గుర్రమెక్కి నేనొత్త పా నేనొత్త పా

ఫుడ్ డెలివరీ బాయ్ అనగానే బైక్ మీద సర్రున దూసుకుపోయే కుర్రాళ్ల దృశ్యమే కళ్ల ముందు ఉంటుంది. గుర్రం మీద వెళ్లి ఫుడ్ డెలివరీ చేసే దృశ్యం ఊహకు కూడా అందదు. ట్రక్కు డ్రైవర్ల సమ్మె, పెట్రోల్ బంక్‌ల ముందు 'నో స్టాక్'లు కనిపిస్తున్న నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితులలో హైదరాబాద్‌లో జొమాటో బాయ్ ఒకరు హార్స్ రైడింగ్ చేస్తూ ఫుడ్ డెలివరీ చేశాడు. 'ఎక్స్'లో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్‌గా మారింది. 'దిస్ ఈజ్ అన్‌బిలీవబుల్... ఇట్స్ జస్ట్ సూపర్బ్' 'అలనాటి రవాణా వ్యవస్థను గుర్తుతెస్తోంది. కాలుష్య నివారణకు ఇది తిరుగులేని మార్గం'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో నెటిజనుల నుంచి వచ్చాయి.




ప్చ్... ఒక్కరూ గుర్తుపట్టలేదు!

సినిమా లేదా టీవీలో నటించే చిన్న ఆర్టిస్ట్ కనిపించినా జనాలు చుట్టుముట్టి ఆటోగ్రాఫ్‌లు తీసుకుంటారు. అలాంటిది ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉన్న ఆర్టిస్ట్ కనిపిస్తే? 'జనాలను అదుపు చేయడం కష్టం' అనుకుంటాం గానీ పాప్ సెన్సేషన్ దువా లిపా విషయంలో మాత్రం అలా జరగలేదు. సాధారణ పర్యాటకురాలిగా దువా ఇటీవల రాజస్థాన్‌కు వచ్చింది. సాదాసీదాగా రోడ్లమీద నడుచుకుంటూ వెళుతున్న దువా లిపాను ఒక్కరు కూడా గుర్తు పట్టలేదు. తాను రాజస్థాన్‌లో ఉన్నప్పటి ఫొటోలను ఆమె 'ఎక్స్'లో పోస్ట్ చేస్తే వైరల్ అయ్యాయి. 'ఎంత మిస్ అయ్యాను. విషయం ముందే తెలిస్తే రెక్కలు కట్టుకొని అక్కడ వాలేవాళ్లం' అంటూ అభిమానులు భారీగా స్పందించారు. గ్రామీ అవార్డ్–విన్నింగ్ ఆర్టిస్ట్, గ్లోబల్ స్టార్ స్టేటస్ ఉన్న దువా లిపా మాత్రం తనను ఎవరూ గుర్తించకపోవడాన్ని పెద్ద విషయం అనుకోవడం లేదు.

ముగ్గు ముచ్చట

29 చుక్కలు, 1 వచ్చే వరకు, సరి చుక్క





అరుణమ్మ
తాండూర్, వికారాబాద్



15 చుక్కలు, 15 వరుసలు



ఎం. పద్మావతి
కొత్తపేట, తెనాలి



ముగ్గులకు ఆహ్వానం

ముగ్గులు పంపవలసిన చిరునామా: ముగ్గు–ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్–34. ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

హెల్త్



చిన్నపిల్లల చర్మం చాలా కోమలంగా ఉంటుంది. చలికాలంలో వారి చర్మం పొడిబారడంతో అనేక సమస్యలు వస్తాయి. మొదటే మృదువైన చర్మం. దానికి తోడు చలికాలంలో పొడిబారి పగలడం, చిట్లడం వంటి అనర్థాలు చోటు చేసుకుంటాయి. వైద్యపరిభాషలో ఈ సమస్యను 'అటోపిక్ డర్మటైటిస్' అంటారు. ఈ సీజన్‌లో నెలల పిల్లలు మొదలు... ఎదిగిన పిల్లల్లోనూ అనేక వయసు చిన్నారులో కనిపించే అటోపిక్ డర్మటైటిస్ సమస్యలు, వాటికి పరిష్కారాలను తెలిపే కథనమిది.

అటోపిక్ డర్మటైటిస్

చిన్నారుల చర్మ రక్షణ ఇలా!

అటోపిక్ డర్మటైటిస్‌లో మొదట్లో చర్మం పొడిబారి, దురదతో ఎర్రగా మారుతుంది. పిల్లలు ఆ ప్రాంతంలో పదే పదే గీరుతుండటంతో చర్మం కాస్త మందంగా మారుతుంది. ఇలా కావడాన్ని 'లైకెనిఫికేషన్' అంటారు. ఇది జరిగాక దురద ఇంకా పెరుగుతుంది. దాంతో మరీ ఎక్కువగా గీరడం, దేనికైనా రాస్తుండటంతో చర్మం మరింత మందమవుతుంది. ఈ ప్రక్రియలు ఒకదాని తర్వాత మరొకటి ఒక సైకిల్‌లా (ఇచ్ అండ్ స్క్రాచ్ సైకిల్) సాగుతుంటాయి. కొందరిలో ఇదొక దీర్ఘకాలిక సమస్య (క్రానిక్)గా కూడా మారవచ్చు.

ఎందుకిలా జరుగుతుందంటే... చలికాలంలో చెమ్మ (తేమ) ఇగిరిపోతూ ఉండటంతో చర్మం పొడిబారడం అందరికీ అనుభవంలోకి వచ్చే విషయమే. ఇలాంటప్పుడు చర్మం పొడిబారి, ఎర్రబారుతుంది. కుటుంబ ఆరోగ్య చరిత్రలో ఆస్తమా, డస్ట్ అలర్జీలు ఉండేవారిలో అటోపిక్ డర్మటైటిస్ సమస్య ఎక్కువ.

వివిధ వయసుల పిల్లల్లో అటోపిక్ డర్మటైటిస్ తీవ్రత ఇలా...

రోజుల పిల్లల నుంచి 12 నెలల వరకు...

ఈ వయసు పిల్లల్లో చర్మం ఎర్రబారడం ప్రధానంగా ముఖం పైన, మెడ దగ్గర కనిపిస్తుంటుంది. అయితే కొందరిలో దేహంలోని ఏ ప్రాంతంలోనైనా ఇలా జరిగే అవకాశముంది. ఉదాహరణకు పాకే పిల్లల్లో వాళ్ల మోకాళ్లు నేలకు ఒరుసుకుపోతుండటం వల్ల మోకాళ్ల దగ్గర ఎటోపిక్ డర్మటైటిస్ కనిపిస్తుంటుంది.

ఏడాది నుంచి రెండేళ్ల పిల్లల్లో... ఈ వయసు పిల్లల్లో అటోపిక్ డర్మటైటిస్‌తో చర్మం ప్రభావితం కావడమన్నది చర్మం ముడతలు పడే ప్రాంతాల్లో ఎక్కువ. అంటే... మోచేతులు, మోకాళ్ల వెనక భాగం, మెడ పక్క భాగాలు, ముంజేయి, పిడికిలి, మడమ వంటి ప్రాంతాల్లో అన్నమాట.

ఈ వయసు పిల్లల్లో చర్మం ముడుత వద్ద ఒక గీతలా (స్కిన్‌లైన్) ఉన్నచోట్ల దురద వచ్చి, అది పగులు బారుతున్నట్లవుతుంది.

రెండు నుంచి ఆరేళ్ల పిల్లల్లో...

ఈ వయసు పిల్లల్లో చర్మం పొడిబారడం కాస్త ఎక్కువ. పైగా ఈ పొడిబారడమన్నది మోకాళ్ల కింది భాగంలో ఎక్కువ. అందుకే ఈ వయసు పిల్లల కాళ్లు... పొడిబారినప్పుడు బయట ఆడి వచ్చినట్లుగా తెల్లగా కనిపిస్తుంటాయి. ముఖం పెద్దగా పగలదు. కానీ... పెదవులు పొడిబారి, పగుళ్లలాగా వస్తుంది. పెదవుల చుట్టూ చర్మమంతా పగుళ్లుబారి ఓ సరిహద్దులా స్పష్టంగా కనిపిస్తూ, ఆ భాగం మంట పుడుతుంటుంది. దీన్ని 'పెరీ–ఓరల్ డర్మటైటిస్' అంటారు.

ఏడు నుంచి పద్నాలుగేళ్ల పిల్లల్లో... ఏడేళ్ల వయసు నుంచి (అంతకంటే తక్కువ వయసు పిల్లలతో పోలిస్తే) పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి క్రమంగా పెరుగుతూ పోతుంటుంది. కాబట్టి ఈ వయసునుంచి లక్షణాల తీవ్రత క్రమంగా తగ్గుతూ పోతుంది. అయితే ఈ వయసు పిల్లల్లోనూ చర్మం పొడిబారుతుంది. ఈ సమస్యలతో పాటు కొందరిలో సైనుసైటిస్ కూడా ఉండవచ్చు.

లక్షణాలు...

- చర్మం పొడిబారి దురదలు వచ్చాక గుల్లలు, నీటిగుల్లలూ రావచ్చు.
- ఎర్రబారినచోట చర్మం పొట్టు కట్టినట్లు అవుతుంది. మందంగానూ (లైకెనిఫికేషన్) మారుతుంది.
- కొన్నిసార్లు కాస్తంత పొట్టు రాలడంతోపాటు అక్కడ గాటు కూడా పడవచ్చు.
- మందంగా తెట్టుకట్టిన చర్మం పైపొర లేచిపోయినప్పుడు అక్కడ ద్రవం ఊరుతుండవచ్చు (ఊజింగ్).
- ఈ దశలోనూ చికిత్స అందకపోతే సెకండరీ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశముంది.

చికిత్స / మేనేజ్‌మెంట్

- **తొలి దశ చికిత్స (ఫస్ట్ లైన్ ట్రీట్‌మెంట్):** అటోపిక్ డర్మటైటిస్ ఉన్న పిల్లలకు తొలి దశల్లో చికిత్స చాలా తేలిక. చర్మంపై పొడిదనాన్ని తగ్గించడానికి వైట్ పెట్రోలియమ్ జెల్లీ, లిక్విడ్ పారఫీన్ ఆయిల్ వంటివి రాస్తే చేస్తే చాలు. పగుళ్లు, దురద, పొడిదనం తగ్గుతాయి. దాంతో గీరుకోవడం తగ్గుతుంది. రాత్రి నిద్రపడుతుంది.
- **అలర్జీని ప్రేరేపించే అంశాలను నివారించడం:** సబ్బులు, డిటర్జెంట్లు... అలర్జీని ప్రేరేపిస్తున్నాయా అన్నది చూసుకోవాలి. అలా జరుగుతుంటే... సబ్బులను, డిటర్జెంట్లను మార్చాలి.
- ఘాటైన సబ్బులకు బదులు మైల్డ్‌గా ఉండే క్లెన్సెర్స్‌తో శుభ్రం చేసుకోవాలి.
- పిల్లల్ని పెంపుడు జంతువులకు దూరంగా ఉంచాలి.
- పిల్లల్లో అలర్జీ కలిగించే ఆహారాన్ని గుర్తించి (ముఖ్యంగా నట్స్, సీ ఫుడ్), ఒకవేళ ఆ ఆహారాలతో అలర్జీ వస్తుంటే వాటి నుంచి దూరంగా ఉంచాలి.
- **పూత మందులతో చికిత్స:** పిల్లలకు ఎమోలియెంట్స్ అని పిలిచే... లిక్విడ్ పారఫీన్, గ్లిజరిన్, మినరల్ ఆయిల్ వంటివి పూయడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుంది. స్నానం చేయించిన వెంటనే ఎమోలియెంట్స్ పూయాలి.
- తీవ్రత ఎక్కువగా ఉన్న పిల్లల్లో ఎమోలియెంట్స్ పూశాక వాటిపైన పూతమందుగా వాడే స్టెరాయిడ్స్ కూడా వాడవచ్చు. పైపూతగా వాడే స్టెరాయిడ్స్‌ను ఎక్కువ రోజులు వాడకుండా ఉండేందుకు టాపికల్ క్యాల్సిన్‌యూరిన్ ఇన్హిబిటర్ క్రీమ్ వాడవచ్చు.
- డాక్టర్ల సలహా మేరకు పైపూత యాంటీబయాటిక్, స్టెరాయిడ్ కాంబినేషన్స్‌ను వాడవచ్చు.
- **నోటిద్వారా తీసుకోవాల్సిన మందులు:**
  - నిద్రకు ముందు డాక్టర్ సలహా మేరకు నాన్ సెడెటివ్ యాంటీహిస్టమైన్స్ కూడా ఇవ్వాల్సి రావచ్చు.
  - ఇన్ఫెక్షన్ ఎక్కువగా ఉంటే యాంటీబయాటిక్స్ కూడా ఇవ్వాల్సి రావచ్చు.
- **రెండోదశ చికిత్స:** మొదటిదశ చికిత్స (ఫస్ట్‌లైన్ ట్రీట్‌మెంట్)తో అంతగా ఫలితం లేనప్పుడు స్టెరాయిడ్ డోస్ పెంచడమూ, అప్పటికీ గుణం కనిపించకపోతే ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించాల్సి రావచ్చు.

అల్ట్రా వయొలెట్ రేడియేషన్ చికిత్స: కొంతమంది పిల్లలకు అల్ట్రావయొలెట్ బి–కిరణాలతో చికిత్సతో మంచి ఫలితాలు వస్తాయి.

- **మూడో దశ చికిత్స (థర్డ్ లైన్ ట్రీట్‌మెంట్):** నోటిద్వారా కార్టికోస్టెరాయిడ్స్ ఇవ్వడం లాంటి ఈ థర్డ్ లైన్ ట్రీట్‌మెంట్ అంతా పూర్తిగా డాక్టర్ సలహా మేరకు మాత్రమే జరగాలి.

వెట్ ర్యాప్ టెక్నిక్...

అటోపిక్ డర్మటైటిస్ తీవ్రత ఎక్కువగా ఉంటే 'వెట్ ర్యాప్ టెక్నిక్'తో మంచి ఫలితాలుంటాయి. చర్మమంతా పగుళ్లు ఉన్న పిల్లలకు మొదట ఎమోలియెంట్స్ పూయాలి. ఆ తర్వాత ఒంటిపైన బ్యాండేజ్‌ను ఒక పొరలా కట్టి, దాన్ని గోరువెచ్చని నీటితో తడపాలి. దానిపైన మరో పొరలా పొడి బ్యాండేజ్ వేయాలి. ఇలా వేసిన బ్యాండేజీని ప్రతి పన్నెండు గంటలకు ఒకమారు మార్చాలి. దీన్నే వెట్... ర్యాప్ టెక్నిక్ అంటారు. దీంతో అటోపిక్ డర్మటైటిస్ తీవ్రతను తగ్గించవచ్చు.



డా॥ స్వప్నప్రియ,
సీనియర్ డర్మటాలజిస్ట్

టినైటస్‌తో చెవిలో హోరు!

చెవి పక్కన ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నట్టుగా చెవిలోనో లేదా తలలోనో గుయ్‌య్‌య్ మంటూ హోరు. ఇలా గుయ్‌మంటూ శబ్దం వినిపించడాన్ని వైద్య పరిభాషలో దీన్ని 'టినైటస్' అంటారు. ప్రజల్లో ఇదెంత సాధారణమంటే... ప్రపంచవ్యాప్తంగా జనాభాలో 16 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. మనదేశంలోనూ 'టినైటస్' బాధించే జనాల సంఖ్య తక్కువేమీ కాదు. అన్ని వయసుల వారినీ వేధిస్తూ లక్షలాది మందిని బాధించే ఈ సమస్యపై అవగాహన కోసమే ఈ కథనం.



టినైటస్‌తో చెవిలో లేదా తలలో హోరున శబ్దం అదేపనిగా వినిపిస్తున్నప్పుడు నొప్పి కంటే... దాన్ని విడిపించుకోలేకపోవడంతో విసుగుతో కూడిన నిస్పృహ వేధిస్తుంది. కొందరిలో ఇది గర్జన అంతటి తీవ్రంగా కూడా వినిపిస్తుండవచ్చు. కొందరిలో ఎడతెగకుండా వినిపిస్తున్నప్పటికీ... మరికొందరిలో మాత్రం వస్తూ, పోతూ ఉండవచ్చు. ఇలా వస్తూపోతూ వినిపిస్తుండే హోరును 'పల్సేటింగ్ టినైటస్' అంటారు. దీని వల్ల ప్రాణాపాయం లేకపోయినప్పటికీ.. దేనిమీద ఏకాగ్రతా, దృష్టీ నిలపలేకపోవడం, నిద్రపట్టకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. దాంతో నిరాశా నిస్పృహలకూ, తీవ్రమైన యాంగ్జైటీకి గురయ్యే అవకాశముంది.

ఎందుకిలా జరుగుతుందంటే...

ఈ కింది అంశాలు టినైటస్‌కు దోహదపడవచ్చు లేదా అవి ఈ సమస్యను తీవ్రతరం చేసే అవకాశమూ ఉంది. అవి...

- చెవిలో పేరుకుపోయే గులివి లేదా చెవిలో ఇన్ఫెక్షన్
- దీర్ఘకాలంపాటు బయట ఏదైనా హోరుకు అదేపనిగా ఎక్స్‌పోజ్ కావడం
- వినికిడి తగ్గడం / వినికిడి సమస్యలు
- ఇంకేమైనా మందులు తీసుకుంటూ ఉండటంతో వాటి దుష్ప్రభావంగా.
- తలలో లేదా మెడభాగంలో ఎక్కడైనా గాయాలు కావడం.
- దీర్ఘకాలపు అనీమియా, డయాబెటిస్, థైరాయిడ్ సమస్యలు, మైగ్రేన్ వంటి తలనొప్పులు.

ముప్పుగా పరిణమించే అంశాలు...

సాధారణంగా టినైటస్ ప్రాణాపాయం కాకపోయినా, కొన్ని సందర్భాల్లో అది తీవ్రమైన ముప్పు తెచ్చిపెట్టే అంశంగా పరిణమించే ప్రమాదం ఉంది. ఆ ముప్పులేమిటంటే...

- నిటారుగా నిల్చోలేక, ఎటో ఓ పక్కకు తూలిపోయే బ్యాలెన్సింగ్ సమస్య రావడం.
- వినికిడి సమస్యలు వస్తూపోతూ ఉన్నప్పుడు లేదా తీవ్రమైన వినికిడి సమస్య ఉత్పన్నమైనప్పుడు. ఇలాంటి సందర్భాల్లో వెంటనే ఈఎన్‌టీ నిపుణులను కలిసి, తమకు మీనియర్స్ డిసీజ్ (కళ్లు తిరుగుతుండే లక్షణాలతో కూడిన లోపలి చెవిని ప్రభావితం చేసే వర్టిగో లాంటి వైద్య సమస్య), అకాస్టిక్ న్యూరోమా (ఒక రకం నరాల సమస్య) వంటి జబ్బులేవీ లేవని నిర్ధారణ చేసుకోవడం అవసరం.

నిర్ధారణ.. దీని లక్షణాలు కొన్ని ఇతర సమస్యలతోనూ పోలుతున్నందువల్ల దీన్ని జాగ్రత్తగా, ఖచ్చితంగా నిర్ధారణ చేయడమన్నది చాలా కీలక అంశం. టినైటస్ నిర్ధారణకు ఈఎన్‌టీ నిపుణులు రకరకాల పరీక్షలు చేస్తుంటారు. వాటిలో కొన్ని...

- **బాధితుల వైద్య చరిత్ర:** వీరి మెడికల్ హిస్టరీని సునిశితంగా పరిశీలించడం. అంటే వారికి వినిపిస్తున్న శబ్దాలు ఎలాంటివి, మునుపు తల, మెడ వంటి చోట్ల ఏమైనా గాయాలయ్యాయా, ఇతరత్రా ఏమైనా వైద్యసమస్యలున్నాయా వంటి అంశాలని పరిశీలిస్తారు.
- **వినికిడి పరీక్షలు:** వినికిడి లోపం ఏదైనా ఉందా, ఉంటే ఏమేరకు వినికిడి కోల్పోయారు వంటి అంశాలు.
- **ఇమేజింగ్ పరీక్షలు:** కొన్ని సందర్భాల్లో ఎమ్మారై, సీటీ స్కాన్ వంటి ఇమేజింగ్ పరీక్షలు నిర్వహించి, చెవిలో లేదా మెదడులో ఏమైనా మార్పులు వచ్చాయా అని పరిశీలించడం.

చికిత్స / మేనేజ్‌మెంట్...

అన్ని రకాల వైద్యపరీక్షల తర్వాత... ఒకవేళ చెవిలో గులివి లేదా చెవి ఇన్ఫెక్షన్‌తో ఈ సమస్య వచ్చినట్టు గుర్తిస్తే ఆ మేరకు గులివిని క్లీన్ చేయడం లేదా చెవి ఇన్ఫెక్షన్ తగ్గించేందుకు అవసరమైన మందులు వాడాలి. ● ఎమ్మారై / సీటీ స్కాన్ వంటి పరీక్షల్లో మెదడులోగానీ, చెవిలోగాని గడ్డలు లేవని తేలితే... అక్కడ టినైటస్‌కు ఉన్న కారణాలనూ, బాధితులపై ప్రభావాలను బట్టి చికిత్స అందించాల్సి ఉంటుంది. అంటే ఉదాహరణకు బాధితుల్లో తీవ్రమైన యాంగ్జైటీ ఉన్నప్పుడు టినైటస్‌ను తగ్గించే మందులతో పాటు, యాంటీ యాంగ్జైటీ మందుల్ని వాడాలి. కొన్నిసార్లు ఓరల్ స్టెరాయిడ్స్ లేదా అవసరాన్ని బట్టి ఇంట్రా టింపానిక్ స్టెరాయిడ్ ఇంజెక్షన్‌లూ, కొన్ని రకాల హియరింగ్ ఎయిడ్స్ వంటివి వాడాల్సి రావచ్చు.



డా॥ సంపూర్ణ ఘోష్,
కన్సల్టెంట్
ఈఎన్‌టీ సర్జన్

పిల్లల్లో ఆస్తమా నివారణకు...

ఇప్పుడున్న చలి వాతావరణం కొందరు పిల్లల్లో ఆస్తమాను ప్రేరేపించవచ్చు. చిన్నవయసులోనే నివారిస్తే, పెద్దయ్యాక ఆస్తమా బారినపడే అవకాశం తగ్గుతుంది. అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలివే...

- పిల్లలకు ఇచ్చే ఆహారంలో వరి అన్నంతో పాటు పాలకూర, కాకరకాయ, గుమ్మడికాయ, కూర అరటి వంటి వెజిటబుల్స్‌తో వండిన కూరలూ... అలాగే మొలకెత్తిన గింజలు, రాగులు, సజ్జలు వంటి పొట్టుతో ఉన్న చిరుధాన్యాలతో చేసిన తిరుతిండ్లు తప్పక తినిపించాలి
- వంటలో వెల్లుల్లి, ఉల్లి, ఆలివ్ ఆయిల్ వంటివి వాడాలి.
- ధనియాలు, లవంగం, దాల్చిన చెక్క, ఏలకులు, జీలకర్ర, అల్లం, పసుపు, అల్లం, మిరియాల పొడి వంటి సహజ మసాలా దినుసుల్లో ఆస్తమానూ, దాని తీవ్రతను తగ్గించే గుణం ఉంటుంది కాబట్టి వాటిని తగినంతగా వాడుతుండాలి.
- కిస్‌మిస్, బాదం, వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్ తినిపిస్తుండాలి.
- పండ్లలో బెర్రీ పండ్లు, బొప్పాయి, ఆపిల్ వంటివి ఇస్తుండాలి.
- తీసుకోకూడని వాటి విషయానికి వస్తే... ఆహారంలోని కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్స్, బ్రెడ్స్, కూల్‌డ్రింక్స్‌లలో వాడే పలు పదార్థాలు ఆస్తమాను ప్రేరేపిస్తాయి. కాబట్టి వాటికి దూరంగా ఉండటమే మేలు.





స్పిన్ పిచ్‌లే సిద్ధం చేస్తే...

ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం భారత జట్టు అన్నీ స్పిన్ పిచ్‌లే తయారు చేస్తుందని భావించడం లేదని ఆ జట్టు సీనియర్ ఆటగాడు జానీ బెయిర్‌స్టో అభిప్రాయ పడ్డాడు. ప్రస్తుతం భారత పేస్ బౌలింగ్‌దళం చాలా పటిష్టంగా ఉందని, అన్నీ స్పిన్ పిచ్‌లే ఉంటే వారి ప్రభావం తగ్గిపోతుందని అతను అన్నాడు. భారత్‌లో జరిగిన గత సిరీస్‌లో నాలుగు ఇన్నింగ్స్‌లలో బెయిర్‌స్టో మూడు సార్లు డకౌటయ్యాడు. సిరీస్‌లో మాకు వేర్వేరు తరహాలో పిచ్‌లు ఎదురవడం ఖాయం. అయితే అన్నీ టర్న్ కాకపోవచ్చు. వారి పేస్ బౌలింగ్ ఇటీవల ఎలా ఉందో మేం చూస్తున్నాం. ఇప్పుడు పేస్ కూడా వారి బలం కాబట్టి తొలి రోజునుంచే టర్న్ అయ్యే పిచ్‌లు తయారు చేయకపోవచ్చు. అయితే ఎలా ఉన్నా పరిస్థితులకు తగినట్లుగా మా బ్యాటింగ్‌ను మార్చుకునేందుకు మేం సిద్ధంగా ఉండాలి. అశ్విన్, జడేజా, అక్షర్... ఇలా బౌలర్ ఎవరైనా కావచ్చు, మేం అతిగా ఆలోచించడం లేదు. గత సిరీస్‌లో చెన్నైలో మేం కూడా టెస్టు మ్యాచ్ గెలిచామనే సంగతి మరచిపోవద్దు' అని బెయిర్‌స్టో చెప్పాడు. 2021లో జరిగిన సిరీస్‌ను భారత్ 3–1తో సొంతం చేసుకుంది.



వార్నర్ గుడ్ బై

ఘనంగా వీడ్కోలు

- టెస్టు క్రికెట్‌నుంచి తప్పుకున్న ఓపెనర్
- చివరి టెస్టులో 8 వికెట్లతో ఓడిన పాక్
- 3–0తో సిరీస్ ఆసీస్ సొంతం

సిడ్నీ: ఆస్ట్రేలియా గడ్డపై పాకిస్తాన్ పరాజయం పరిపూర్ణమైంది. పేలవమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన పాక్ మూడో టెస్టులోనూ ఓటమిపాలైంది. శనివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3–0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌తో టెస్టు క్రికెట్‌నుంచి తప్పుకున్న ఓపెనర్ డేవిడ్ వార్నర్ తన సొంత మైదానంలో కుటుంబ సభ్యుల మధ్య విజయంతో వీడ్కోలు పలికాడు. ఓవర్‌నైట్ స్కోరు 68/7తో నాలుగో రోజు ఆట కొనసాగించిన పాకిస్తాన్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 115 పరుగులకు ఆలౌటైంది. రిజ్వాన్ (28) కొద్ది సేపు పోరాడాడు. ఆసీస్ బౌలర్లలో హాజల్‌వుడ్ 4, లయన్ 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం 130 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 25.5 ఓవర్లలో విజయాన్ని అందుకుంది. 2 వికెట్లు కోల్పోయి ఆ జట్టు 130 పరుగులు చేసింది. లబుషేన్ (62 నాటౌట్), డేవిడ్ వార్నర్ (57 నాటౌట్) అర్ధ సెంచరీ సాధించారు. వీరిద్దరు రెండో వికెట్‌కు 119 పరుగులు జత చేశారు. పాక్ పేసర్ ఆమిర్ జమాల్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలవగా...ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు దక్కింది. ఆస్ట్రేలియాపై పాక్ జట్టుకు టెస్టుల్లో ఇది వరుసగా 17వ ఓటమి కావడం విశేషం! 1999నుంచి ఇక్కడ ఆడిన అన్ని టెస్టుల్లోనూ ఆ జట్టు ఓడింది. తాజా గెలుపుతో వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా (56.25 పాయింట్ల శాతం)తో మళ్లీ అగ్రస్థానానికి చేరుకోగా, భారత్ (54.16 పాయింట్ల శాతం) రెండో స్థానానికి పడిపోయింది.

టెస్టు నంబర్ 2020... వార్నర్ తొలి మ్యాచ్ ఇది. టి20 స్పెషలిస్ట్‌గా వెలుగులోకి వచ్చి ఆ తర్వాత ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ టెస్టు ఓపెనర్లలో ఒకడిగా కెరీర్‌ను ముగించిన ఘనత వార్నర్ సొంతం. దేశవాళీలో దూకుడైన ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకొని ఒక్క ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడకుండానే జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ప్లేయర్‌గా వార్నర్ పరిచయమయ్యాడు. టి20 శైలితో టెస్టులు ఆడి వార్నర్ ప్రత్యర్థి బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించాడు. 8 వేలకు పైగా పరుగులు సాధించిన బ్యాటర్లను చూస్తే స్ట్రయిక్‌రేట్‌లో సెహ్వాగ్ తర్వాత వార్నర్‌దే రెండో స్థానం. ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసినవారిలో వార్నర్ ఐదో స్థానంలో నిలవగా, ఓపెనర్ల జాబితాలో అతనిదే అగ్రస్థానం కావడం విశేషం. 13 మంది వేర్వేరు భాగస్వాములతో కలిసి ఓపెనింగ్ చేసిన వార్నర్ తమ జట్టుకు శుభారంభం అందించడంలో కీలక పాత్ర పోషించాడు. తన తొలి టెస్టునుంచి వరుసగా ఏడేళ్ల పాటు వార్నర్ బెస్ట్ ఓపెనర్‌గా ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. 2018లో వచ్చిన బాల్ టాంపరింగ్ వివాదం అతని కెరీర్‌లో పెద్ద మరక. అయితే ఏడాది నిషేధం తర్వాత పునరాగమనంలోనూ సత్తా చాటి తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. పాకిస్తాన్‌పై చేసిన 335 పరుగులు ఆసీస్ తరఫున రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు. కెరీర్ చివర్లో వరుస వైఫల్యాలతో టీమ్‌లో చోటు దక్కించుకుంటాడో లేదో అనిపించినా...అతని సాధించిన ఘనతలను దృష్టిలో ఉంచుకొని ఆసీస్ బోర్డు వార్నర్ కోరిక ప్రకారం సొంత మైదానంలో రిటైర్మెంట్‌కు అవకాశం కల్పించింది. ఇప్పుడు విజయంతో ఘనంగా అతను టెస్టులకు వీడ్కోలు పలికాడు.

టెస్టు కెరీర్: 112 మ్యాచ్‌లలో 44.59 సగటుతో 8786 పరుగులు – 26 సెంచరీలు, 37 అర్ధసెంచరీలు.

కెప్టెన్‌గా ఇబ్రహీమ్ జద్రాన్

భారత్‌తో సిరీస్‌కు అఫ్గన్ టి20 జట్టు



ముంబై: భారత్‌తో తొలి ద్వైపాక్షిక టి20 సిరీస్‌లో పాల్గొనే తమ జట్టును అఫ్గనిస్తాన్ ప్రకటించింది. 19 మంది సభ్యుల ఈ టీమ్‌కు ఇబ్రహీమ్ జద్రాన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. రెగ్యులర్ టి20 కెప్టెన్, స్టార్ బౌలర్ రషీద్ ఖాన్‌ను కూడా ఈ జట్టులోకి ఎంపిక చేశారు. అయితే వెన్నుగాయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రషీద్ కనీసం మరో పది రోజుల తర్వాత గానీ బౌలింగ్ చేసే అవకాశం కనిపించడం లేదు. భారత్, అఫ్గన్ మధ్య ఈ నెల 11, 14, 17 తేదీల్లో మొహాలి, ఇండోర్, బెంగళూర్‌లలో 3 టి20లు మ్యాచ్‌లు జరుగుతాయి.

జట్టు వివరాలు: ఇబ్రహీమ్ జద్రాన్ (కెప్టెన్), హజ్రతుల్లా, గుర్బాజ్, రహ్మత్, నజీబుల్లా, ఇక్రామ్, నబీ, అజ్మతుల్లా, కరీమ్, గుల్బదిన్, షరాఫుద్దీన్, ముజీబ్, రషీద్, నూర్, ఖైస్, ఫారుఖీ, నవీన్, సలీమ్, ఫరీద్.

సెమీస్‌లో ఓడిన యూకీ జోడి

బ్రిస్బేన్: ఏటీపీ టోర్నమెంట్ బ్రిస్బేన్ ఇంటర్నేషనల్ డబుల్స్‌లో భారత ఆటగాడు యూకీ బాంబ్రీ పోరాటం సెమీఫైనల్లో ముగిసింది. యూకీ (భారత్) – రాబిన్ హాస్ (నెదర్లాండ్స్) జంట సెమీస్‌లో 3–6, 7–6, 9–11 స్కోరుతో లాయిడ్ గ్లాస్‌పూల్ (ఇంగ్లండ్) – జీన్ జూలియాన్ (నెదర్లాండ్స్) ద్వయం చేతిలో ఓటమిపాలైంది. గంటా 40 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో ఎనిమిదో సీడ్ యూకీ–హాస్ రెండో సెట్ గెలిచినా...చివరి వరకు ఆధిక్యాన్ని నిలబెట్టుకోలేకపోయారు.



హర్మన్

టిటాస్

సిరీస్ విజయమే లక్ష్యంగా...

- రెండో టి20 బరిలో భారత మహిళలు
- నేడు ఆస్ట్రేలియాతో పోరు
- సా.గం.7.00 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్షప్రసారం

ముంబై: వన్డే సిరీస్ వైఫల్యాన్ని అధిగమించి తొలి టి20లో ఆస్ట్రేలియా మహిళలపై ఘన విజయం సాధించిన భారత జట్టు ఇప్పుడే అదే ఊపులో సిరీస్ గెలుపుపై దృష్టి పెట్టింది. గత మ్యాచ్ ఇచ్చిన ఉత్సాహంతో హర్మన్‌ప్రీత్ సేన బరిలోకి దిగుతోంది. మరో వైపు సాధారణ బ్యాటింగ్‌తో ఓటమిని ఆహ్వానించిన ఆస్ట్రేలియా కోలుకొని సత్తా చాటాలని పట్టుదలగా ఉంది. యువ పేసర్ టిటాస్ సాధు అద్భుత బౌలింగ్ ప్రదర్శన తొలి మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచింది. 19 ఏళ్ల ఈ బెంగాలీ పేసర్ మరోసారి తన జోరును ప్రదర్శిస్తే ఆసీస్‌కు కష్టాలు తప్పవు. శ్రేయాంక, దీప్తిల ఆటతో డీవై పాటిల్ స్టేడియంలో స్పిన్నర్ల ప్రభావం కూడా బాగా కనిపించింది. పేసర్లు రేణుక, పూజ కూడా ఆకట్టుకున్నారు. బ్యాటింగ్‌లో షఫాలీ, స్మృతి మరో బ్యాటర్‌కు అవకాశం ఇవ్వకుండా మ్యాచ్‌ను ముగించారు. ఫామ్ కోల్పోయి చివరి రెండు వన్డేల్లో తుది జట్టులో అవకాశం లభించని షఫాలీ తాను ఎంత కీలకమో తొలి టి20 పోరులో చూపించింది. స్మృతి కూడా చాలా కాలం తర్వాత తన స్థాయికి తగ్గ ఆటతీరుతో అలరించింది. జెమీమా, హర్మన్ కూడా చెలరేగితే బ్యాటింగ్‌లో తిరుగుండదు. జట్టుపరంగా చూస్తే ముఖ్యంగా వన్డేలతో పోలిస్తే ఫీల్డింగ్ జట్టు మెరుగైన ప్రదర్శన కనబర్చింది. మరో వైపు ఆస్ట్రేలియా జట్టు అనూహ్య రీతిలో తడబడింది. టి20ల్లో దాదాపు నాలుగేళ్ల తర్వాత ఆ జట్టు ఆలౌట్ కావడం భారత బౌలర్ల పైచేయిని చూపించింది. సీనియర్ బ్యాటర్లు ఉన్న టాప్–5లో పెరీ మినహా అంతా విఫలమయ్యారు. అయితే హీలీ, మూనీ, తహీలా, గార్డ్‌నర్ రాణిస్తే జట్టు భారీ స్కోరు చేయగలుగుతుంది. వన్డే సిరీస్‌లో అద్భుత ఆటను చూపించిన లిచ్‌ఫీల్డ్ టి20 మ్యాచ్‌లో కూడా సత్తా చాటడం ఆసీస్‌కు సానుకూలాంశం. ఆమె ఆడిన కొన్ని చక్కటి షాట్లు లిచ్‌ఫీల్డ్ సామర్థ్యాన్ని చూపించాయి. గత మ్యాచ్‌లో పూర్తిగా కట్టు తప్పిన ఆసీస్ బౌలింగ్ ఈ సారి ఎంత ప్రభావం చూపిస్తుందనేది ఆసక్తికరం.

టైటాన్స్‌కు తొమ్మిదో ఓటమి



ముంబై: ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ జట్టు పేలవ ప్రదర్శన ఇంకా కొనసాగుతూనే ఉంది. పది మ్యాచ్‌లు ఆడిన ఆ జట్టు శనివారం తొమ్మిదో పరాజయాన్ని మూటగట్టుకుంది. గుజరాత్ జెయింట్స్ 37–30 పాయింట్ల తేడాతో టైటాన్స్‌ను ఓడించింది. టైటాన్స్ తరఫున పవన్ సెహ్రావత్ 8, సంజీవి 7 పాయింట్లు సాధించగా...గుజరాత్ ఆటగాళ్లలో రాకేశ్ 10, దీపక్ సింగ్ 9 పాయింట్లు నమోదు చేశారు. అంతకు ముందు జరిగిన మరో మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ 41–31 స్కోరుతో యు ముంబాపై గెలుపొందింది. జైపూర్ ఆటగాళ్లలో అర్జున్ దేశ్వాల్ 17 పాయింట్లతో స్టార్‌గా నిలవగా...అజిత్ 6, అంకుశ్ 5 పాయింట్లు సాధించారు. ముంబా తరఫున గుమాన్ సింగ్ 13 పాయింట్లు రాబట్టడం విశేషం.

పాయింట్ల పట్టిక PKL

జట్టు	ఆ	గె	ఓ	టై	పా
పుణేరి పల్టన్	9	8	1	0	41
గుజరాత్ జెయింట్స్	11	7	4	0	39
జైపూర్ పింక్ పాంథర్స్	10	6	2	2	38
దబంగ్ ఢిల్లీ	10	6	3	1	35
యు ముంబా	9	6	3	0	31
పట్నా పైరేట్స్	10	5	5	0	28
హరియాణా స్టీలర్స్	9	5	4	0	26
బెంగళూరు బుల్స్	11	4	7	0	26
బెంగాల్ వారియర్స్	9	3	4	2	22
యూపీ యోధాస్	11	3	7	1	21
తమిళ్ తలైవాస్	9	2	7	0	13
తెలుగు టైటాన్స్	10	1	9	0	9

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు

హైదరాబాద్ ఘన విజయం

దీమాపూర్: రంజీ ట్రోఫీ సీజన్‌ను హైదరాబాద్ భారీ విజయంతో మొదలు పెట్టింది. 'ప్లేట్' గ్రూప్‌లో రెండో రోజే ముగిసిన మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు ఇన్నింగ్స్, 194 పరుగుల తేడాతో నాగాలాండ్‌ను చిత్తు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 35/1తో ఆట కొనసాగించిన నాగాలాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులకే ఆలౌటైంది. ఆర్‌ఎస్ జగన్నాథ్ శ్రీనివాస్ (49) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హైదరాబాద్ బౌలర్లలో తనయ్ త్యాగరాజన్ (5/43) ఐదు వికెట్లతో చెలరేగగా...సీవీ మిలింద్, కార్తికేయ చెరో 2 వికెట్లు తీశారు. దాంతో హైదరాబాద్‌కు 321 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం 'ఫాలో ఆన్'లో రెండో ఇన్నింగ్స్ ఆడిన నాగాలాండ్ మళ్లీ పేలవ బ్యాటింగ్‌లో 127 పరుగులకే కుప్పకూలింది. సుమిత్ కుమార్ (62) అర్ధ సెంచరీ సాధించాడు. సీవీ మిలింద్ 4 వికెట్లు పడగొట్టగా, తనయ్ త్యాగరాజన్‌కు 3 వికెట్లు దక్కాయి.



తనయ్

ఇన్నింగ్స్, 194 పరుగులతో నాగాలాండ్ చిత్తు

ఆంధ్ర 119/3

విశాఖ స్పోర్ట్స్: బెంగాల్‌తో జరుగుతున్న 'ఎలైట్' డివిజన్ రంజీ మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సరికి ఆంధ్ర తమ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు కోల్పోయి 119 పరుగులు చేసింది. ప్రశాంత్ కుమార్ (41), సీఆర్ జ్ఞానేశ్వర్ (33), షేక్ రషీద్ (32) వెనుదిరగ్గా...కెప్టెన్ హనుమ విహారి (6 నాటౌట్) క్రీజ్‌లో ఉన్నాడు. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 289/4తో ఆట కొనసాగించిన బెంగాల్ 409 పరుగులకు ఆలౌటైంది. అభిషేక్ పొరేల్ (70) హాఫ్ సెంచరీ చేయగా, లలిత్ మోహన్‌కు 4 వికెట్లు దక్కాయి. ప్రస్తుతం ఆంధ్ర మరో 290 పరుగులు వెనుకబడి ఉంది.

లంక, జింబాబ్వే వన్డే రద్దు

కొలంబో: శ్రీలంక, జింబాబ్వే మధ్య శనివారం జరిగిన తొలి వన్డే వర్షం కారణంగా రద్దయింది. ముందుగా లంక 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 273 పరుగులు చేసింది. చరిత్ అసలంక (95 బంతుల్లో 101; 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీ సాధించగా...కుశాల్ మెండిస్ (46), సమరవిక్రమ (41) రాణించారు. అనంతరం జింబాబ్వే 4 ఓవర్లలో 2 వికెట్లకు 12 పరుగులు చేసింది. వర్షం రాగా మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు.

సినిమా



• నాగచైతన్య

ఇక రాజులమ్మ జాతరే...

'దద్దా.. గుర్తెట్టుకో.. ఈ పాలి యేట.. గురి తప్పేదెలేదేస్... ఇక రాజులమ్మ జాతరే' అంటూ ఉత్తరాంధ్ర యాసలో నాగచైతన్య చెప్పే డైలాగ్‌తో మొదలవుతుంది 'తండేల్' గ్లింప్స్. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో 'బన్నీ' వాసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో రాజు పాత్రలో నాగచైతన్య, సత్య పాత్రలో సాయిపల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ కర్ణాటకలో జరుగుతోంది. 'ఎసెన్స్ ఆఫ్ తండేల్' అంటూ శనివారం గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. 'మా నుంచి ఊడపోసిన ఓ ముక్కా... మీకే అంతుంటే ఆ ముక్కను ముష్టి వేసిన మాకెంతుండాలి', 'తేరే పాకిస్తాన్‌కే అడ్డా మే ఘుస్‌కే బతా రహే తా హూం. భారత్ మాతా కీ జై' అంటూ నాగచైతన్య చెప్పిన మరికొన్ని డైలాగ్స్ కూడా టీజర్‌లో ఉన్నాయి. ''వాస్తవ ఘటనలతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం. పాకిస్తాన్ తీర రక్షక దళానికి అనుకోకుండా పట్టుబడిన ఓ భారత మత్స్యకారుని కథే ఈ సినిమా ప్రధానాంశం'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీ ప్రసాద్.



• ఏఆర్ రెహమాన్

ఏడేళ్ల తర్వాత తెలుగులో...

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తారనే వార్త ఎప్పట్నుంచో ఉంది. శనివారం (జనవరి 6) రెహమాన్ బర్త్ డే సందర్భంగా యూనిట్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ''ఈ పాన్ ఇండియా చిత్రానికి బుచ్చిబాబు పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారు. యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ ఇది'' అని చిత్ర బృందం పేర్కొంది. ఇదిలా ఉంటే నాగచైతన్య హీరోగా రూపొందిన 'సాహసం శ్వాసగా సాగిపో' (2016) తర్వాత ఏడేళ్లకు రెహమాన్ తెలుగులో సంగీతం అందిస్తున్న చిత్రం ఇదే.



విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా, సూపర్ స్టార్ రజనీకాంత్, క్రికెటర్ కపిల్ దేవ్, జీవితా రాజశేఖర్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'లాల్ సలామ్'. క్రికెట్ నేపథ్యంలో సాగే ఈ సినిమాకు ఐశ్వర్యా రజనీకాంత్ దర్శకురాలు. శనివారం (జనవరి 6) కపిల్ దేవ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా కొత్త స్టిల్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కావాల్సింది. అయితే వాయిదా పడింది.

• కపిల్ దేవ్, రజనీకాంత్



ఆయన బయోపిక్‌లో నటించాలని ఉంది

– నవాజుద్దీన్ సిద్ధిఖీ

"కథలో నా పాత్ర ఎంత ఆసక్తికరంగా ఉంటుందన్నదే నాకు ముఖ్యం. చెప్పాలంటే కొన్నిసార్లు పాజిటివ్ రోల్స్ కంటే నెగటివ్ రోల్స్‌లో పెర్ఫార్మ్ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సైంధవ్ సినిమాలో దర్శకుడు శైలేష్ నా పాత్రను వినూత్నంగా డిజైన్ చేశారు. నటనకు ఎంతో స్కోప్ ఉన్న పాత్ర" అన్నారు బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ. వెంకటేశ్ హీరోగా నటించిన సైంధవ్‌లో నవాజుద్దీన్ నటించారు. తెలుగులో ఆయనకు తొలి చిత్రమిది. శైలేష్ కొలను దర్శకత్వంలో వెంకట్ బోయనపల్లి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో నవాజుద్దీన్ సిద్ధిఖీ చెప్పిన విశేషాలు.

• తెలుగులోకి రావడానికి సరైన స్క్రిప్ట్ కోసం ఎదురు చూశాను. అది 'సైంధవ్'తో కుదిరింది. వెంకటేశ్‌గారితో కలిసి పని చేయడం ఎవరికైనా ఓ డ్రీమ్‌గానే ఉంటుంది. యాక్షన్ సీక్వెన్స్‌లో చాలావరకూ ఆయన డూప్ లేకుండా చేశారు. సెట్స్‌లో ఎప్పుడూ కూల్‌గా, చాలా సహనంతో ఉంటారు. వెంకటేశ్‌గారి నుంచి ఈ విషయాన్ని నేర్చుకోవాలి. ఆయన చేసిన ఫ్యామిలీ సబ్జెక్ట్ మూవీస్ చూశాను. వెంకటేశ్‌గారి 'అనారి' ('చంటి') చిత్రం కూడా చూశాను.

• 'సైంధవ్'లో కొంత తెలుగు, కొంత హిందీ మాట్లాడే ఓ హైదరాబాదీ పాత్ర నాది. సెట్స్‌లో నా తొలి రోజు చిత్రీకరణ యాక్షన్‌తో మొదలు కావడం కాస్త సవాల్‌గా అనిపించింది. ఇక బెస్ట్ మూమెంట్స్ అంటే.. శ్రీలంక షెడ్యూల్ మర్చిపోలేను. సముద్రంలో యాక్షన్ సీక్వెన్స్ కోసం బోట్ పై స్పీడ్‌గా వెళుతున్నాను. అకస్మాత్తుగా ఒక పెద్ద అల వచ్చింది. దాంతో ఒక్కసారి బోట్ వదిలేసి అలతో పాటు పైకి ఎగిరాను. అదృష్టవశాత్తు.. మళ్లీ బోట్లోనే ల్యాండ్ అయ్యాను (నవ్వుతూ). ఆ సీన్ సినిమాలో ఉంటుంది.

నా నటనకు మరొకరు డబ్బింగ్ చెప్పడం నాకు ఇష్టం లేదు. ఎంత కష్టమైనా డైలాగ్స్ నేర్చుకుని ఆ భాషలో డబ్బింగ్ చెప్పడమే ఇష్టం. అప్పుడే నా పాత్రలో ఉన్న ఇంటెన్స్, డెప్త్ తెలుస్తాయి. • శైలేష్ చాలా ప్రొఫెషనల్ డైరెక్టర్. నటుడిగా నాది సుదీర్ఘమైన ప్రయాణం. శైలేష్ ఇండస్ట్రీకి వచ్చి తక్కువ సమయమే అవుతోంది. అయితే ఫిల్మ్ మేకింగ్ పరంగా అతనికి ఎంతో విషయ పరిజ్ఞానం, ఉందనిపించింది. నిహారిక ఎంటర్‌టైన్మెంట్స్ ప్రొఫెషనల్ ప్రొడక్షన్ హౌస్. • టాలీవుడ్ చాలా ప్రొఫెషనల్. ఇక రజనీకాంత్‌గారి 'పేట' (2019) సినిమా తర్వాత తమిళ, తెలుగు నుంచి నాకు అవకాశాలు వచ్చాయి.. కానీ కుదర్లేదు. అప్పుడు 'పేట'లా ఇప్పుడు 'సైంధవ్' సంక్రాంతికే విడుదలవుతుండటం హ్యాపీ. ఇక ఓషోగారి పాత్ర చేయాలన్నది నా డ్రీమ్. అవకాశం వస్తే ఆయన బయోపిక్‌లో నటిస్తాను.

నవ్విస్తూ... భయపెడుతూ..



• శ్రీనివాస్ రెడ్డి, కోన వెంకట్, అంజలి, శివ తుర్లపాటి

అంజలి టైటిల్ రోల్ చేసిన తాజా చిత్రం 'గీతాంజలి మళ్ళీ వచ్చింది'. 'గీతాంజలి' సినిమాకు ఇది సీక్వెల్. శ్రీనివాస్ రెడ్డి, 'సత్యం' రాజేశ్, 'షకలక' శంకర్, అలీ, సునీల్, సత్య ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. రచయిత–నిర్మాత కోన వెంకట్ సమర్పణలో ఎంవీవీ సత్యనారాయణ, జీవీ నిర్మించిన ఈ చిత్రం ఈ ఏడాది ప్రథమార్ధంలో విడుదల కానుంది. శనివారం ఈ సినిమాలోని క్యారెక్టర్స్‌ను పరిచయం చేస్తూ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ– ''గీతాంజలి మళ్ళీ వచ్చింది' అంతా ఒక ఎత్తైతే.. క్లైమాక్స్ మరో రేంజ్‌లో ఉంటుంది. 'గీతాంజలి'ని ఫ్రాంచైజీగా చేస్తూ, కోనగారు 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' చేశారు. కోనగారి కామెడీ ట్రాక్, ఈ సినిమాను ఆయన డిజైన్ చేసిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. దర్శకుడు శివగారికి ఈ సినిమాతో పెద్ద బ్రేక్ వస్తుంది'' అన్నారు. ''గీతాంజలి మళ్ళీ వచ్చింది''ని అమెరికాలో చేద్దామనుకున్నాం. కొన్ని ప్రాక్టికల్ కారణాల వల్ల ఊటీ బ్యాక్‌డ్రాప్‌కి మార్చాం. ప్రేక్షకులు వారి అంచనాలకు మించి ఈ సినిమాను ఎంజాయ్ చేస్తారు'' అన్నారు కోన వెంకట్. ''ప్రేక్షకులను భయపెడుతూ, నవ్విస్తూ ఎంజాయ్ చేసేలా ఈ సినిమా ఉంటుంది'' అన్నారు శ్రీనివాస్ రెడ్డి. ''బ్లాక్‌బస్టర్ మూవీ 'గీతాంజలి'కి సీక్వెల్ చేసే అవకాశాన్ని కల్పించిన కోనగారికి, ఎంవీవీగారికి థాంక్స్'' అన్నారు శివ తుర్లపాటి. నటుడు రవికృష్ణ, ఎడిటర్ చోటా కె. ప్రసాద్, సినిమాటోగ్రాఫర్ సుజాత సిద్ధార్థ్, మ్యూజిక్ డైరెక్టర్ ప్రవీణ్ లక్కరాజు మాట్లాడారు.

సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి

– దర్శకుడు విజయ్ బిన్నీ



"ఆర్టిస్టులు సపోర్ట్ చేస్తే ఓ సినిమాను ఎంత త్వరగా పూర్తి చేయవచ్చో ఈ చిత్రంతో నేర్చుకున్నాను. నాగార్జున, 'అల్లరి' నరేశ్, రాజ్ తరుణ్‌గార్లు సపోర్ట్ చేయడం వల్లే ఈ సినిమాను సంక్రాంతి రిలీజ్‌కు రెడీ చేశాం'' అన్నారు విజయ్ బిన్నీ. నాగార్జున హీరోగా 'అల్లరి' నరేశ్, రాజ్ తరుణ్, ఆషికా రంగనాథ్, రుక్సార్ థిల్లాన్, మిర్నా మీనన్ ఇతర కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'నా సామిరంగ'. విజయ్ బిన్నీని దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం విలేకర్లతో విజయ్ బిన్నీ పంచుకున్న విశేషాలు.

• స్నేహం ప్రధానంగా సాగే చిత్రం 'నా సామిరంగ'. 1980–1990 నేపథ్యంలో కథ సాగుతుంది. నాగార్జున, 'అల్లరి' నరేశ్‌గార్ల కాంబినేషన్‌లో వచ్చే సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయి. రాజ్ తరుణ్‌ది ఓ కీలక పాత్ర. అయితే ఈ ముగ్గురి కనెక్టింగ్ పాయింట్ ఏంటి? అనేది సినిమాలో చూడాలి. నాగార్జున, అల్లరి నరేశ్, రాజ్ తరుణ్‌గార్ల సినిమాలకు కొరియోగ్రాఫర్‌గా చేశాను. సో.. నాకు వారితో కంఫర్ట్‌నెస్ ఉంది. మలయాళ హిట్ ఫిల్మ్ 'పొరింజు మరియం జోస్' సోల్‌ను మాత్రమే 'నా సామిరంగ' సినిమాకు తీసుకోవడం జరిగింది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లు మార్పులు చేశాం. నాగార్జునగారు ఆయన అనుభవంతో కొన్ని సలహాలు చెప్పారు. నాగార్జునగారితో ఓ కొత్త దర్శకుడికి సినిమా అంటే అదృష్టమే. అందుకే ఈ సినిమా చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నాను. • దర్శకుణ్ణి కావాలనే చిత్ర పరిశ్రమలోకి వచ్చాను. కొరియోగ్రాఫర్‌గా అయితే అన్ని క్రాఫ్ట్స్‌పై గ్రిప్ ఉండే చాన్స్ ఉందని భావించి, కొరియోగ్రాఫర్‌గా కెరీర్ ఆరంభించాను. నేను ఓ కథతో నాగార్జున గారి దగ్గరకు వెళ్లాను. కానీ ఆయన 'నా సామిరంగ' కథ చేయమని చెప్పారు. ఈ కథను ఓన్ చేసుకుని దర్శకత్వం వహించాను. కమర్షియల్ పంథాలో నా శైలిలో ఈ సినిమాను ప్రత్యేకంగా తెరకెక్కించాను. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. • నేను కొరియోగ్రాఫర్‌ని కాబట్టి నాకు మ్యూజిక్ సెన్స్ ఉంటుంది. కీరవాణిగారిని ఏం అడిగినా, ఏదో ఒక సెన్స్‌తో అడుగుతున్నానని భావించి, సపోర్ట్ చేశారు. ఇందుకు ఆయనకు ధన్యవాదాలు. ఓ కొరియోగ్రాఫర్‌గా విభిన్న రకాల పాటలు ఎలా చేశానో, అలానే దర్శకుడిగా విభిన్న రకాల సినిమాలు చేయాలని ఉంది.


ముఖ్య గమనిక మంచి థ్రిల్లర్ అనిపిస్తోంది – దర్శకుడు మారుతి



• రాజశేఖర్, మారుతి, విరాన్, వేణు మురళీధర్

''ముఖ్య గమనిక' టీజర్ చూశాను. మంచి థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన సినిమా అనిపిస్తోంది. కానిస్టేబుల్‌గా విరాన్ క్యారెక్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది. ఈ సినిమా టీమ్ మొత్తానికి బూస్టప్ ఇస్తుందని ఆశిస్తున్నాను'' అని దర్శకుడు మారుతి అన్నారు. హీరో అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'ముఖ్య గమనిక'. సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లావణ్య హీరోయిన్. ఈ చిత్రం టీజర్‌ను దర్శకుడు మారుతి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా విరాన్ ముత్తంశెట్టి మాట్లాడుతూ– ''ఫిబ్రవరిలో ఈ సినిమాని రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం'' అన్నారు. ''థ్రిల్లింగ్ అంశాలతో ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాగా ఈ సినిమాను రూపొందించాం. విరాన్ చక్కగా నటించారు'' అన్నారు వేణు మురళీధర్. ''మా బేనర్ నుంచి వస్తున్న తొలి చిత్రమిది'' అన్నారు రాజశేఖర్.

రొమాంటిక్ కామెడీ షురూ



• రాకేష్, గౌతమ్ రెడ్డి, వెంకటేశ్, నారా రోహిత్, సంతోష్

నారా రోహిత్, విర్తీ వాఘని జంటగా వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ శనివారం పూజా కార్యక్రమాలతో మొదలైంది. నారా రోహిత్ కెరీర్‌లో ఇది 20వ చిత్రం. ఈ సినిమాను సంతోష్ చిన్నపోళ్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ఎం. ప్రదీప్ వర్మ కెమెరా స్విచ్చాన్ చేయగా, గౌతమ్ రెడ్డి క్లాప్ ఇచ్చారు. విజయ్ కృష్ణ గౌరవ దర్శకత్వం వహించారు. శ్రీదేవీ విజయ్ కుమార్, నరేశ్ విజయకృష్ణ, వాసుకీ ఆనంద్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



ముదిరాజ్/కట్నం ప్రసక్తి లేదు/ M.Com / C. Govt.మేనేజర్/ కెనరా బ్యాంక్/12 Lakhs. PA/5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-13271]

SC హిందూ మాల/M.Tech/C.Govt. Asst. ఇంజినీర్/రైల్వే/8 Lakhs. PA/ 6'ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-13271]

గౌడ/ M.Tech / C.Govt. సైంటిస్ట్/ ఇస్రో/1 Lakh. PM/6'ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-13271]

క్రిస్టియన్ మాల/M.Tech/Govt.Exq. ఇంజినీర్ / R&B Dept/60,000/-PM/ 5'11"ఎత్తు/28సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-13271]

క్రిస్టియన్ మాదిగ/M.Tech/ Govt. గెజిటెడ్ ఆఫీసర్/ఇరిగేషన్ Dept/1 Lakh. PM/6' ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-13271]

MALA/30/5'9"/ B.Tech MBA Govt. Job DRDO 15-L P/A Well Settled వరుడికి తగిన వధువు కావలెను. Ph : 9390933661 [HA-13003]

క్రిస్టియన్ మాల/ కట్నం ప్రసక్తిలేదు/ 28/5'9"/ B.Tech/ C. Govt. రిసెర్చ్ ఆఫీసర్/1 Lakh PM అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13274]

వడ్డెర/M.Tech/ C.Govt. జూనియర్ ఇంజినీర్/ రైల్వే/ 80,000/-pm/ 5'10" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13274]

రజక/కట్నం ప్రసక్తిలేదు/B.Tech (సివిల్)/ Govt. AE/ ఇరిగేషన్ Dept./ 90,000/-pm/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-13274]

SC మాల/B.Tech/ IIT/ C.Govt. సైంటిస్ట్/ DRDO/ 1,50,000/-pm/ 5'8" ఎత్తు/ 30 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 8897389698 [HA-13274]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి California, BE, MS, 27, 5' 9", Apple, 125 K, H1, 50 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి San Francisco, BE, MS, 28, 6' 1", SWE, 200 K, 80 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 30, 5' 10", Qualcomm, 300 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, Seattle, BS, 29, 6', Sr SWE, 200 K, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 28, 5'10", Cloud Engineer, 30 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 30, 6', Software Developer, 140 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 11", Doctor, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, M Tech, 34, 6', Team Leader, 16 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MBA (IM), 27, 5'7", Sr Associate, 30 L P/A, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 26, 5' 6", SWE, 200 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Italy, BE, MS, 27, 5' 2", SWE, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Seattle, BE, MS, 31, 5' 7", SWE, 120 K, H1, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 28, 5' 8", Data Engineer, 100 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Seattle, BE, MS, 26, 5' 7", SWE, 130 K, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి New York, BE, MS, 28, 5' 4", H1, 180 K, 20 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, Dallas, BE, MS, 32, 5' 5", SWE, 100 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

హిందు మాదిగ/B.Tech/ C.Govt. Jr. Asst. ఇంజినీర్/ రైల్వే/70,000/-pm/ 5'8" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7032058965 [HA-13274]

కమ్మ: 45Y/5'9"/ fair/ Business/ Builder/ 5 లక్షలు నెలకు 100Cr ప్రాపర్టీ కలిగిన వరుడికి వధువు కావలెను. Only High Profiles Cont: 8019468462, 8897213126 [H-801462]

CNB మాల క్రిస్టియన్, 46 సం. 1st మ్యారేజ్ ప్రైవేట్ సర్వేయర్ Hydలో, 4 గదుల ఇల్లు గ్రామం లో, 7ఎ. ల్యాండ్, ఎలాంటి బ్యాడ్ హ్యాబిట్స్ లేని వరుడికి వధువు కావలెను. Ph: 9948604039 [HA-13282]

కుల ప్రసక్తి లేదు, 48 సం.ల HIV పాజిటివ్ ఉండి ఆరోగ్యంగా ఉన్న వరునికి HIV పాజిటివ్ ఉండి ఆరోగ్యంగా ఉన్న వధువు కావలెను. Ph: 8019431389 [HA-13282]

SC మాల 43 ఒంటరి రెండవ బిజినెస్ / మంచి ఆస్తి ఇల్లు గల వరునికి 1వ లేదా 2వ వధువు (కుల పట్టింపు లేదు) కావలెను. ఫోన్: 8919914094. (డైరెక్ట్). [H-788498]

కుల ప్రసక్తి లేని 37 సం॥ల వయస్సు గల వరుడుకు వధువు కావలెను. వధువుకు మొదటి/ రెండవ, విడో పిల్లలు ఉన్న వారైనా సంప్రదించండి. దారి ప్రసక్తి లేదు. Ph: 6301055248, 7396730091 [HA-30942]

SC-Mala-Hindu/ 2nd Marriage/ PG/ 5'10"/39/SWE/1,20,000/-PM/Wants Hindu Bride Only (Urgently). Ph 8187861989 No brokers [HA-992]

REDDY GROOM, 29/5'8"/ B.Tech (Civil) Govt. AE "29/5'10"/MBA Business Contact Prabhakar Reddy. Ph: 9391198332 [H-801507]

★★

డైరెక్ట్, కుల కట్నం పట్టింపు లేదు. B.Tech, 45Y, 5'.9" జాబ్ చేస్తున్న ఒంటరి వరునికి లేటు, విడో, డైవర్సీ వెల్ సెటిల్డ్ 1,2వ వధువు కావలెను. నో బ్రోకర్స్. 89776 71978 [B-1255325]

క్రిస్టియన్ లేట్ మ్యారేజ్ వయస్సు 42 సం॥లు 5.8 H, MCA, Software ఇంజనీర్, నెలకు జీతం లక్ష. వరుడికి వధువు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయి కావలెను. 1st (or) 2nd క్రిస్టియన్ సంబంధాలు చూడబడును. ✆ : 77949 11019 [R-1171286]

కమ్మ 38/5'9"/ M.Com, 90k P.M., బిజినెస్ చేయు వరుడికి 1st, 2nd, విడో, డైవోర్స్ వధువు కావలెను. ఫోన్ : 84988 67433 [V-778149]

40 రెండో పెళ్ళి (ఒక పాప) Govt Job వరునికి ఏ బాధరబంది లేని లేట్ మ్యారేజ్ / పిల్లలు లేని Any Govt. Job గల వధువు కావలెను.కులం పట్టింపు లేదు. 8143152503 [W-1220955]

వాల్మీకి బోయ/B.Tech/C.Govt. P.O/ SBI బ్యాంక్/40,000/-PM/5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-13271]

గౌడ/ఏకైక కుమార్తె / C.A / చార్టెడ్ అకౌంటెంట్ / 8 Lakhs. PA / 5'6" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9618007652 [HA-13271]

రజక/B.Tech/C.Govt. క్లర్క్ & క్యాషియర్ /SBI బ్యాంక్ /40,000/-PM / 5'5" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-13271]

వడ్డెర/MA/Govt.గ్రూప్-I ఆఫీసర్/ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ / ICDS/ 70,000/-PM/5'5" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-13271]

MALA/25/5'3"/ B.Tech, MBA Job SWE Sal: 12-L P/A Well Settled Family అందమైన వధువుకు వరుడు కావలెను.Ph: 9390933661 [HA-13003]

గౌడ/27/5'4"/ B.Tech MBA Job Govt. (AEE) 10-L P/A Well Settled Family వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6281925716 [HA-13003]

SC మాల/B.Tech/ C.Govt. Asst. మేనేజర్/ కెనరా బ్యాంక్/60,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13274]

క్రిస్టియన్ మాల/25/5'5"/ B.Tech/ C.Govt. బ్యాంక్ డిప్యూటీ మేనేజర్/ 60,000/- pm అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13274]

యాదవ/BE (ECE)/Govt. కస్టమ్స్ ఆఫీసర్/ 85,000/- pm/ 5'4" ఎత్తు/ 28 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-13274]

కాపు/B.Tech (IT)/ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్/ 60,000/- pm/ 5'5" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9618579861 [HA-13274]

2వ పెళ్లి/54 yrs/ ఫ్యామిలీ పెన్షన్/ 40,000/- pm/ పిల్లలు లేరు/40,000/- pm, Own House & 3 Cr ప్రాపర్టీ గల వధువుకు కుల, ఆస్తి, ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9381250286 [HA-13274]

వరుడు కావలెను



SC హిందూ మాదిగ/B.Tech/Govt. Asst. ఇంజినీర్/ట్రాన్స్‌కో/60,000/-PM / 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-13271]

వైశ్య/58y/విడో/ 5'3"/Steel Plant లో Job/ 1L pm/ 2 సొంత ఇల్లులు/ ఫైనాన్స్ బిజినెస్/ పిల్లలులేని వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 7981958172 [H-801507]

రెడ్డి/విడో/56 సం॥, ఫ్యామిలీ పెన్షనర్, సొంత ఇల్లు, 15 ఎకరాల భూమి గల వధువుకి వరుడు కావలెను. కుల, కట్నం ప్రసక్తి లేదు. ఇల్లరికం. సంప్ర : 9392495590 [H-801507]

వైశ్య/24/5'2"/Dr.(3 Cr) "25/5'4"/SW (2 Cr) "22/5'6"/B.Tech "28/5'4"/ MBA "25/5'3"/BDS వధువులకై సం॥ M. సునిత. Ph: 9346019313 [H-801507]

రెడ్డి/విడో/46y/5'5"/ V.Fair/ Govt. Teacher/ సొంత ఇల్లు & బిజినెస్‌లు/ 25 ఎకరాల మాగాణి/ 3L pm ఏబాదరాబందీలేని వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 7093717220 [H-801507]

కాపు: డైవర్సీ/29y/B.Tech/MBA/1 Lakh P/M/ Hydలో Own Plots. వెలమ/ 26y/B.E/ Only Daughter. Hydలో జాబ్ గల వధువుల కు తగిన వరులు కావలెను. Ph: 6309344166 [H-787769]

రెడ్డి: 30y/M.Com & MBA/ Bank Officer/ 75K P/M డైవర్సీ/పిల్లలు లేరు. కమ్మ /25y/ SWE/50K P/M Own Plots గల అందమైన వధువులకు తగిన వరులు కావలెను. Ph: 9985746131 [H-787769]

రెండోపెళ్ళి: విడో/45y/ వెటర్నరీ & Animal Husbandary Dept/ 1 L P/M/ Own House/ పొలాలు, కోట్ల ప్రాపర్టీ గల వధువుకు కులప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 7842769928 [H-787769]

రెడ్డి: డైవర్సీ/26y/B.Tech/80K P/M/ 3ఎ॥ ఫాంల్యాండ్, యాదవ / 28y/MBA/Govt Job/65,000/- P/M, కోట్ల ప్రాపర్టీ గల వధువులకు తగిన వరులు కావలెను. Ph: 9985748142 [H-787769]

రెండవపెళ్ళి: విడో/ 38y/ Fair/ Govt Job/ Warangal/ వెల్ సెటిల్/ పిల్లలు లేని, ఏ బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/ BC వరుడు కావలెను. (పిల్లలున్నా OK) Ph: 8519803423 [H-787769]

రెడ్డి: 25y/5'4"/B.Tech/ 25 లక్షలు P/A/ 50 Cr Property/ Only Daughterకి Local/ job & Business చేయు వరుడు కావలెను. Ph: 8897213126, 8019468462 [H-801462]

రెడ్డి: 42y/5'3"/Fair/ Own Pharmacy/ 2 లక్షలు నెలకు/ 20 Acres Land/30Cr ప్రాపర్టీ కలిగిన వధువుకి బాగా స్థిరపడిన వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8019484384, 7396608019 [H-801462]

కమ్మ: 35y/5'6"/Fair/ G.Employ/ 1 లక్ష P/M / 20 Cr Property, Own Shopping Mall, Well Settled వధువుకి వరుడు కావలెను. Rich Persons Cont: 7396608019, 8019484384 [H-801462]

వైశ్య: 45y/5'3"/H Fair/ వీడో/ Own Hostel / 3 Lakhs P/M/ 50 Cr ప్రాపర్టీ Rich Ladyకి Job & Business, Settled వరుడు కావలెను. 8019484384, 7396608019 [H-801462]

రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ Age: 29, Qly: డిగ్రీ/సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd (ఇల్లరికం OK) Ph: 8143011223 [HA-13282]

New year, సంక్రాంతి ఫెస్టివల్ ఆఫర్. విడో, డైవర్సీ, 2వ పెళ్లి మహిళలకు రిజిస్ట్రేషన్ ఫీ 1000/- మాత్రమే. ఈ రోజే సంప్రదించండి. 8247888908 [HA-13282]

2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/35yrs/M.Sc/ బ్యాంక్ మేనేజర్/1 లక్ష 30 వేలు(pm) /సొంత ఇల్లు+కార్ పిల్లలు లేని 100 కోట్ల ఆస్తి గల V.డైవర్స్ వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK). 8341454870 [H-787951]

రెడ్డి/30y/5'4"/1st మ్యా/కుల పట్టింపు లేదు/ఫెయిర్/M.Com/Govt. ఎంప్లాయ్/65K (PM)/ వెల్ సెటిల్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం, 1st & 2nd మ్యా OK) సంప్ర : 8008474869 [H-787951]

రెడ్డి/కుల పట్టింపు లేదు/రెండవ పెళ్లి/53Y/విడో/సొంత ఇల్లులు/రెంట్స్/పిల్లలు లేరు/ సొంత ప్రాపర్టీ /ఎలాంటి బాదరబందీ లేని వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్) 7799083500, 7386660643. [H-787951]

SC మాదిగ/B.Tech (సివిల్) Govt/AEE ఇరిగేషన్ Dept/10 Lakhs PA/5'4"ఎత్తు/25 సం॥ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093, 9703978131 [H-787951]

బ్రాహ్మణ/24/5'3"/B.SC "27/5'4"/MBA "30/ 5'3"/B.SC "32/5'2"/ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్/పురోహితులకు మ్యారేజ్ త్వరగా కుదుర్చబడును. PH: 7842635086 [H-787951]

Reddy (Motati)/ 30yrs/5'1, LLB, LLM (Nalsar-corporate law) Working in Private co, Looking Profession Lawyer/CA/ CS/ Bank in Same Community. Ph: 9959721617 [H-787904]

★★

బ్రాహ్మణ మరియు రెడ్డి విడో 58 Yrs సొంత ఇల్లు గల Govt. ఉద్యోగి పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి సెల్: 79890 41603. [T-4829]

కుల ప్రసక్తి లేదు/రెడ్డి/రెండవ సంబంధం/H: 5'4", కలర్ : ఎరుపు/బిజినెస్ కలిగిన వధువుకు వరుడు కావలెను. Ph: 9121300377 [HA-13287]

వేదికలు



గంగపుత్ర/బెస్త/కులము వారికి AP+TS సంబంధములు చూడబడును. ఫాస్ట్ సెటిల్‌మెంట్ మా వద్ద SWE/ Govt./ Pvt/ మెడికో చూడబడును. Ph: 6301621607 [HA-13003]

ఫాస్ట్ సెటిల్‌మెంట్ కుల పట్టింపులేని అన్ని కులముల వారికి 1st & IInd సంబంధములు చూడబడును. Pvt/SWE/ Govt/ బిజినెస్ AP, TS ప్రాంతం వారికి సంబంధములు చూడబడును. Ph: 8897891964 [HA-13003]

శ్రీ శ్రీరస్తు శుభమస్తు. ఓన్లీ రెడ్డీస్ గత 15 సం.లుగా అనేక జంటలు కలిపిన సంస్థ. ఇండియా అబ్రోడ్ సంబంధాలు కలవు. మా బ్రాంచెస్ Hyd, విజయవాడ, బెంగళూరు Ph: 9100454789 [HA-13282]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13282]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13282]

Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13282]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13282]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles తో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13282]

పెళ్లి సంబంధాలు-కాపు, మున్నూరు కాపు, తెలగ, బలిజ, చౌదరి, రెడ్డి కులస్థులకు, సాఫ్ట్ వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ వారికి Specialగా చూడబడును, పూర్ణ మ్యాట్రిమోనీ, తిరుపతి, 7093722724. [T-1983]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 26-1-2024వ తేదీ ఉ॥ 9 గం॥లకు 64వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయం వేదిక మరియు మ 2॥లకు 19వ పునర్వివాహ పరిచయ వేదిక, విజయవాడ, K.B.N. కాలేజీలో జరుగును. ✆ 99895 00130 [B-1234]

150కి॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriagelines.com ✆ 94920 33897, 94904 16355, 94407 85888 [B-610]

సీపీడబ్ల్యూఎస్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారు చంద్రశేఖర్ రెడ్డి



యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చంద్రశేఖరరెడ్డి, రాజారావు తదితరులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): గ్రామీణ రక్షిత మంచినీటి సమగ్ర పథకాలలోని వివిధ విభాగాల లో పనిచేస్తున్న కార్మికులను అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి భరోసా కల్పించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారు ఎన్. చంద్రశేఖర రెడ్డి అన్నారు. ఏపీ ఆర్‌డబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర స్థాయి సమావేశం శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగింది. యూనియన్ గౌరవాధ్యక్షులు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని 2 లక్షల మంది ఉద్యోగులకు భరోసా కల్పించి చిన్న స్థాయి ఉద్యోగులను ఆదుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ సమగ్ర నీటి సరఫరా విభాగాల్లో వివిధ క్యాడర్లలో ఎలక్ట్రీషియన్స్, లైన్‌మెన్స్, ఫిట్టర్లు, అటెండర్ల వంటి వారు గత రెండు దశాబ్దాలుగా విధులు నిర్వహించే కాంట్రాక్ట్ వ్యవస్థ ఉద్యోగులను ఆప్కాస్‌లోకి చేర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ గోసిపాతల శ్రీనివాస్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాయుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించారు.

తైక్వాండోలో ఏపీ విద్యార్థుల సత్తా

సాక్షి, అమరావతి: జాతీయ స్కూల్ గేమ్స్ (ఎస్‌ఎస్‌జీ-67)లో ఏపీ విద్యార్థుల విజయ పరంపర కొనసాగుతోంది. గత నెల 31 నుంచి శుక్రవారం వరకు మధ్యప్రదేశ్‌లోని బీటల్‌లో జరిగిన పోటీల్లో తైక్వాండో అండర్ 14, 17, 19 విభాగంలో ఆంధ్రప్రదేశ్ బాల, బాలికల బృందాలు సత్తా చాటి రజత, కాంస్య పతకాలు సాధించాయి. అండర్-19 బాలికల విభాగంలో అన్నమయ్య జిల్లా కోడూరుకు చెందిన ఎస్వీ జూనియర్ కాలేజీ విద్యార్థిని హస్తి తేజస్విని రజతం, విజయనగరం జిల్లా కస్పా మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వారణాసి హిమశ్రీ కాంస్య పతకం సాధించారు. అండర్-14 విభాగంలో నంద్యాల జిల్లా భాగ్యనగరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఆకుల సమీర కాంస్య పతకం సాధించింది. బాలుర అండర్-17 విభాగంలో కాకినాడ ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థి పెదగాడి ధనుష్ తేజ కాంస్యం సాధించాడు. విజేతలను శనివారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేశ్‌కుమార్ అభినందించారు.

నేటి నుంచి రాష్ట్రమంతటా 'జన భాగీధారీ'

సాక్షి, అమరావతి: 'సామాజిక న్యాయ మహా శిల్పం' పేరుతో విజయవాడ స్వరాజ్ మైదానంలో ఈ నెల 19వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల ఎత్తయిన కాంస్య విగ్రహంతో పాటు, మెమోరియల్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభోత్సవం చేస్తున్న నేపథ్యంలో.. ఆదివారం నుంచి రాష్ట్రమంతటా క్షేత్రస్థాయిలో 'జన భాగీధారీ' కార్యక్రమాలను నిర్వహించనుంది. 11వ తేదీ దాకా ఐదు రోజులపాటు అన్ని గ్రామ, వార్డుల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని సూచిస్తూ గ్రామ వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ టీఎస్ చేతన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో పాటు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు ఆదేశాలిచ్చారు. ఎక్కడికక్కడ జరిగే ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలూ హాజరయ్యేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఆదివారం మొదలు 11వ తేదీ మధ్య ఐదు రోజుల వ్యవధిలో స్థానికంగా వెసులుబాటు ఉన్న ఏదో ఒక రోజున ఆయా సచివాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. అంబేడ్కర్ సూచించిన బాటలోనే తాము పయనిస్తామంటూ కార్యక్రమానికి హాజరైన వారు సంతకాలు చేసేందుకు 'అంబేడ్కర్ 125 అడుగుల ఎత్తయిన కాంస్య విగ్రహం, మెమోరియల్' ఫొటోతో కూడిన ఫ్లెక్సీని కూడా అందుబాటులో ఉంచుతారు.

క్లుప్తంగా...

చింతపల్లిలో 8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత

గజగజలాడుతున్న మన్యం



పాడేరు కార్మెంట్ జంక్షన్ వద్ద దట్టంగా కురుస్తున్న పొగమంచు

సాక్షి, పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా): జిల్లా వ్యాప్తంగా చలిగాలులు విజృంభిస్తున్నాయి. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. చింతపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం వద్ద శుక్రవారం 14.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా ఒక్కరోజు వ్యవధిలో శనివారానికి 8 డిగ్రీలకు పడిపోయింది. అరకు లోయలో శుక్రవారం 12 డిగ్రీలు కాగా శనివారం 8.3 డిగ్రీలు, పాడేరు మండలం మినుములూరు కేంద్రం కాఫీబోర్డులో శుక్రవారం 12 డిగ్రీలు నమోదు కాగా శనివారం 10 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. మరోవైపు పొగమంచు కూడ దట్టంగా కురుస్తోంది. సాయంత్రం నుంచే చలిగాలుల తీవ్రత అధికంగా ఉంది. గిరిజనులు తమ నివాసాల వద్ద చలిమంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు.

పన్ను చెల్లించని విదేశీ సిగరెట్లు పట్టివేత

రూ.1.11కోట్ల విలువైన సిగరెట్ల తరలింపుపై కేసు నమోదు

సాక్షి, అమరావతి: పన్నులు చెల్లించకుండా అక్రమంగా తరలిస్తున్న విలువైన విదేశీ సిగరెట్లను విజయవాడ సెంట్రల్ జీఎస్టీ ఎగవేత నిరోధక యూనిట్ అధికారుల బృందం పట్టుకుంది. రూ.1,11,59,964 విలువైన సిగరెట్లను తరలించడంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లో వెళితే.. డీపీ వరల్డ్ ఎక్స్‌ప్రెసెస్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వెంకటేశ్వర ట్రేడర్స్‌కు విదేశీ సిగరెట్లను స్మగ్లింగ్ చేస్తున్నట్లు సమాచారం అందుకున్న జీఎస్టీ ఎగవేత నిరోధక విభాగం అధికారుల బృందం సోదాలు నిర్వహించింది. ఏపీ16 టీఎస్ 7933 వాహనంలో బీహార్ నుంచి గోల్డ్ విమల్ బ్రాండ్ 60 బ్యాగ్‌లు (కార్టన్‌లు), గోల్డ్ బ్రాండ్ 90 బ్యాగ్(కార్టన్‌లు)లలో 16,20,000 సిగరెట్ స్టిక్స్‌ను గుర్తించారు. వాటికి రూ.33,36,300 విలువైన పన్ను చెల్లించకుండా ఎగవేసినట్టు నిర్ధారించారు. దీనికితోడు అన్ని రకాల సుంకాల (సెస్)తో కలిపి రూ.78,23,664 ఉంటుందని అంచనా వేశారు. వాటి మొత్తం విలువ రూ.1,11,59,964 నిర్ధారించారు.

ఎమ్మెల్సీ పోతుల సునీత సోదరుని హత్య



తుగ్గలి: ఎమ్మెల్సీ పోతుల సునీత సోదరుడు పూజారి రాము (57) శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. కర్నూలు జిల్లా తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్లు రైల్వే జంక్షన్‌లో ఈ దారుణ ఘటన కలకలం సృష్టించింది. పెండేకల్లుకి చెందిన పూజారి పెద్ద ఈశ్వరయ్య కుమారుడు రాము 30 ఏళ్ల క్రితం పీపుల్స్ వార్‌లో పనిచేశాడు. 1991లో సరెండర్ అయ్యాడు. తర్వాత అదే గ్రామంలోని ఆయన అక్క సావిత్రమ్మ, పెద్దనాన్న ఇంట్లో ఉండేవాడు. ఈ నేపథ్యంలో పదేళ్లుగా ఆయన మానసిక వ్యాధితో బాధపడుతున్నారు. తర్వాత ఆయన అక్కడే రైల్వేస్టేషన్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో తిరుగుతుండేవాడు. శనివారం రాత్రి స్టేషన్ సమీపంలో పడుకున్న రాము తలపై గుర్తు తెలియని వ్యక్తులు బండరాయి వేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా పది నెలల క్రితం ఇదే రైల్వే స్టేషన్ సమీపంలో మతి స్థిమితం లేని గుర్తు తెలియని ఒక వ్యక్తిని ఇదే తరహాలో తలపై బండరాయితో కొట్టి హత్య చేశారు.

ఘన వ్యర్థాల మార్పుతో పారిశుద్ధ్యం సులభతరం

సాలిడ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌పై సదస్సులో వక్తల ఉద్బోధ

సాక్షి, అమరావతి: ఘన వ్యర్థాలను ఉప ఉత్పత్తులుగా మార్చటం ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ సులభతరంగా ఉంటుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ – స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ల ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో 'ఇంటిగ్రేటెడ్ అండ్ సస్టైనబుల్ సాలిడ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (ఎస్ఎల్ఆర్ఎం) ప్రాజెక్ట్ నమూనాలపై జిల్లా అధికారులకు ఒకరోజు వర్క్‌షాపు జరిగింది. 'క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్)' నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా గ్రామాల్లో సైతం ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి, ఆ చెత్తను ఆయా గ్రామాల్లోనే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లలో ఉప ఉత్పత్తులు మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా 'చెత్త నుంచి సంపద' విధానానికి శ్రీకారం చుట్టిందని ఆ వర్క్‌షాపులో పాల్గొన్న పలువురు వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ శాఖ కమిషనర్ సూర్యకుమారి, ఇంటిగ్రేటెడ్ అండ్ సస్టైనబుల్ సాలిడ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ వ్యవస్థాపకుడు సి. శ్రీనివాసన్, టాటా ట్రస్ట్ ప్రతినిధి మనోజ్, ఏలూరు జిల్లా కలెక్టర్ వి. ప్రసన్న వెంకటేష్ పాల్గొనగా ఆన్‌లైన్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత ప్రభుత్వ అధికారులు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

పల్లె సీమలు కళకళ

▶ మొదటి పేజీ తరువాయి

తీసుకెళ్తున్నా. గతంలో అమరావతి నుంచి తెచ్చుకునే వాడ్ని. రానుపోనూ రూ.100, రవాణాకు కట్టకు రూ.30, దింపడానికి మరో రూ.20 వరకు ఖర్చయ్యేది. ఇప్పుడు ఆ సొమ్ములు ఆదా అవుతున్నాయి. సాయి ఎఫ్ఎంజీ పేరిట సీహెచ్‌సీ ఏర్పాటు చేసుకున్నాం. రూ.15 లక్షలతో ట్రాక్టర్, ట్రాలీ, విత్తనం గొర్రులు, తైవాన్ స్ప్రేయర్లు తీసుకున్నాం. గ్రూపులో ఉన్న సభ్యులతో పాటు మా గ్రామంలో 40 మందికి పైగా రైతులు వీటిని ఉపయోగించుకుంటున్నారు. వైఎస్సార్ రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ, పంట నష్టపరిహారం, ఉచిత పంటల బీమా వంటి రైతు సంక్షేమ పథకాలే కాదు.. అమ్మఒడి, విద్యాదీవెన, విద్యావసతి వంటి పథకాలన్నీ నూటికి 90 మందికిపైగా రైతులకు అందుతున్నాయి' అని చెప్పాడు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలందరూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వల్ల ఇంత మేలు ఊహించలేదని, అన్నదాతల జీవితాల్లో వెలుగులు నింపుతోందని కొనియాడుతున్నారు.

నాలెడ్జ్ హబ్‌లుగా ఆర్బీకేలు

☛ ఆర్బీకేలు కేంద్రంగా నిర్వహిస్తోన్న పొలంబడులు, తోటబడులు, పట్టుబడులు, మత్స్యసాగు, పశు విజ్ఞానబడుల ద్వారా నాణ్యమైన దిగుబడులే లక్ష్యంగా రైతుల్లో నైపుణ్యాభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ధాన్యం సహా ఇతర పంట ఉత్పత్తులకు మార్కెట్‌లో ధరలు పతనమైనప్పుడు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేస్తున్నారు.

☛ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఈ క్రాప్ నమోదు చేస్తూ వాస్తవ సాగుదారులకు పంట రుణాలు, పంటల బీమా, పంట నష్టపరిహారం ఇలా ప్రతి ఒక్కటి అర్హత ఉన్న ప్రతీ రైతుకు అందేలా ఆర్బీకే సిబ్బంది కృషి చేస్తున్నారు. పశువులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఉచితంగా మందులిస్తున్నారు. సర్టిఫై చేసిన సంపూర్ణ మిశ్రమ దాణా, పశుగ్రాసం సరఫరా చేస్తుండడంతో గతంతో పోలిస్తే 15–20 శాతం పాల దిగుబడి పెరిగిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

☛ ఆర్బీకే సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు పొరుగు రాష్ట్రాలే కాదు.. విదేశాలు సైతం క్యూ కడుతున్నాయి. తమ ప్రాంతాల్లో ఆచరణలో పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఆర్బీకే సేవలను అధ్యయనం చేసేందుకు గతేడాది ఇథియోపియా, వియత్నాం దేశాల అత్యున్నత స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారుల బృందాలు రాష్ట్రంలో పర్యటించాయి. ప్రతిష్టాత్మక యూఎన్ చాంపియన్ అవార్డుకు నామినేట్ కావడంతో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు దక్కాయి.

☛ ఈ క్రాప్ వల్ల మొత్తం పంటల సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటోంది. ఏ సమయంలో ఏ పంట వేస్తే బావుంటుందో, ఏ పంటకు మార్కెట్ ఎలా ఉంటుందో ఎప్పటికప్పుడు ఆర్బీకే చానల్ రైతులకు మార్గ నిర్దేశం చేస్తోంది. ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే ఆ సీజన్ ముగియకముందే పరిహారం ఇస్తున్నారు.



చంద్రబాబు అధికారంలో ఉండగా విత్తనాల కోసం రైతుల అగచాట్లుపై పత్రికల్లో వచ్చిన కథనాలు

ఆర్బీకేలలో పంపిణీ చేసిన సాగు ఉత్పాదకాలిలా..

☛ మూడున్నరేళ్లలో ఆర్బీకేల ద్వారా రూ.1027.66 కోట్ల రాయితీతో 58 లక్షల మంది రైతులకు 34.09 లక్షల క్వింటాళ్ల సర్టిఫై చేసిన సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేశారు. వరి, అపరాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, పచ్చిరొట్ట విత్తనాలు.. పత్తి, మిరప వంటి నాన్ సబ్సిడీ విత్తనాలను సైతం అందిస్తున్నారు. ఇలా రూ.13 కోట్ల విలువైన 1,661 క్వింటాళ్ల సర్టిఫైడ్ పత్తి, మిరప, వరి, మొక్కజొన్న, సజ్జ, సోయాబీన్ వంటి నాన్ సబ్సిడీ విత్తనాలను 30 వేల మంది రైతులకు సరఫరా చేసారు.

☛ రూ.1,312 కోట్ల విలువైన 11.88 లక్షల టన్నుల ఎరువులను 31.54 లక్షల మంది రైతులకు పంపిణీ చేశారు. పైగా గ్రామ స్థాయిలో పంపిణీ చేయడంతో రైతులకు రవాణా చార్జీలు కలిసొస్తున్నాయి. ఒక్క ఎరువుల పంపిణీ వల్ల బ్యాగ్‌పై రూ.20–30 మేర రవాణా భారం ఆదా అవుతుంది. ఈ విధంగా మూడున్నరేళ్లలో రూ.50 కోట్లకు పైగా రైతులకు సొమ్ము ఆదా అయ్యింది.

☛ సాగు ఉత్పాదకాల కోసం సీజన్‌లో నాలుగైదుసార్లు మండల కేంద్రాలకు రానుపోను ఖర్చులు లెక్కేస్తే మరో రూ.150 కోట్ల వరకు రైతులకు ఆదా అయింది. ఆర్బీకేలకు అనుబంధంగా 40 శాతం సబ్సిడీపై రూ.1052.16 కోట్ల విలువైన 6,362 ట్రాక్టర్లు, 491 కంబైన్డ్ హార్వెస్టర్లు, 36,153 ఇతర వ్యవసాయ పనిముట్లు సమకూర్చారు. గ్రామంలోనే వీటిని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతులకు ఎంతగానో లబ్ధి చేకూరుతోంది.

పాడి, ఆక్వా రైతుకు వెన్నుదన్ను

☛ విత్తనాలు, ఎరువులే కాదు పాడి రైతులకు పశుగ్రాసం, సంపూర్ణ మిశ్రమ దాణా, ఆక్వా రైతులకు రొయ్యల ఫీడ్, చేపల సీడ్ ఇలా ప్రతి ఒక్కటి ఆర్బీకేల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఈ మూడున్నరేళ్లలో పాడి రైతులకు 75 శాతం సబ్సిడీపై 4 లక్షల మంది రైతులకు 7,117.35 టన్నుల పశుగ్రాసం విత్తనాలు పంపిణీ చేశారు. వీటి ద్వారా రైతులు తమ సొంత క్షేత్రాల్లో 35 లక్షల టన్నులకు పైగా మేలైన పశుగ్రాసాన్ని ఉత్పత్తి చేసి పశువులకు అందించారు.

☛ 60 శాతం సబ్సిడీపై 78,018 టన్నుల సంపూర్ణ మిశ్రమ దాణా, 40 శాతం సబ్సిడీపై 6,500 మంది రైతులకు 7,807 చాఫ్ కట్టర్స్ పంపిణీ చేశారు. ఆర్బీకేల ద్వారా 1.86 కోట్ల జీవాలకు ప్రథమ చికిత్సలు, 2.56 కోట్ల జీవాలకు నట్టల నివారణా మందుల పంపిణీ, 2.43 కోట్ల పశువులకు టీకాలు వేశారు. 17.76 లక్షల పశువులకు కృత్రిమ గర్భధారణ చేయడం ద్వారా 11.60 లక్షల దూడలకు జన్మనిచ్చేలా చేశారు. 37.72 లక్షల పశువులకు పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ చేశారు.

☛ 7.39 లక్షల పశువుల నుంచి నమూనాలను సేకరించి పశు వ్యాధి నిర్ధారణ ల్యాబ్స్ ద్వారా ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరిపి సత్వర వైద్య సేవలందించేలా కృషి చేశారు. పశువిజ్ఞాన బడుల ద్వారా 4.73 లక్షల మంది రైతులకు శిక్షణ ఇచ్చారు. ఆక్వా రైతులకు రూ.15.10 కోట్ల విలువైన 2809.76 టన్నుల ఆక్వా ఫీడ్ పంపిణీ చేశారు. 25,022 మందికి కేసీసీ కార్డుల ద్వారా రూ.3350.36 కోట్ల రుణాలు అందించారు. ఆక్వా కార్యకలాపాలకు సంబంధించి వివిధ రకాల లైసెన్సులు 36,300 జారీ చేశారు.

సీజన్‌లో ఐదారు లక్షలు మిగులుతోంది..

బాపట్ల జిల్లా పొన్నూరు నియోజకవర్గంలో తొట్టెంపూడి.. ఒక కుగ్రామం. మండల కేంద్రానికి 10 కిలోమీటర్లు.. నియోజకవర్గ కేంద్రానికి 12 కి.మీ. జిల్లా కేంద్రానికి 27కి.మీ దూరంలో ఉంది. 424 కుటుంబాలు, 1,177 జనాభా. వ్యవసాయమే వీరికి జీవనాధారం. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు తెచ్చుకునేందుకు ఒక్కో రైతుకు రూ.500 నుంచి రూ.1000 చొప్పున ఒక్కో సీజన్‌లో సగటున ఐదారు లక్షలు ఖర్చయ్యేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ఏ ఒక్క రైతు గ్రామం విడిచి వెళ్లడం లేదు. ఏది కావాలన్నా గ్రామంలోని ఆర్బీకేకు ఇలా వెళ్లి అలా తెచ్చుకుంటున్నారు. దొరుకుతాయో లేదోననే టెన్షన్ లేదు. రవాణా చార్జీలు తగ్గాయి. హ్యాండ్‌లింగ్ చార్జీల్లేవు. పైగా మార్కెట్ రేటు కంటే 10 శాతం తక్కువగానే దొరుకుతున్నాయి. పొలం బడులతో పెట్టుబడి ఖర్చు తగ్గింది. దిగుబడులు పెరిగాయి. పండిన ధాన్యమంతా ఆర్బీకే ద్వారానే విక్రయించుకోగలుగుతున్నాం. పంట రుణాలు, ఈ క్రాప్ నమోదు, పంటల బీమా, పంట నష్టపరిహారం ఇలా ప్రతి ఒక్కటి అర్హత ఉన్న ప్రతి రైతుకు అందేలా వ్యవసాయ సహాయకుడు (వీఏఏ) కృషి చేస్తున్నారంటూ తొట్టెంపూడి గ్రామ రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతి సీజన్‌లో రైతులందరికి కలిపి సగటున ఐదారు లక్షలు ఆదా అవుతోందని చెప్పారు.

నాడు.. రోజుల తరబడి పడిగాపులు



గతంలో సీజన్ మొదలైందంటే చాలు.. రైతులు విత్తుకు ముందే విత్తనం కోసం, విత్తిన తర్వాత ఎరువుల కోసం పడరాని పాట్లు పడే వారు. విత్తనం దొరికే వరకు కంటిమీద కునుకు ఉండేది కాదు. ఎప్పుడు వస్తాయో.. ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి. పనులు మానుకొని మండల కేంద్రానికి పరుగులు తీసేవారు. ఎండకు ఎండి, వానకు తడుస్తూ పగలనకా, రేయనకా నిద్రాహారాలు మాని సొసైటీల వద్ద పడిగాపులు పడితే కానీ, కాసిన్ని విత్తన గింజలు, ఎరువు గుళికలు దొరికేవి కావు. అప్పట్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వారికి, గ్రామంలో కాస్త పలుకుబడి ఉన్న వారికి ఇవ్వగా మిగిలినవి మాత్రమే సన్న, చిన్నకారు రైతులకు విదిల్చేవారు. విత్తనాలు, ఎరువులు చేతికొస్తే పంట చేతికొచ్చినంత ఆనందపడే పరిస్థితి ఉండేది. సీజన్‌లో కనీసం నాలుగైదు సార్లు తిరిగితే కానీ దొరికేవి కావు. పైగా మండల స్థాయిలో జరిగే పంపిణీ వల్ల రవాణా చార్జీలు రైతులకు తడిసి మోపెడయ్యేవి. వెళ్లిన ప్రతిసారి దూరాభారాన్ని బట్టి తక్కువలో తక్కువ భోజన, రవాణా చార్జీలకు రూ.200 ఖర్చయ్యేది. ఎరువుల కట్ట(బస్తా) గ్రామానికి తెచ్చేందుకు రవాణా, లోడింగ్, అన్‌లోడింగ్‌కు మరో రూ.20–30 చొప్పున ఖర్చయ్యేది. డిమాండ్ చేసిన ధర ముట్టచెప్పడంతో పాటు అవసరం ఉన్నా లేకున్నా డీలర్ అంటగట్టే పురుగుల మందులు కొంటే కానీ ఎరువుల కట్ట చేతికొచ్చేది కాదు. ఎక్కడకెళ్లినా విత్తనాల కోసం చెప్పుల క్యూ కన్పించేది. మండుటెండలో నిల్చొని స్పృహ తప్పి పడిపోవడం, వడగాడ్పుల బారినపడి మృత్యువాత పడడం అప్పట్లో సర్వ సాధారణం. అదునులోపు నాణ్యమైన విత్తనం దొరక్క నకిలీ, నాసిరకం విత్తనాల బారిన పడేవారు. బ్లాక్ మార్కెట్‌లో ఎమ్మార్పీకి మించి ముట్టజెపితే కానీ ఎరువులు దొరికేవి కావు. మోతాదుకు మించి ఎరువులు, పురుగుల మందులు చల్లినా సకాలంలో విత్తక.. విత్తినా ఆశించిన దిగుబడి రాక ఏటా వేల కోట్ల రూపాయల పెట్టుబడి కోల్పోయి అప్పుల పాలయ్యేవారు. సీజన్ మొదలైందంటే చాలు పేపర్లలో.. టీవీల్లో ఎక్కడ చూసినా విత్తనాలు దొరక్క రైతుల పడిగాపులు, రాయితీ విత్తు రోజంతా చిత్తు.. రైతులకు విత్తన పాట్లు.. వడగాల్పుల బారిన పడి రైతులు మృత్యువాత.. బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు.. అంటూ పతాక శీర్షికల్లో కథనాలు వచ్చేవి.

నేడు.. సీజన్‌కు ముందుగానే ఇన్‌పుట్స్



నేడు గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలతో రైతుల వెతలకు పూర్తిగా చెక్ పడింది. సాగు ఉత్పాదకాలను రైతుల ముంగిటకు తీసుకెళ్లాలన్న సంకల్పంతో సచివాలయాలకు అనుబంధంగా ఒకేసారి 10,778 ఆర్బీకేలను 2020 మే 30న ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రతి ఆర్బీకేలో గ్రాడ్యుయేట్ చదివిన 14,362 వ్యవసాయ, ఉద్యాన, పట్టు, పశు సంవర్ధక, మత్స్య సహాయకులు అనునిత్యం రైతులను చేయిపట్టి నడిపిస్తున్నారు. వీరికి తోడు అనుభవజ్ఞులైన బహుళార్థ వ్యవసాయ విస్తరణ అధికారులు, గోపాల మిత్రలతో పాటు ప్రతి ఆర్బీకేకొక గ్రామ వలంటీర్, బ్యాంకింగ్ కరస్పాండెంట్‌లు సేవలందిస్తున్నారు. ప్రతి ఆర్బీకేలో అత్యాధునిక డిజిటల్ కియోస్క్, స్మార్ట్ టీవీ, డిజిటల్ లైబ్రరీ, సీడ్, మాయిశ్చర్, సాయిల్ టెస్టింగ్ కిట్‌లను అందుబాటులో ఉంచారు. వాతావరణ, మార్కెట్ సమాచారంతో పాటు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, ఆక్వా ఫీడ్, పశుగ్రాసం, సంపూర్ణ మిశ్రమ దాణా ఇలా ఏది కావాలన్నా బుక్ చేసుకున్న 24 గంటల్లోనే సరఫరా చేస్తున్నారు. ముఖ్యంగా సీజన్‌కు ముందుగానే అగ్రి ల్యాబ్స్‌లో సర్టిఫై చేసిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులను గ్రామ స్థాయిలో నిల్వ చేసి దుక్కి పనులు ప్రారంభం కాకముందే రైతులు అడిగిన మరుక్షణం వారికి అందిస్తున్నారు. విత్తనాలు, ఎరువులు దొరుకుతాయో లేదోననే బెంగలేదు. పైగా సర్టిఫై చేసి, పంపిణీ చేస్తుండడం వల్ల నకిలీల ఊసు లేదు. నాసిరకం మాట లేదు. బ్లాక్ మార్కెటింగ్ జాడలేదు. ఫలితంగా నేడు పల్లెల్లో ఎక్కడా చూద్దామన్నా బారులు తీరిన రైతులు మచ్చుకైనా కన్పించడం లేదు. మార్పు అంటే ఇదే కదా..

ఈ ప్రభుత్వం వచ్చాక ఎంతో మేలు



నాకు వ్యవసాయం తప్ప మరొకటి తెలియదు. సొంత భూమి లేదు. 10 ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి సాగు చేస్తున్నా. గతంలో ఏనాడూ కౌలు కార్డు తీసుకోలేదు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఆర్బీకే ద్వారా ఏటా పంటసాగు హక్కు పత్రం(సీసీఆర్సీ) తీసుకుంటున్నా. ఈ కార్డు ద్వారా ప్రతి సీజన్‌లో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు మా గ్రామంలోనే తీసుకుంటున్నా. వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా రూ.13,500 చొప్పున అందింది. ఉచిత పంటల బీమా పరిహారం రూ.15 వేలు వచ్చింది. మా పిల్లలకు అమ్మఒడి, విద్యాదీవెన వచ్చింది. మా ఆవిడకు ఆసరా వచ్చింది. ఇంతకంటే రైతులకు ఇంకేం కావాలి?

– పెద్దబోయిన వెంకటేశ్వరరావు, కౌలురైతు, ఎండ్రాయి, అమరావతి మండలం

విత్తనం కోసం తిప్పల్లేవు..



నాకు రెండెకరాలుంది. ఏటా వేరుశనగ సాగు చేస్తుంటా. గతంలో విత్తనాల కోసం పడరాని పాట్లు పడేవాడ్ని. దొరుకుతాయో లేదో కూడా నమ్మకం ఉండేది కాదు. విత్తనాల కోసం రాజకీయ నాయకుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. విత్తనం దొరికే వరకు ఒకటే టెన్షన్. నిజంగా నరకం కన్పించేది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఇంకా సీజన్ మొదలవకముందే ఆర్బీకే ద్వారా మా గ్రామంలోనే కావాల్సిన విత్తనం ఇస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో సబ్సిడీపై 90 కేజీల విత్తనం తీసుకున్నా. చాలా ఆనందంగా ఉంది.

– చింతమను చిన్న వెంకటస్వామి, కలుగొట్ల, కర్నూలు జిల్లా

నిజంగా ఇదొక విప్లవాత్మక మార్పు



గ్రామ స్థాయిలో రైతు సేవల కోసం ప్రత్యేకంగా ఆర్బీకే వ్యవస్థ ఏర్పాటు చేయడం ఆనందకరం. ప్రతి పంట ఎలక్ట్రానిక్ క్రాపింగ్ ద్వారా నమోదు అనేది నిజంగా గొప్ప విప్లవాత్మక మార్పు. రైతులకు అందాల్సిన సేవలు ఆర్బీకేల ద్వారా గ్రామ స్థాయిలో అందిస్తున్న విధానం చాలా బాగుంది. ఈ క్రాప్ నమోదు ద్వారా ఏ ప్రాంతంలో ఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగవుతున్నాయో, ఎంత దిగుబడి వస్తుందోనన్న సమాచారం పంట చేతికి రాకముందే ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉంటోంది. రైతుకు తాను పండించే పంటకు మద్దతు ధర పొందేందుకు ఇది ఉపకరిస్తుంది.

–ప్రొఫెసర్ విజయ్‌పాల్ శర్మ, చైర్మన్, వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్

సీఎం వైఎస్ జగన్ ఆలోచన నుంచి పుట్టినవే..



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలు నిజంగా విప్లవాత్మకం. పాదయాత్రలో రైతుల వెతలను ప్రత్యక్షంగా చూసిన ఆయన గ్రామ స్థాయిలోనే ప్రతి రైతును చేయిపట్టి నడిపించాలన్న సంకల్పంతో తీసుకొచ్చిన ఆర్బీకే వ్యవస్థకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం నిజంగా గొప్ప విషయం. సర్టిఫై చేసిన సాగు ఉత్పాదకాలను రైతు ముంగిట అందించడమే కాదు. అర్హులైన ప్రతి రైతుకు ఆర్బీకే ద్వారానే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు.

– కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వ్యవసాయ శాఖమంత్రి

టీడీపీని వదిలేస్తున్నా..

విజయవాడ ఎంపీ కేశినేని నాని

సాక్షి ప్రతినిధి, విజయవాడ: 'దొంగే..దొంగ..దొంగ' అన్నట్లుగా ఉంది చంద్రబాబు తీరు. ఇక టీడీపీలో ఉండను. ఆ పార్టీని వదిలేస్తున్నా' అంటూ విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) సంచలన ప్రకటన చేశారు. రెండుసార్లు ఎంపీగా చేసి, పార్టీకి ఎంతో సేవ చేసిన తనను చంద్రబాబు పొమ్మన్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి పనుల్లో పాల్గొంటున్నాననే సాకుతో తనను పార్టీ నుంచి దూరంగా పెట్టారని వాపోయారు. ఎంపీ నాని శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించే కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. నాని మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటివరకు తాను కొనసాగిన టీడీపీని వదిలేస్తున్నానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను టీడీపీని వదిలేస్తున్నా. ఆ పార్టీకి నా అవసరం లేనప్పుడు.. నేను అందులో కొనసాగడంలో అర్థం లేదు. ఇప్పటికే లోక్‌సభ స్పీకర్ అపాయింట్‌మెంట్ తీసుకున్నా. ముందుగా ఢిల్లీ వెళ్లి ఎంపీ పదవికి రాజీనామా లెటర్ స్పీకర్‌కు ఇచ్చి, ఆమోదింపజేయించుకుని వస్తా. ఆ వెంటనే టీడీపీకి రాజీనామా చేస్తా' అని చెప్పారు. ప్రజాభివృద్ధి పనుల్లో ఇతర పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొంటే తప్పేమిటని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీని కలుసుకున్న వైనాన్ని ఉదహరిస్తూ.. 'ప్రధానిని కలుసుకున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ నాయకుడు అయిపోతాడా? ఒక పార్టీ నాయకులు మరో పార్టీ నాయకులతో కలిసి పర్యటించకూడదని రాజ్యాంగంలో రాసుందా?' అంటూ చంద్రబాబును ప్రశ్నించారు.

ఈనాడు వార్తలు సరైనవి కావు

రాజకీయాలంటే త్యాగమని ఎంపీ నాని అన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అవుతున్నానని ఇటీవల ఈనాడు పత్రికలో రాశారని, అలాంటి వార్తలు సరైనవి కావన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు రోడ్డు అభివృద్ధి పనులకు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చానని, ఎమ్మెల్యేతో కలిసి పాల్గొంటే తప్పేమిటన్నారు.

పార్టీ మార్పు నిర్ణయాధికారం అభిమానులదే

భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ, ఏ పార్టీలోకి వెళ్లాలో అభిమానులకే వదిలేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తనకు అభిమానులున్నారని, తనపై ఎంతో మంది ఆధారపడి ఉన్నారని అన్నారు. ఎంపీ పదవితో రాజకీయాలను వదిలేసి విశ్రాంతి తీసుకుందామనుకున్న తన తన నిర్ణయాన్ని అభిమానులు వ్యతిరేకించారన్నారు. ముందుగా టీడీపీకి రాజీనామా చేస్తానని ప్రకటించారు. అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలతో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ వెల్లడిస్తానని చెప్పారు.

కాంగ్రెస్‌లో షర్మిల చేరడం వెనుక చంద్రబాబు కుట్ర

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

సాక్షి, అమరావతి: కాంగ్రెస్‌లో షర్మిలమ్మ చేరడం వెనుక టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు కుట్ర ఉందని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఇక అధికారం కలే అని గ్రహించిన చంద్రబాబు.. దింపుడుకళ్లం ఆశలతో ఈ కుట్రకు పాల్పడ్డారని మండిపడ్డారు. వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌ను చేతిలో పెట్టుకున్న చంద్రబాబు.. తన మనుషుల ద్వారా ఒక వైపు కాంగ్రెస్‌ను.. మరో వైపు బీజేపీని మేనేజ్ చేస్తున్నారని, మీడియా ద్వారా ప్రజల దృష్టి మళ్లించేందుకు రకరకాల కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఆ కుట్రలో భాగంగానే షర్మిలమ్మ కాంగ్రెస్‌లో చేరికన్నారు. షర్మిలమ్మ సీఎం రమేశ్ విమానంలో వెళ్లడం.. టీడీపీ నేత బీటెక్ రవిని బ్రదర్ అనిల్ కలవడం యాదృచ్ఛికమని తాము అనుకోవడం లేదన్నారు. క్రిస్టియన్ ఓట్లను ప్రభావితం చేయడానికి కుట్రలు చేస్తున్నారంటూ గతంలో ఇదే టీడీపీ నేతలు బ్రదర్ అనిల్‌పై ఏ స్థాయిలో దుమ్మెత్తిపోశారో అందరికీ గుర్తుందన్నారు. టీడీపీ నేత బీటెక్ రవిని ఎయిర్‌పోర్ట్‌లో బ్రదర్ అనిల్ మర్యాదపూర్వకంగా కలవడం వంటి వాటన్నింటినీ పరిశీలిస్తే షర్మిలమ్మ కాంగ్రెస్‌లో చేరడం వెనుక చంద్రబాబు కుట్ర ఉందన్నది అర్థమవుతోందన్నారు.

కాంగ్రెస్‌లో ఎవరు చేరినా నష్టం లేదు..

రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి, పార్టీ పెట్టి, తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా ఆపార్టీలో చేరడం షర్మిలమ్మ ఇష్టమని సజ్జల అన్నారు. అండమాన్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకూ ఎక్కడైనా పని చేస్తానని ఆమె అన్నారని, రాష్ట్రంలోనే రాజకీయం చేస్తానని ప్రకటించలేదన్నారు. ఒకవేళ రాష్ట్రానికి వస్తే కాంగ్రెస్ నాయకురాలిగానే చూస్తామన్నారు.

అప్పట్లో కాంగ్రెస్, టీడీపీ కలసి కుట్ర..

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంపై కాంగ్రెస్‌కు సంబంధించి తమకు అనుమానాలు ఉన్నాయని సజ్జల పునరుద్ఘాటించారు. వైఎస్ మరణం తర్వాత అప్పట్లో కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం టీడీపీ కుమ్మక్కై జగన్‌పై తప్పుడు కేసులు పెట్టారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీని స్థాపించాక కడప లోక్‌సభ, పులివెందుల శాసనసభ ఉపఎన్నికల్లో వైఎస్ జగన్‌ను, వైఎస్ విజయమ్మను ఓడించడం ద్వారా పార్టీని మొగ్గలోనే తుంచేయడానికి అప్పటి అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష టీడీపీ కుమ్మక్కై కుట్ర చేశాయన్నారు. పులివెందుల ఉపఎన్నికలో విజయమ్మపై వివేకాను పోటీకి పెట్టారని గుర్తు చేశారు. ఎన్నికల్లో వైఎస్ విజయమ్మ 80 శాతం ఓట్లు సాధించి ఘనవిజయం సాధిస్తే.. కడప లోక్‌సభ స్థానం నుంచి జగన్ రికార్డు మెజార్టీతో విజయం సాధించారన్నారు.

అభ్యర్థుల మార్పు సహజమే..

ఎన్నికల్లో అభ్యర్థుల మార్పుపై అన్ని పార్టీల్లోనూ సహజ ప్రక్రియేనని సజ్జల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాష్ట్రంలో 175కు 175 స్థానాల్లో విజయమే లక్ష్యంగా సమన్వయకర్తలను మారుస్తున్నారని చెప్పారు. వివిధ వర్గాల ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయం, ప్రజల ఆకాంక్షలు, సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుని.. అందరితో చర్చించే అవసరమైన చోట్ల సమన్వయకర్తలను మార్చుతున్నామని చెప్పారు. సీఎం జగన్ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారని.. వ్యక్తిగత కారణాలతోనే కొందరు పార్టీని వీడుతున్నారని స్పష్టం చేశారు.

ఆది నుంచి కాంగ్రెస్‌తోనే చంద్రబాబు..

మహానేత వైఎస్ మరణించినప్పటి నుంచి చంద్రబాబు తెరవెనుక కాంగ్రెస్‌తో సంబంధాలు కొనసాగిస్తూ వస్తున్నారని సజ్జల ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్‌ను ఎన్నికల్లో నేరుగా ఎదుర్కోలేక చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని.. ఆ కుట్రలో భాగంగానే షర్మిల చేరికని ఆరోపించారు. ఇక రాష్ట్రంలో జరగబోయే డ్రామా అంతా చంద్రబాబు ఆధ్వర్యంలోనే జరగనుందన్నారు. ప్రజా సమస్యలపై కాకుండా.. ప్రజలకు సంబంధం లేని సంచలనాలు సృష్టించడమే చంద్రబాబు నైజమన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.